# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,232 | పేజీలు -12 | సోమవారం -22 - జూన్ - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094


## సీఎం చంద్రబాబు రైతులకు క్షమాపణ చెప్పాలి

- షర్మిల డిమాండ్
- అన్నదాత సుఖీభవ పథకంపై ఏపీ ప్రభుత్వాన్ని విమర్శించిన వైఎస్ షర్మిల
- మూడో ఏడాదీ రైతులకు పాక్షికంగానే నిధులు విడుదల చేశారని ఆరోపణ
- 60 లక్షల మంది అర్హులుంటే 46 లక్షల మందికే సాయం అందిందని వ్యాఖ్య




అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం రైతులను వంచిస్తోందని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో మిగతా..2లో

# మూడ్రోజులు ఢిల్లీలో సీఎం

### రైల్వే మంత్రితో సమావేశం ఏర్పాటు చేయించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి రేవంత్ లేఖ



**22, 23 తేదీల్లో సమయమిస్తే ఇద్దరం కలిసి వెళ్లి హైదరాబాద్, తెలంగాణకు అతి ముఖ్యమైన ఈ రెండు అంశాల గురించి చర్చిద్దామని, సమయం ఖరారు చేయించాలని విజ్ఞప్తి**

హైదరాబాద్: ఎన్సీపీ(ఎస్పీ) నేత శరద్‌పవార్ మనవరాలు, ఎంపీ సుప్రియా సులే కుమార్తె వివాహ రిసెప్షన్‌కు ముంబయి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ఆదివారం ఢిల్లీ వెళ్లనున్నారు. సోమ,మంగళవారాలు అక్కడే ఉండి పలు అంశాలపై కేంద్ర మంత్రులను కలవనున్నారు. ఇందులో భాగంగా మెట్రోకు ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్(ఐఆర్ఎఫ్‌సీ) నుంచి రుణం, రెండోదశ గురించి చర్చించేందుకు రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశం ఏర్పాటు చేయించాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తాజాగా లేఖ రాశారు. 22, 23 తేదీల్లో సమయమిస్తే ఇద్దరం కలిసి వెళ్లి హైదరాబాద్, తెలంగాణకు అతి ముఖ్యమైన ఈ రెండు అంశాల గురించి చర్చిద్దామని, సమయం ఖరారు చేయించాలని విజ్ఞప్తి చేశారు. మెట్రో అంశంలో మీ జోక్యాన్ని కోరుతూ అన్ని వివరాలతో 16న లేఖ రాశానని, సమావేశం ఏర్పాటు చేయిస్తే అవసరమైన రికార్డులు, వాస్తవాలు సమర్పిస్తానని సీఎం తాజా లేఖలో చెప్పారు. అన్ని ఒప్పందాలు, అనుబంధ డాక్యుమెంట్లను కూడా తనతో పాటు తీసుకొస్తున్నానని పేర్కొన్నారు.

## మెట్రో పెండింగ్ సమస్యలు.. కిషన్ రెడ్డికి
# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ

### రైల్వే మంత్రితో భేటీకి ఏర్పాట్లు చేయాలని కిషన్ రెడ్డికి విజ్ఞప్తి

**అధికారులు, పత్రాలతో సమావేశానికి హాజరవుతానని వెల్లడి**

**జూన్ 22, 23 తేదీల్లో ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్న ముఖ్యమంత్రి**



హైదరాబాద్ : హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించిన పెండింగ్ అంశాల పరిష్కారంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సారించారు. ఈ మేరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో సమావేశం ఏర్పాటు చేయాలని కోరుతూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి ఆయన లేఖ రాశారు. జూన్ 22, 23 తేదీల్లో తాను ఢిల్లీ పర్యటనలో ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా సంబంధిత పత్రాలతో వస్తానని, అధికారులతో కలిసి సమావేశానికి హాజరవుతానని ఆ లేఖలో పేర్కొన్నారు. ప్రధానంగా మెట్రో మొదటి దశకు సంబంధించిన ఐఆర్ఎఫ్‌సీ (ఐఆర్ఎఫ్‌సీ) నిధుల విడుదల, రెండో దశ విస్తరణకు అవసరమైన అనుమతులపై చర్చించాల్సి ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరానికి మెట్రో రైలు అత్యంత కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టు అని ఆయన ఈ సందర్భంగా నొక్కిచెప్పారు. పెండింగ్ అంశాలపై త్వరితగతిన సానుకూల నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి తన లేఖలో వివరించారు.

## కర్ణాటక రాజకీయాల్లో బిగ్ ట్విస్ట్..




బెంగళూరు: కర్ణాటకలో ఇటీవల జరిగిన ఏడు ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేపాయి. ముఖ్యంగా బీజేపీ-జేడీఎస్ కూటమిలో క్రాస్ ఓటింగ్ ఆరోపణలు రెండు పార్టీల మధ్య ఉన్న అంతర్గత విభేదాలను బయటపెట్టినట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. దీంతో, కర్ణాటక రాజకీయం మరోసారి చర్చనీయాంశంగా మారింది. కాగా, 2023 సెప్టెంబర్‌లో అధికారికంగా ఎన్డీయేలో చేరిన జేడీఎస్, బీజేపీతో కలిసి కాంగ్రెస్‌ను ఎదుర్కోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది.

## 'రైతులపై బాబు ప్రేమ బూటకం- మోసం.. నిజం'



తాడేపల్లి: రైతులను మోసం చేస్తున్న చంద్రబాబుపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులపై చంద్రబాబు ప్రేమ బూటకం-మోసం నిజం అంటూ ట్వీట్ చేశారు. "చంద్రబాబూ.. రైతులను మోసం చేయడంలో మీ రికార్డులను మీరే బద్దలు కొడుతున్నారు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ అయినా, మేనిఫెస్టోలో మీరు ఇచ్చిన 143 హామీలు అయినా, అన్నీ మోసాలే" అంటూ ఎక్స్ వేదికగా నిలదీశారు. "మా ప్రభుత్వం 2019 నుంచి 2024 వరకు ఐదేళ్ల పాటు 53.58 లక్షల రైతు కుటుంబాలకు క్రమం తప్పకుండా రైతు భరోసా అందించింది. ఆర్థిక ఒత్తిళ్లు ఉన్నా, కరోనా వచ్చినా, ఒక్క సంవత్సరం కూడా తప్పలేదు. పైగా మేము మేనిఫెస్టోలో మిగతా..2లో

## భారత్‌పై విషం చిమ్మిన పాక్




ఢిల్లీ: భారతలోని ముస్లిం ప్రార్థనా స్థలాలకు ముప్పు పొంచి ఉందంటూ పాకిస్థాన్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ చేసిన వ్యాఖ్యలపై భారత్ ఘాటుగా బదులిచ్చింది. జర్దారీ వ్యాఖ్యలు అత్యంత ద్వేషంతో రాజకీయ దురుద్దేశంతో కూడినవని విదేశాంగ శాఖ కొట్టిపడేసింది. భారతదేశ అంతర్గత వ్యవహారాల గురించి మాట్లాడే హక్కు ఇస్లామాబాద్‌కు ఎంతమాత్రం లేదని మరోసారి స్పష్టం చేసింది. ఇటీవల పాకిస్థాన్ అధ్యక్షుడు భారత్‌పై విషం చిమ్మారు. మిగతా..2లో

# ఆగస్టు 15 నుంచి 'సంజీవని' ప్రాజెక్ట్ అమలు

- ★ హెల్దీ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా సీఎం చంద్రబాబు, లోకేశ్ యోగాసనాలు.. బాబా రామ్‌దేవ్‌తో కలిసి సాధన!
- ★ అంతర్జాతీయ యోగా దినోత్సవం
- ★ బాబా రామ్‌దేవ్‌తో కలిసి చంద్రబాబు, లోకేశ్ యోగాభ్యాసం
- ★ రాష్ట్రవ్యాప్తంగా 1.33 లక్షల కేంద్రాలలో కోటి మందికి పైగా యోగా సాధన
- ★ రాష్ట్రంలో పచ్చదనాన్ని 50 శాతానికి పెంచుతామని సీఎం ప్రకటన
- ★ స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయాల్లో శాశ్వత యోగా మందిరాల నిర్మాణం




అమరావతి: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడ ఇందిరా గాంధీ స్టేడియంలో నిర్వహించిన యోగా వేడుకలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రముఖ యోగా గురువు బాబా రామ్‌దేవ్‌తో కలిసి సామూహిక యోగాభ్యాసంలో పాల్గొన్నారు. ప్రశాంత వాతావరణంలో బాబా రామ్‌దేవ్‌తో కలిసి యోగా చేయడం ఎన్నటికీ మరువలేని అనుభూతిని ఇచ్చిందని ఈ సందర్భంగా సీఎం హర్షం వ్యక్తం చేశారు. యోగాకు అంతర్జాతీయ స్థాయిలో అపారమైన గుర్తింపు తెచ్చి, నేడు ప్రపంచవ్యాప్తంగా దాదాపు 190 దేశాల్లో ఈ ఉత్సవాలు నిర్వహించేలా చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మోదీ తన చొరవతో ప్రపంచానికి భారతదేశ శక్తులను చాటుతూ, దేశాన్ని అగ్రభాగాన నిలబెడుతున్నారని కొనియాడారు. సాంకేతికత, ఆధ్యాత్మికతల కలయికతోనే సమాజ భవిష్యత్తు ముడిపడి ఉందని చంద్రబాబు స్పష్టం చేశారు. ఆధ్యాత్మికత, యోగా సాధన ద్వారానే హెల్దీ, వెల్దీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ (సుఖీభవ ఏపీ) సాధ్యమవుతుందని చంద్రబాబు పేర్కొన్నారు. గతంలో విశాఖపట్నంలో 'యోగాంధ్ర-2025' పేరిట భారీ ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రధాని మోదీ సమక్షంలో

## ప్రపంచానికి యోగా ఓ వరం




విశాఖపట్నం,: ప్రపంచానికి యోగా ఒక వరం లాంటిదని ఆంధ్రప్రదేశ్ హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత అభివర్ణించారు. ఆదివారం యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలకు అంతర్జాతీయ యోగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జీవనశైలిలో యోగా ఒక భాగం కావాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులుగా యోగాంధ్ర కార్యక్రమాలు జరుపుకున్నామని వివరించారు. ప్రతి మనిషికి దినచర్యలో యోగా ఓ భాగం కావాలని ఆకాంక్షించారు. గ్రామ, మండల స్థాయిలో

## బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి 25 ఏళ్లు.. రజతోత్సవ వేడుకలకు హాజరుకానున్న చంద్రబాబు



- ముఖ్య అతిథిగా హాజరుకానున్న ఏపీ సీఎం చంద్రబాబు
- 25 ఏళ్లుగా క్యాన్సర్ రోగులకు నిరంతర సేవలు
- ఎన్టీఆర్ ఆశయాలను ఛైర్మన్‌గా కొనసాగిస్తున్న బాలకృష్ణ
- పేదలకు తక్కువ ఖర్చుతో ప్రపంచ స్థాయి వైద్యం

అమరావతి: క్యాన్సర్ బాధితులకు తక్కువ ఖర్చుతో ప్రపంచ స్థాయి వైద్యం అందించాలన్న మహోన్నత లక్ష్యంతో ఏర్పాటైన బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ 25 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంది. మిగతా..2లో

## 'అయోధ్య' విరాళాల్లో గోల్‌మాల్: 'సిట్'కు షాకిచ్చిన ఫుటేజ్!




అయోధ్య: అయోధ్య శ్రీరామ జన్మభూమి ఆలయానికి భక్తులు సమర్పించిన విరాళాలు, కానుకల నిర్వహణలో భారీ అక్రమాలు జరిగినట్లు వెల్లడయ్యింది. ఈ వ్యవహారంపై విచారణ జరుపుతున్న ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విరాళాల సొమ్ము చోరీకి గురైనట్లు బలమైన ఆధారాలను కనుగొంది. దీనికి సంబంధించిన ప్రాథమిక నివేదికను త్వరలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు సిట్ సమర్పించనుంది.

## నీట్ విద్యార్థులకు ఇబ్బంది కలగకూడదని... ఎయిర్ పోర్టులో ప్రధాని మోదీ గంట సేపు వెయిటింగ్!




ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ విద్యార్థుల పట్ల తనకున్న ప్రత్యేక శ్రద్ధను మరోసారి చాటుకున్నారు. నీట్-యూజీ 2026 రీ-ఎగ్జామ్ రాసే విద్యార్థులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో, ఆయన ఢిల్లీ విమానాశ్రయంలోనే దాదాపు గంటసేపు వేచి ఉన్నారు. ఈ సంఘటన ఆయన మానవతా దృక్పథాన్ని తెలియజేస్తోందని పలువురు ప్రశంసిస్తున్నారు.

# భారత్‌పై విషం చిమ్మిన పాక్

మొదటి పేజి తరువాయి

ఇటీవల పాకిస్థాన్ అధ్యక్షుడు భారత్‌పై విషం చిమ్మారు. ఎక్స్ వేదికగా భారత్‌ను విమర్శిస్తూ "భారతదేశంలోని వారణాసిలో ఉన్న 1000 ఏళ్ల నాటి 'మసీదు గంజ్ షహీదా'తో సహా చారిత్రక ముస్లిం మతపరమైన కట్టడాల కూల్చివేతలు ఆందోళనకరంగా ఉన్నాయి. ఇటువంటి చర్యలను తక్షణమే నిలిపివేయాలి, ఇలాంటి చర్యలు కొనసాగితే, అవి భారతదేశ విచ్ఛిన్నానికి నిరంతర అశాంతికి దారితీసే ప్రమాదం ఉంది" అని ఎక్స్ వేదికగా విమర్శించారు. తాజాగా దీనికి భారత్ తీవ్రస్థాయిలో బదులిచ్చింది.భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఈ విషయమై మాట్లాడుతూ... "పాకిస్థాన్ అధ్యక్షుడు చేసిన నిరాధారమైన వ్యాఖ్యలను భారతదేశం ఖచ్చితంగా తిరస్కరిస్తోంది. భారతదేశ అంతర్గత విషయాలపై వ్యాఖ్యానించడానికి అతనికి ఎలాంటి హక్కు లేదు. ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన పాకిస్థాన్ స్వంత మానవ హక్కుల రికార్డును గమనిస్తే, ఆ దేశ అధ్యక్షుడి వ్యాఖ్యలు మరీ హాస్యాస్పదంగా అనిపిస్తాయి. వివిధ మతాలకు చెందిన మైనారిటీలను లక్ష్యంగా చేసుకుని, వారిని వేధించడంలో పాకిస్థాన్‌కు ఉన్న సుదీర్ఘమైన, దురదృష్టకరమైన చరిత్ర ప్రపంచమంతటికీ తెలిసిందే" అని స్పష్టం చేశారు. అయితే పాకిస్థాన్‌లో హిందువులపై జరిగే దాడులు ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. ఇదే విషయమై అక్కడి స్వచ్ఛంద సంస్థలు, ఇతర అంతర్జాతీయ పర్యవేక్షక సంస్థలు కూడా ఆ దేశంలో మతపరమైన హింసపై నిరంతరం ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా హిందువులు, ఇతర మైనారిటీ వర్గాలపై అక్కడ నిరంతరం దాడులు జరుగుతున్నాయని మానవ హక్కుల సంఘాలు పేర్కొంటున్నాయి.

రాజకీయ ప్రేరేపిత దాడి

జర్దారీ వ్యాఖ్యలు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైనవని, ఆ దేశంలో కొనసాగుతున్న మతోన్మాదం, ద్వేషపూరిత విధానాల నుంచే ఇవి పుట్టుకొచ్చాయని జైస్వాల్ ముగించారు. "ఈ వాస్తవాలను పరిగణనలోకి తీసుకుంటే, పాకిస్థాన్ అధ్యక్షుడి వ్యాఖ్యలు కేవలం ఆ దేశ జాతీయ విధానాలైన మతోన్మాదం, ద్వేషం ఆధారంగా చేసిన ఒక ఉద్దేశపూర్వక రాజకీయ దాడిగా మాత్రమే పరిగణించవచ్చు" అని ఆయన అన్నారు. వారణాసిలోని చారిత్రాత్మక 'మస్జిద్ గంజ్ షహీదా'తో పాటు భారతదేశంలోని ఇతర ముస్లిం ప్రార్థనా స్థలాల కూల్చివేతకు ముప్పు ఉందంటూ జర్దారీ సామాజిక మాధ్యమం ఎక్స్ లో చేసిన పోస్ట్‌కు సమాధానంగా భారత్ ఈ ఘాటు స్పందన ఇచ్చింది. భారతదేశ అంతర్గత విషయాల్లో ఇస్లామాబాద్ జోక్యం చేసుకోకూడదని న్యూఢిల్లీ ఎప్పటికప్పుడు స్పష్టం చేస్తూనే ఉంది.

## 'అయోధ్య' విరాళాల్లో గోల్‌మాల్: 'సిట్'కు షాకిచ్చిన ఫుటేజ్!

మొదటి పేజి తరువాయి

సీసీటీవీ ఫుటేజ్ ట్యాంపరింగ్

గడిచిన ఆరు రోజులుగా అయోధ్యలో సిట్ బృందం ముమ్మరంగా విచారణ జరిపింది. ఆలయ హుండీల నుంచి సేకరించిన నగదును లెక్కించే సమయంలో సీసీటీవీ ఫుటేజ్‌పై చేతివాటం ప్రదర్శించినట్లు దర్యాప్తులో తేలింది. కొన్ని కీలకమైన సీసీటీవీ దృశ్యాలను కావాలనే డిలీట్ చేశారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. భక్తులు సమర్పించిన బంగారం, వెండి, వజ్రాభరణాలను నకిలీ వాటితో మార్చేసారనే ఆరోపణలపై సిట్ లోతుగా విచారించింది. నిర్లక్ష్యంతో పాటు దీని వెనుక పెద్ద కుట్ర కోణం దాగి ఉందనే దిశగా అధికారులు దర్యాప్తు సాగిస్తున్నారు.

ట్రస్ట్ పెద్దలపై అనుమానాలు

ఈ భారీ అక్రమాలకు సంబంధించి సిట్ ఇప్పటివరకు ట్రస్ట్ అధికారులు, మేనేజ్‌మెంట్ సిబ్బంది, బ్యాంక్ ఉద్యోగులతో సహా దాదాపు 150 మందిని ప్రశ్నించింది. ట్రస్ట్ కార్యనిర్వాహకుడు అనిల్ మిశ్రా, కన్స్ట్రక్షన్ ఎయిడ్ గోపాల్ రావు పాత్రలపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ కూడా ప్రస్తుతం నిఘా నీడలో ఉన్నారు. లెక్కింపు ప్రక్రియలో పాల్గొన్న ఎస్‌బీఐ, టీసీఎస్‌లకు చెందిన ఆరుగురు ఉద్యోగులను కూడా ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో తిన్ను యాదవ్ అనే వ్యక్తితో పాటు కొందరు బ్యాంక్ సిబ్బందిపై ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యే అవకాశం ఉంది.

ఆలయ ట్రస్ట్‌లో భారీ మార్పులకు సిట్ సిఫార్సులు

ట్రస్ట్‌కు చెందిన కీలక అధికారులు దర్యాప్తు పూర్తయ్యే వరకు అయోధ్య విడిచి వెళ్లకూడదని సిట్ ఆదేశించింది. ఆలయ నిర్వహణలో పారదర్శకత కోసం కాశీ విశ్వనాథ్ ఆలయం తరహాలోనే ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ను నియమించాలని, ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణను పెంచాలని సిట్ సూచించనుంది. అలాగే విరాళాల లెక్కింపునకు బ్యాంకులు కేవలం రెగ్యులర్ ఉద్యోగులను మాత్రమే నియమించాలని, క్రమం తప్పకుండా ఆడిటింగ్ నిర్వహించాలని నివేదికలో సిఫార్సు చేయనున్నట్లు సమాచారం.

## ముంబైలో మళ్లీ కరోనా కేసుల కలకలం!

ఢిల్లీ: రుతుపవనాల రాక ఆలస్యం కావడంతో ముంబై నగరం వైరల్ వ్యాధుల గుప్పిట్లో చిక్కుకుంది. ముఖ్యంగా గత కొన్ని వారాలుగా కోవిడ్-19, స్వైన్ ఫ్లూ (ఎ1బీ1), ఇన్‌ఫ్లుయెంజా వంటి శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల కేసులు గణనీయంగా పెరిగాయి. దీంతో నగరంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులు రోగులతో కిటకిటలాడుతున్నాయి. తీవ్ర జ్వరం, ఒళ్లు నొప్పులు, దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలతో బాధపడుతూ అనేకమంది వైద్యులను ఆశ్రయిస్తున్నారు. దాదాపు నెల రోజుల పాటు స్వైన్ ఫ్లూ కేసులు అధికంగా నమోదు కాగా, గత వారం నుంచి కోవిడ్ కేసులు మళ్లీ పుంజుకున్నాయని వైద్యులు చెబుతున్నారు. బ్రీచ్ క్యాండీ వంటి ఆస్పత్రుల్లోని ల్యాబ్‌లలో ప్రతిరోజూ 7కు పైగా కోవిడ్ లేదా స్వైన్ ఫ్లూ పాజిటివ్ కేసులు వెలుగుచూస్తున్నాయి. ఒకేసారి పలు వైరస్‌లు వ్యాప్తిలో ఉండటంతో, లక్షణాలు ఒకేలా ఉండటంతో నిర్ధారణ కోసం పీసీఆర్ పరీక్షలు అవసరమవుతున్నాయని సీనియర్ వైద్యులు పేర్కొంటున్నారు. రుతుపవనాల రాక ఆలస్యం కావడం, వాతావరణంలో తేమ ఎక్కువగా ఉండటమే ఈ వైరస్‌ల వ్యాప్తికి ప్రధాన కారణంగా అధికారులు భావిస్తున్నారు. గాలిలో వైరస్‌లు ఎక్కువసేపు నిలిచిపోవడానికి ఈ పరిస్థితులు దోహదపడుతున్నాయని బీఎంసీ ఎగ్జిక్యూటివ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ దక్షా షా తెలిపారు. వర్షాలు విస్తారంగా కురిస్తే వాతావరణం శుభ్రపడి, వైరస్‌ల వ్యాప్తి తగ్గుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం నమోదవుతున్న కేసుల్లో ఎక్కువ శాతం స్వల్ప లక్షణాలతోనే ఉన్నప్పటికీ, వృద్ధులు, గర్భిణులు, మధుమేహం, దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధులు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. సొంతంగా యాంటీబయాటిక్స్ వాడొద్దని, లక్షణాలు తీవ్రంగా ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు. రద్దీ ప్రాంతాల్లో మాస్కులు ధరించడం, చేతులు శుభ్రంగా ఉంచుకోవడం వంటి జాగ్రత్తలు పాటించాలని అధికారులు కోరుతున్నారు.

## సీఎం చంద్రబాబు రైతులకు క్షమాపణ చెప్పాలి



ధ్వజమెత్తారు. 'అన్నదాత సుఖీభవ' పథకం కింద అరకొర నిధులు విడుదల చేసి, వరుసగా మూడో ఏడాది కూడా రైతులకు అన్యాయం చేశారని ఆమె ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 20న 'అన్నదాత సుఖీభవ' పథకం కింద మొదటి విడత ఆర్థిక సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేసింది. పీఎం-కిసాన్ పథకం నిధులతో కలిపి సుమారు 46.86 లక్షల రైతు కుటుంబాలకు ఈ ప్రయోజనం చేకూరింది. దీనిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.5,000, కేంద్రం వాటాగా రూ.2,000 కలిపి ప్రతి లబ్ధిదారుడికి మొత్తం రూ.7,000 చొప్పున అందాయి. ఈ నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా స్పందించిన షర్మిల, ప్రభుత్వాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. రాష్ట్రంలో దాదాపు 60 లక్షల మంది అర్హులైన రైతులు ఉండగా, కేవలం కొంతమందికి మాత్రమే నిధులు కేటాయించారంటూ ఆమె ఆక్షేపణ వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన పెట్టుబడి సాయం, కనీస మద్దతు ధర, పంటల బీమా వంటి వాగ్దానాలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఇచ్చిన మాట తప్పినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో సంబంధం లేకుండా, రాష్ట్ర ప్రభుత్వమే సొంతంగా ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఆమె సూచించారు.

## నీట్ విద్యార్థులకు ఇబ్బంది కలగకూడదని... ఎయిర్ పోర్టులో ప్రధాని మోదీ గంట సేపు వెయిటింగ్!

మొదటి పేజి తరువాయి

ఈ సంఘటన ఆయన మానవతా దృక్పథాన్ని తెలియజేస్తోందని పలువురు ప్రశంసిస్తున్నారు. వివరాల్లోకి వెళితే, 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా కోల్‌కతాలో జరిగిన ప్రధాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మోదీ, ఆదివారం మధ్యాహ్నం 1:15 గంటలకు ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకున్నారు. షెడ్యూల్ ప్రకారం ఆయన నేరుగా తన అధికారిక నివాసానికి వెళ్లాల్సి ఉంది. అయితే, మధ్యాహ్నం 2 గంటలకు దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష ప్రారంభం కానుండటంతో, తన కాన్వాయ్ కారణంగా రోడ్లపై ట్రాఫిక్ జామ్ అయి విద్యార్థులు ఇబ్బంది పడతారని ప్రధాని భావించారు. దీంతో పరీక్షా కేంద్రాలకు వెళ్లే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదని, ఆయన విమానాశ్రయం నుంచి బయటకు రాకుండా అక్కడే వేచి ఉండాలని నిర్ణయించుకున్నారు. పరీక్ష ప్రారంభమైన తర్వాత, అంటే మధ్యాహ్నం 2 గంటల తర్వాతే ఆయన తన నివాసానికి బయలుదేరారు. మరోవైపు, దేశవ్యాప్తంగా 20 లక్షల మందికి పైగా విద్యార్థులు కట్టుదిట్టమైన భద్రత నడుమ నీట్ రీ-ఎగ్జామ్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఎలాంటి ఆందోళన, భయం లేకుండా పరీక్ష రాయాలని సూచించారు. జాతీయ పరీక్షల ఏజెన్సీ (ఎన్టీఏ), రాష్ట్ర ప్రభుత్వాలపై తనకు పూర్తి విశ్వాసం ఉందని, యువత భవిష్యత్తుతో ఆడుకోవాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఆగస్టు 15 నుంచి 'సంజీవని' ప్రాజెక్ట్ అమలు



, ప్రధాని మోదీ సమక్షంలో గిన్నిస్ బుక్, ప్రపంచ రికార్డులను సృష్టించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. వచ్చే ఏడాది అంతర్జాతీయ యోగా వేడుకలను పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతిలో అత్యంత ఘనంగా నిర్వహిస్తామని ప్రకటించారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 1.33 లక్షల కేంద్రాలలో కోటి మందికి పైగా ప్రజలు యోగా సాధన చేస్తున్నారని, ఈ సంస్కృతిని ఇంటింటికీ చేర్చి ప్రజారోగ్యాన్ని కాపాడటమే తమ కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. యోగాను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంలో బాబా రామ్‌దేవ్ చేసిన అమోఘమైన కృషిని ఈ సందర్భంగా సీఎం అభినందించారు. రాష్ట్రంలో యోగా కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా జిల్లా, మండల స్థాయి అధికారులను నియమిస్తామని, స్టాండర్డ్ యోగా ప్రొటోకాల్స్ రూపొందించడానికి ఒక నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేస్తామని చంద్రబాబు వెల్లడించారు. ఇందుకోసం 'యోగాంధ్ర' పేరిట ప్రత్యేక డిజిటల్ పోర్టల్‌ను కూడా తీసుకురానున్నారు. అలాగే, రాష్ట్రంలోని స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాల్లో శాశ్వత యోగా మందిరాలను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు జంక్ ఫుడ్, ఫాస్ట్ ఫుడ్‌లను పూర్తిగా దూరంగా పెట్టాలని, రసాయన రహిత ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవడం ద్వారా అనారోగ్యాలను దరిచేరనివ్వకుండా చూసుకోవచ్చని హితవు పలికారు. రాష్ట్రంలో పచ్చదనాన్ని (గ్రీన్ కవర్) 50 శాతానికి పెంచుతామని చెబుతూ.. రాబోయే ఆగస్టు 15వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మక 'సంజీవని' ప్రాజెక్టును అమలు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ ప్రాజెక్టు ద్వారా వైద్య నిపుణులను ప్రజలకు చేరువ చేయడంతో పాటు యోగాను కూడా అందులో భాగం చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ రోజుకు ఒక గంట పాటు యోగా, ధ్యానం, ప్రాణాయామంకు కేటాయిస్తే అసలు ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సిన అవసరమే రాదని చంద్రబాబు పేర్కొన్నారు. అనంతరం వ్యసన ముక్త భారత ప్రచార యాత్ర వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు కేంద్రమంత్రులు, రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. నగర వాసులు పెద్ద ఎత్తున యోగా కార్యక్రమానికి హాజరయ్యారు.

# బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి 25 ఏళ్లు.. రజతోత్సవ వేడుకలకు హాజరుకానున్న చంద్రబాబు



అమరావతి: క్యాన్సర్ బాధితులకు తక్కువ ఖర్చుతో ప్రపంచ స్థాయి వైద్యం అందించాలన్న మహోన్నత లక్ష్యంతో ఏర్పాటైన బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ 25 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంది. ఈ చారిత్రక మైలురాయిని పురస్కరించుకుని సోమవారం హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ నోవోటెల్‌లో రజతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. ఆసుపత్రి ఛైర్మన్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో జరగనున్న ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తన అర్ధాంగి బసవతారకం జ్ఞాపకార్థం, ఆమె చివరి కోరిక మేరకు ఈ ఆసుపత్రి ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. క్యాన్సర్ చికిత్స సామాన్యులకు అందుబాటులో ఉండాలనే సంకల్పంతో 1988లో ఈ బృహత్కార్యానికి అంకురార్పణ చేశారు. ప్రవాస భారతీయులు, వైద్య నిపుణులు, దాతల సహకారంతో ఏర్పాటైన ఈ ఆస్పత్రిని 2000 సంవత్సరంలో అప్పటి ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 100 పడకలతో ప్రారంభించారు. అప్పటి నుంచి నిరంతరాయంగా సేవలు విస్తరిస్తూ నేడు 650 పడకల సామర్థ్యంతో దేశంలోనే సమగ్ర క్యాన్సర్ చికిత్సాలయంగా పేరు పొందింది. ప్రస్తుతం ఈ ఆసుపత్రి బాలకృష్ణ ఛైర్మన్‌గా, మేనేజింగ్ ట్రస్టీగా వ్యవహరిస్తూ తండ్రి ఆశయాన్ని పవిత్ర యజ్ఞంగా కొనసాగిస్తున్నారు. ఆయన నాయకత్వంలో ఆసుపత్రి ఏటా 3 లక్షల మందికి పైగా అవుట్‌పేషెంట్లకు, 90 వేల మంది ఇన్‌పేషెంట్లకు సేవలందిస్తోంది. ఇక్కడ చికిత్స పొందుతున్న వారిలో 65 శాతానికి పైగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారే ఉండటం విశేషం. ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ వంటి ప్రభుత్వ పథకాల ద్వారా కూడా వేలాది మందికి ఉచితంగా నాణ్యమైన వైద్యం అందుతోంది. ఇప్పటివరకు 8 వేలకు పైగా విజయవంతమైన క్యాన్సర్ సర్జరీలు, 86 బోన్ మ్యారో మార్పిడి చికిత్సలు ఇక్కడ నిర్వహించారు. క్యాన్సర్‌పై అవగాహన కల్పించేందుకు, వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించేందుకు ఆసుపత్రి యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. అత్యాధునిక సదుపాయాలున్న మొబైల్ స్క్రీనింగ్ బస్సు ద్వారా మారుమూల గ్రామాలు, గిరిజన ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తోంది. సర్జికల్, మెడికల్, రేడియేషన్ ఆంకాలజీ వంటి విభాగాల్లో సుమారు 250 మంది నిపుణులైన వైద్యులు సేవలందిస్తున్నారు. సోమవారం జరగనున్న రజతోత్సవ వేడుకలకు సీఎం చంద్రబాబుతో పాటు పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు, వైద్య నిపుణులు, దాతలు హాజరై ఆసుపత్రి 25 ఏళ్ల సేవా ప్రయాణాన్ని స్మరించుకోనున్నారు.

# 'రైతులపై బాబు ప్రేమ బూటకం- మోసం.. నిజం'

మొదటి పేజి తరువాయి

ఆర్థిక ఒత్తిళ్లు ఉన్నా, కరోనా వచ్చినా, ఒక్క సంవత్సరం కూడా తప్పలేదు. పైగా మేము మేనిఫెస్టోలో చెప్పినదానికన్నా మిన్నగా చేశాం. ఎన్నికల ముందు రాజమండ్రి వేదికగా నిలబడి, పీఎం-కిసాన్‌కు అదనంగా ప్రతి రైతు కుటుంబానికి ఏటా రూ.20,000 ఇస్తానని ఘనంగా ప్రకటించారు. ఇప్పుడు అదే రైతులను మోసం చేసి, మళ్లీ రైతు ప్రేమికుడిలా మాట్లాడటం విడ్డూరంగా ఉంది. ఈ ట్వీట్‌కు మీరు మాట్లాడిన మాటలు జతచేస్తున్నాను. ..2024-25లో పీఎం-కిసాన్‌కు అదనంగా మీరు ఇస్తానన్నది ఇవ్వకుండా ఎగరగొట్టింది రూ.20,000. రైతులకు ఇచ్చింది.. సున్నా. 2025-26లో ఇవ్వాల్సింది రూ.20,000. ఇచ్చింది కేవలం రూ.14,000 మాత్రమే. 2026-27లో ఇవ్వాల్సింది రూ.26,000. ఇప్పటివరకు ఇచ్చింది.. కేవలం రూ.5,000. అంటే మూడేళ్లలో ఒక్కో రైతు కుటుంబానికి మీరు ఇచ్చిన హామీ ప్రకారం పీఎం-కిసాన్ కాకుండా రూ.60,000 ఇవ్వాల్సి ఉండగా, ఇచ్చింది కేవలం రూ.19,000. ..పైగా మీరు పథకం నుంచి 7 లక్షల మందిని నిర్దాక్షిణ్యంగా తొలగించారు. మా హయాంలో 53.58 లక్షలమంది రైతు కుటుంబాలకు పెట్టుబడి సహాయం అందితే, మీరు దాన్ని 46.85లక్షల మందికి కుదించారు. కౌలు రైతులకు, ఆర్వోఎఫ్ఆర్ పట్టాలున్న గిరిజనులకూ మొండిచేయి చూపారు. మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు. ధరల స్థిరీకరణ నిధికి ఎగనామం పెట్టారు. ఐదేళ్లలో ధరల స్థిరీకరణ కింద రూ.7,800 కోట్లు ఖర్చు చేసి, రైతులకు గిట్టుబాటు ధరలకు కేరాఫ్ అడ్రస్‌గా మేం నిలిచాం. ఈ రెండేళ్లలో మీ హయాంలో వరి, మొక్కజొన్న, అరటి, కొబ్బరి, పత్తి, మినుములు, పెసలు, సజ్జలు, మిర్చి, పొగాకు, ఉల్లి, టమోటా, కోకో, చీనీ, మామిడి ఇలా పంటల ధరలు పడిపోయినా మీకు పట్టనట్టే వ్యవహరించారు. ..ఉచిత పంటల బీమాను రద్దుచేశారు. రైతులే ఇప్పుడు ఇన్సూరెన్స్ డబ్బులు కట్టుకోవాల్సిన పరిస్థితి. రైతులు కష్ట, నష్టాలు భరించి ఇన్సూరెన్స్ కట్టినా, మీరు ప్రభుత్వం నుంచి కట్టాల్సిన ప్రీమియంకూడా కట్టకపోవడంతో రైతాంగం తీవ్రంగా నష్టపోతోంది. కాని, మా హయాంలో రూ.7,802కోట్లు పంటల బీమా కింద ఇచ్చాం, రైతులు ఒక్క రూపాయి కూడా కట్టకుండానే...ఏ సీజన్లో నష్టం జరిగితే అదే సీజన్లో ఇచ్చే ఇన్‌పుట్ సబ్సిడీ ఆపేశారు. ఇప్పటికి 8 నెలలు దాటుతున్నా మొంథా తుపాను బాధిత రైతులకు ఇప్పటికీ ఒక్కపైసా ఇన్‌పుట్ సబ్సిడీ అందలేదు. రైతులకు అందే సున్నా వడ్డీ పథకాన్ని రద్దుచేశారు. ఉద్దేశ పూర్వకంగా ఆర్బీకేలను, ఈ-క్రాప్‌ను, టెస్టింగ్ ల్యాబులను నాశనం చేశారు...ఆక్వారైతులను నట్టేట ముంచారు. ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా ఉన్న అప్సడా అనుమతి లేకుండానే ఫిబ్రవరిలో కిలో ఆక్వాఫీడ్‌కు రూ.4లు పెంచారు, జూన్‌లో మరో రూ.10- రూ.12లు పెంచారు. కిలోకు ఏకంగా రూ.14-రూ.16లు చొప్పున పెంచుకుంటూ పోయారు. మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత టన్ను రొయ్యలమేత ధర రూ.72వేల నుంచి రూ.1.08లక్షలకు అమాంతంగా పెంచేస్తే, మరోవైపు 100 కౌంట్ రొయ్యల ధర రూ.225కు పడిపోయిన పరిస్థితి...ధరలు తగ్గించాలని, లేదంటే రైతులతో కలిసి ఆందోళన చేస్తామంటూ మేం ఇచ్చిన అల్టిమేటంతో మళ్లీ కిలోకు రూ.4లు తగ్గిస్తామని ప్రకటించి, తీరాచూస్తే తగ్గించింది కేవలం రూ.2లు మాత్రమే. ఇక మీరు రైతులకు చేసిందేమిటి? మోసం తప్ప? పవర్ ఫ్యాక్టర్ పేరుతో ఆక్వారైతులకు మేం అమలు చేసిన కరెంటు సబ్సిడీ ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారు. ..మామిడి రైతుల పరిస్థితీ అంతే. గత ఏడాది కిలోకు రూ.12లు చొప్పున రైతులకు ఇస్తామని ప్రకటించి, ఇవ్వాల్టికీ రూ.380కోట్లు ఇవ్వకుండా ఎగ్గొట్టారు. మళ్లీ ఈ ఏడాది ధరల సంక్షోభం వచ్చింది. కిలోకు రూ.4లు ఇస్తామంటూ మళ్లీ రైతులను మోసం చేయాలని చూస్తున్నారు. ఇంతకన్నా నిస్సిగ్గుతనం ఏముంటుంది?. పొగాకు ధర కుప్పకూలిపోయినా మీకు చీమకుట్టినట్టైనా లేదు. సీఎం సరాసరి ధర కిలోకు రూ.200 ప్రకటిస్తే, ఆ మరుసటి రోజు ఆ ధర రూ.182లకు పడిపోయింది. ట్రాక్టర్లతో రైతులు చేసిన ఆందోళన మీ కళ్లకు కనిపించడంలేదా?. ఇక మీరు రైతులకోసం ఏంచేసినట్టు చంద్రబాబూ మీరు రైతులకు ఇచ్చింది వాగ్దానాల మోసం, బకాయిల భారం, నిరాశ మాత్రమే" అంటూ వైఎస్ జగన్ దుయ్యబట్టారు.

## యోగా నాకు చాలా ఇచ్చింది

అమరావతి: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ యోగాతో తనకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. యోగా తనకు లోతైన స్పష్టతను, అంతర్గత పరిపక్వతను అందించిందని, తన ప్రయాణాన్ని అది ఎంతగానో ప్రభావితం చేసిందని ఆదివారం ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో తన అభిప్రాయాలను పంచుకున్నారు. "భారత నాగరికతలో యోగా ఒక అంతర్భాగం. ప్రపంచానికి భారత్ అందించిన అద్భుతమైన బహుమతి ఇది. శారీరక ఆరోగ్యం, మానసిక స్పష్టత, అంతర్గత సమతుల్యతను యోగా ప్రోత్సహిస్తుంది. శారీరక ఆరోగ్యం, మానసిక స్పష్టత, అంతర్గత సమతుల్యతను యోగా ప్రోత్సహిస్తుంది. ప్రతి ఒక్కరూ యోగాను తమ జీవనశైలిలో భాగం చేసుకోవాలి" అని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. చిన్న వయసులోనే తాను యోగా ప్రయాణం ప్రారంభించానని ఆయన గుర్తుచేసుకున్నారు. "నా మదిలో ఎన్నో ప్రశ్నలతో సతమతమవుతున్న సమయంలో, యోగా నాకు సమాధానాలు ఇవ్వడమే కాకుండా, ప్రగాఢమైన స్పష్టతను, పరిపక్వతను ఇచ్చింది. నా ప్రయాణానికి సరైన మార్గాన్ని చూపింది. క్రియ యోగ, అష్టాంగ యోగ, ఆర్ట్ ఆఫ్ లివింగ్‌కు చెందిన సుదర్శన క్రియ వంటివి ఇప్పటికీ నా దినచర్యలో అంతర్భాగంగా కొనసాగుతున్నాయి" అని ఆయన వివరించారు. యోగాకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన కృషిని పవన్ కల్యాణ్ ప్రశంసించారు. జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకోవాలన్న మోదీ చొరవకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు, రాష్ట్రవ్యాప్తంగా 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విశాఖపట్నంలోని సాగరిక ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర హోం మంత్రి వి. అనిత పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ గణబాబు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుతో కలిసి ఆమె యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిషోర్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, ఆంధ్ర యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ జి.పి. రాజశేఖర్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. యోగా అసోసియేషన్ ప్రతినిధులు, ఇతర సంఘాల సభ్యులు, సాధారణ పౌరులు, యువత ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## కర్ణాటక రాజకీయాల్లో బిగ్ ట్విస్ట్..

మొదటి పేజి తరువాయి

కాగా, 2023 సెప్టెంబర్‌లో అధికారికంగా ఎన్డీయేలో చేరిన జేడీఎస్, బీజేపీతో కలిసి కాంగ్రెస్‌ను ఎదుర్కోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో జేడీఎస్ అధినేత హెచ్‌డీ కుమారస్వామికి కేంద్రంలో మంత్రి పదవి కూడా లభించింది. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీ చేసిన రెండు పార్టీలు, ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల తర్వాత అనుమానాల మేఘాల్లో చిక్కుకున్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్ల బదిలీ ఆశించిన స్థాయిలో జరగలేదని, కూటమి ఎమ్మెల్యేలలో కొందరు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డారనే ప్రచారం జోరుగా సాగుతోంది. దీంతో బీజేపీ--జేడీఎస్ మధ్య ఉన్న సత్సంబంధాలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పైకి ఐక్యత కనిపిస్తున్నప్పటికీ, లోలోపల అసంతృప్తి ఉందనే చర్చ రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. అయితే ఈ ప్రచారాన్ని కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి కొట్టిపారేశారు. బెంగళూరులోని జేడీఎస్ కేంద్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, బీజేపీతో తమ పొత్తులో ఎలాంటి సమస్య లేదన్నారు. త్వరలో ఢిల్లీ వెళ్లి బీజేపీ జాతీయ అధ్యక్షుడిని కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల అంశంపై పూర్తి వివరాలు తెలియజేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో కోట్ల రూపాయల అక్రమ లావాదేవీలు జరిగాయని కుమారస్వామి ఆరోపించారు. ఈ విషయంపై దర్యాప్తు ఎవరు చేస్తారు? ఎవరికి ఫిర్యాదు చేయాలి? అని ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఎన్నికల తర్వాత వెలుగులోకి వచ్చిన క్రాస్ ఓటింగ్ వివాదం కూటమి భవిష్యత్తుపై ఎలాంటి ప్రభావం చూపుతుందన్నది ఇప్పుడు కర్ణాటక రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

## ప్రపంచానికి యోగా ఓ వరం

మొదటి పేజి తరువాయి



ప్రతి మనిషికి దినచర్యలో యోగా ఓ భాగం కావాలని ఆకాంక్షించారు. గ్రామ, మండల స్థాయిలో యోగా కార్యక్రమాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ యోగా కార్యక్రమాల్లో అధికారులతోపాటు ప్రజలు పాల్గొంటున్నారని మంత్రి అనిత తెలిపారు. నేడు చిన్న చిన్న పిల్లలు కూడా ఒత్తిడికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆరోగ్యంగా జీవించడానికి, ఒత్తిడిని తగ్గించడానికి యోగా ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. గతేడాది విశాఖపట్నం వేదికగా నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం గిన్నిస్ రికార్డులు సొంతం చేసుకుందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ యోగాసనాలు వేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సుమారు మూడు లక్షల మంది ప్రజలు పాల్గొన్నారని హోం మంత్రి అనిత వివరించారు.

ప్రపంచానికి యోగా పరిచయం చేసిన భారత్: పల్లా

ప్రపంచానికి యోగాను భారత్ పరిచయం చేసిందని టీడీపీ ఏపీ అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జీవనశైలిలో యోగా భాగం కావాలన్నారు. యోగాను సీఎం చంద్రబాబు గ్రామీణ స్థాయిలోకి తీసుకెళ్తున్నారని వివరించారు.

వర్షం కారణంగా ఏయూ కన్వెన్షన్ సెంటర్‌కు మార్చాం: జిల్లా కలెక్టర్

గత నెల రోజులుగా విశాఖపట్నం జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాలు నిరంతరాయంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ తెలిపారు. డిఫెన్స్ అండ్ ఎక్స్- సర్వీస్‌మెన్ థీమ్‌తో నేవీ సహకారంతో ఈ యోగా కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. యోగా దినోత్సవ కార్యక్రమంలో హోం మంత్రి అనిత, జిల్లా ప్రజా ప్రతినిధులతోపాటు పాలనా యంత్రాంగం భాగస్వామ్యం అయిందని అన్నారు. ఇందులో నేవీ, స్టీల్ ప్లాంట్, ఏయూతోపాటు పలు సంస్థలు ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నాయని వివరించారు. రుషి కొండ బ్లూ ఫ్లాగ్ బీచ్, ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్ వంటి పర్యాటక ప్రాంతాల్లో ప్రత్యేక యోగా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఆర్కే బీచ్‌లో నిర్వహించాల్సిన ప్రధాన కార్యక్రమాన్ని వర్షం కారణంగా ఏయూ కన్వెన్షన్ సెంటర్‌కు మార్చామని జిల్లా కలెక్టర్ అభిషిక్త కిశోర్ చెప్పారు. యోగాంధ్ర కార్యక్రమం ద్వారా ప్రజల్లో యోగా పట్ల అవగాహన పెంచడమే ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు. యోగాను ప్రపంచానికి భారత్ అందించిన గొప్ప సంపద అని అభివర్ణించారు. యోగా ద్వారా లభించే ప్రయోజనాలను ప్రతి ఒక్కరూ పొందాలని ప్రభుత్వం ఆకాంక్షిస్తోందని పేర్కొన్నారు. యోగా ప్రయోజనాలను ప్రతి ఒక్కరూ తెలుసుకొని, మరింత మందికి చేరవేయాల్సి బాధ్యత ఉందని విశాఖ జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ చెప్పారు.

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

జనరల్ న్యూస్

సోమవారం -22- జూన్ - 2026

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు




అదిలాబాద్ జిల్లా జూన్ 21 (లోకల్ గైడ్)ప్రతి ఒక్కరూ యోగాను నిత్య జీవనశైలిలో భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక రెవిన్యూ గార్డెన్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, స్థానిక శాసనసభ్యులు పాయల్ శంకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష లతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు, అధికారులు, విద్యార్థులు, యువత, ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాల ప్రజలతో శిక్షకులు యోగా ఆసనాలు వేయించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మన దేశంలో జన్మించిన యోగా నేడు ప్రపంచవ్యాప్తంగా అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. ప్రతి ఒక్కరూ నిత్యం అరగంట నుండి గంట పాటు యోగాను అలవాటు చేసుకోవడం ద్వారా మానసిక ఒత్తిడి, ఆధునిక జీవనశైలి వ్యాధుల నుండి దూరం కావచ్చని, అలాగే జీవిత కాలాన్ని పెంచుకోవచ్చని పిలుపునిచ్చారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు యోగా వల్ల నార్మల్ డెలివరీ అయ్యే అవకాశాలు పెరుగుతాయని, పుట్టే పిల్లలు కూడా ఆరోగ్యంగా ఉంటారని, ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో యోగా శిక్షకుల ద్వారా శిక్షణ అందించామన్నారు. అలాగే, జూన్ 26 అంతర్జాతీయ




మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో నిర్వహిస్తున్న "నషా ముక్త్ భారత్ సప్తాహ్" కార్యక్రమాలలో భాగంగా వ్యసనాల నుండి విముక్తి పొందడానికి కూడా యోగా ఎంతో దోహదపడుతుందని వివరించారు. గత 12 రోజులుగా జిల్లాలోని వివిధ పాఠశాలలు, గ్రామాల్లో ప్రజలకు యోగా నేర్పించిన శిక్షకులకు, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎంపీ మాట్లాడుతూ, భారతదేశంలో వేల ఏళ్ల నాటి చరిత్ర కలిగిన యోగా కేవలం శారీరక, మానసిక ఉల్లాసానికే కాకుండా ఆధ్యాత్మిక జీవనానికి కూడా ఎంతో దోహదపడుతుందని, దీని విశిష్టతను గుర్తించే ఐక్యరాజ్యసమితి కూడా యోగాకు అంతర్జాతీయ గుర్తింపునిచ్చిందని తెలిపారు. ప్రపంచమంతా ఆరోగ్యంగా ఉండాలనేదే ప్రధానమంత్రి ఆశయమని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసమే యోగాను విస్తృతంగా ప్రచారంలోకి తెచ్చారని కొనియాడారు. ప్రస్తుత రోజుల్లో చిన్నపాటి అనారోగ్యం వచ్చినా వైద్యానికి ఎంతో ఖర్చవుతోందని, నిత్యం ఒక అరగంట నుండి గంట సమయం యోగాకు కేటాయిస్తే శారీరక ఆరోగ్యంతో పాటు ఆర్థిక ఇబ్బందులు కూడా తప్పుతాయని సూచించారు. ఉదయాన్నే లేవగానే సోషల్ మీడియాలో రీల్స్ చూస్తూ సమయాన్ని వృథా చేయడానికి బదులుగా, మొబైల్‌లో యోగా యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకుని ప్రతి ఒక్కరూ నిత్యం యోగా సాధన చేయాలని, ఆరోగ్య సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, జిల్లా ప్రజలందరికీ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. భారతీయ యోగాను ప్రపంచవ్యాప్తం చేయడానికి ప్రధాని తీసుకున్న చొరవ వల్లనే ఈరోజు 140కి పైగా దేశాల్లో యోగా వేడుకలు జరుగుతున్నాయని కొనియాడారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థుల నుండి పెద్దల వరకు ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడికి యోగా ఒక్కటే సరైన పరిష్కారమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఒత్తిడి తట్టుకోలేక చాలా మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ, నిత్యం యోగా సాధన చేసే వారికి ఎలాంటి కష్టాలనైనా ఎదుర్కొనే మానసిక ధైర్యం లభిస్తుందని అంతర్జాతీయ పరిశోధనలు చెబుతున్నాయన్నారు. ఫోన్లలో రకరకాల అప్లికేషన్లు చూసే మనం, యోగాను కూడా జీవితంలో ఒక భాగం చేసుకోవాలని, ప్రతిరోజూ 20 నుండి 30 నిమిషాలు యోగా చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రజలకు సూచించారు. మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష మాట్లాడుతూ, ప్రస్తుత జీవన విధానంలో యోగా సైతం భాగం చేయాలని, ప్రజలందరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి, యోగా చేయాలని సూచించారు. ఈ సందర్భంగా బ్రహ్మ కుమారీస్ కు సంబంధించిన యోగా పోస్టర్ ను ఆవిష్కరించి, యోగ శిక్షకులను అతిథులు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డియంహెచ్వో సాధన, డిపిఆర్ఓ విష్ణువర్ధన్, డివైఎస్ఓ దయానంద్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, డిఈఓ మాధవి, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, ఆయుష్ వైద్యులు చంద్ర శేఖర్, ప్రీతి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ప్రజాప్రతినిధులు, యువత, విద్యార్థులు, ఆశా వర్కర్లు, సీనియర్ సిటిజన్లు, వివిధ వర్గాల ప్రజలు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య పరిరక్షణకు రోజూ యోగా సాధన చేయాలి

వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి..

వనపర్తి గిరిజన గురుకుల పాఠశాల మైదానంలో యోగ సాధన చేసిన కలెక్టర్, అధికారులు,విద్యార్థులు.





వనపర్తి లోకల్ గైడ్ జూన్ 21:(అంబటి స్వామి) యోగాతో ప్రతి ఒక్కరూ శారీరక, మానసిక దృఢత్వాన్ని సాధించగలరని, అందు కోసం నిత్యం యోగా సాధన చేయడం అలవాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని వనపర్తి జిల్లా మర్రికుంటలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల మైదానంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు, అధికారులతో యోగా శిక్షకులు సూచన సుమారు 40 నిమిషాల పాటు యోగా సాధన చేయించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ అందరికీ "యోగా డే" శుభాకాంక్షలు తెలిపారు. యోగాకు అంతర్జాతీయ గుర్తింపు రావడం మన దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. యోగా ఒక్కరోజు నిర్వహించి మానేసే కార్యక్రమం కాదని, ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో యోగా లేదా ఏదైనా శారీరక వ్యాయామాన్ని తప్పనిసరిగా భాగం చేసుకోవాలని సూచించారు. శారీరక దృఢత్వం ప్రతి ఒక్కరికీ అవసరమని, రాబోయే రోజుల్లో యోగాతో పాటు ఏదో ఒక ఫిజికల్ యాక్టివిటీని అలవాటు చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడిన అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ యోగాను ప్రతి ఒక్కరూ తమ దినచర్యలో భాగం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్య పరిరక్షణకు యోగా ఎంతో కీలకమని, ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన డ్రాయింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. అనంతరం "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా విద్యార్థులు, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ ఉమాదేవి, జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, డీఎస్పీ గిరి ప్రసాద్, యోగా శిక్షకురాలు సుగుణ, జిల్లా రవాణా అధికారి, ఆయుష్ శాఖ అధికారులు వసుంధర, విశ్వశాంతి ప్రతినిధులు, గిరిజన పాఠశాల ప్రిన్సిపాల్ సరస్వతి, ఇతర జిల్లా అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచానికి భారతదేశం అందించిన అమూల్యమైన ఆరోగ్య సంపద యోగా

జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్‌పాయి




హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్21(లోకల్ గైడ్ న్యూస్):అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ హన్మకొండ,ప్రపంచానికి భారతదేశం అందించిన అమూల్యమైన ఆరోగ్య సంపద యోగా అని జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్‌పాయి అన్నారు.ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం--2026 సందర్భంగా ఆదివారం ఉదయం హన్మకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం (జేఎన్ఎస్)లో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్‌పాయి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. యోగ నిపుణుల సమక్షంలో ఆసనాలు, ప్రాణాయామం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన అత్యంత విలువైన ప్రాచీన వారసత్వమని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానానికి ప్రతీకగా నిలిచిన యోగా నేడు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది జీవితాల్లో భాగమైందని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో యోగాకు లభిస్తున్న ఆదరణ ప్రతి భారతీయుడికి గర్వకారణమన్నారు.ప్రస్తుత జీవనశైలి మార్పుల కారణంగా వెన్నునొప్పి, మెడనొప్పి, మోకాళ్ల నొప్పులు, రక్తపోటు, మధుమేహం వంటి అనేక ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇటువంటి సమస్యలను నివారించడంలో యోగా, ప్రాణాయామం, ధ్యానం కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.యోగా సాధనకు ప్రత్యేక పరికరాలు, ఖరీదైన జిమ్‌లు లేదా పెద్ద ప్రదేశాలు అవసరం లేదని, ఇంట్లోనే కొద్దిపాటి స్థలంలో ప్రతిరోజూ కొంత సమయం కేటాయించి యోగా చేయవచ్చని చెప్పారు. ముఖ్యంగా మహిళలు, కుటుంబ సభ్యులు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.విద్యార్థులకు యోగా, ప్రాణాయామం, ధ్యానం ఎంతో ఉపయోగకరమని పేర్కొంటూ, అనులోమ-విలోమ, భ్రమరి వంటి ప్రాణాయామాలు ఏకాగ్రతను పెంపొందించడంతో పాటు చదువులో మెరుగైన ఫలితాలు సాధించేందుకు దోహదపడతాయని తెలిపారు. ప్రతి విద్యార్థి రోజువారీ జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా యోగా గురువులు ప్రదర్శించిన వివిధ ఆసనాలు ఆకట్టుకున్నాయి. వయస్సుతో సంబంధం లేకుండా క్రమశిక్షణతో యోగా సాధన చేస్తే శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆయుష్ శాఖ, క్రీడా శాఖ, యోగా శిక్షకులు, అధికారులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ అభినందించారు.యోగాను దినచర్యలో భాగం చేసుకొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్‌పాయి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిఎం హెచ్ ఓ డాక్టర్ దుర్గా రామ్ కుమార్, డివైఎస్ ఓ ప్రశాంత్, డీపీఆర్ ఓ ఆయూబ్ అలీ, బోద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, విష్ణువర్ధన్, సీనియర్ మెడికల్ అధికారి డాక్టర్ మహేందర్ కుమార్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ భాను, డిప్యూటీ నోడల్ అధికారి డాక్టర్ జి రాము, డాక్టర్ శోభారాణి, డాక్టర్ సతీష్, డాక్టర్ కుమారస్వామి, డాక్టర్ మమతా మాధవి, ఇన్స్పెక్టర్లు ప్రభు చైతన్య, రాజేందర్, వైద్య ఆరోగ్యశాఖ, ఆయుష్, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ సిబ్బంది, క్రీడాకారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు



నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 21 (లోకల్ గైడ్) నిర్మల్ పట్టణంలోని అంబేద్కర్ భవన్లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఆదివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ యోగ వేడుకలలో భాగంగా యోగా శిక్షకులు, ప్రతి యోగాసనం యొక్క ఉపయోగం తెలుపుతూ కార్యక్రమానికి హాజరైన వారితో వివిధ రకాల యోగాసనాలు వేయించారు. నేడు ప్రపంచం మొత్తం యోగాను ఆచరిస్తుందని, ప్రజలంతా నిత్యజీవితంలో యోగాను భాగస్వామ్యం చేసుకోవాలని పిలుపునిచ్చారు. యోగ సాధనతో ఎన్నో రకాల మొండి వ్యాధులు కూడా నయమవుతాయని అన్నారు. యోగాతో, శారీరక మానసిక ఉల్లాసం కలుగుతుందని వివరించారు. ప్రతిరోజు కొద్ది సమయం యోగాకి కేటాయించడం వల్ల ఎటువంటి అనారోగ్య సమస్యలు దరిచేరవని తెలిపారు. ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకల్లో డిఇఓ భోజన్న, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, నోడల్ అధికారి సత్యనారాయణరావు, ఇతర అధికారులు, సిబ్బంది, శిక్షకులు, పట్టణవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం నగరంలోని సర్ధార్ పటేల్ స్టేడియం నందు ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవం




లోకల్ గైడ్' ఖమ్మం' కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువత, మహిళాలు, స్వచ్ఛంద సంస్థలు, యోగా సాధకులు, ప్రజలు వైద్యసిబ్బంది, అధికారులు తదితరులు కలిసి కలెక్టర్ స్వయంగా యోగా ఆసనాలు చేస్తూ పాల్గొన్నారు. యోగ అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదు. శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, క్రమశిక్షణతో కూడిన జీవన విధానం. ప్రతి ఒక్కరూ యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకుని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలి. భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప సంపద యోగ అని కలెక్టర్ తెలిపారు.

## ప్రపంచ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహణ



లోకల్ గైడ్. నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ప్రపంచ 12వ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక నాగార్జున కళాశాల మైదానంలో అష్టాంగ యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగార్జున కళాశాల వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బండారు ప్రసాద్ , గౌరవాధ్యక్షులుగా డాక్టర్ పుల్లారావు హాజరై యోగ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. యోగ అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదని, శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతతను అందించే జీవన విధానమని పేర్కొన్నారు. నేటి ఒత్తిడితో కూడిన జీవనశైలిలో ప్రతి ఒక్కరూ యోగను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా యోగా గురువులు నంద్యాల రాజశేఖర్ రెడ్డి ,ఆసనాలు, ప్రాణాయామ, ధ్యానం చేయించారు, గాదరి రవి , దిండిగల రమేష్ , మేడి నరసింహ , ఐతరాజు లక్ష్మణ్ , బకరం శ్రీను , బోయినపల్లి రమేష్ , యారాల వెంకన్న , శేఖర్ , మిరియాల యాదగిరి , చింతపల్లి వెంకన్న , దిండిగల రమేష్ , సింగం యాదయ్య , ఆరాల వెంకటరమణ ఆరాల వెంకట్ వివిధ యోగాసనాలను ప్రదర్శించి వాటి ప్రయోజనాలను వివరించారు. బండారు ప్రసాద్ 30 టీ షర్ట్స్ విపస్యా స్కూల్ తరఫున. 20 టీ షర్ట్స్ పీజేఆర్ ఇన్ఫ్రా డెవలపర్స్ ఎండి దుండిగల్ రమేష్ తరపున ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో యోగా సభ్యులు, వాకర్స్, యోగా సాధకులు పాల్గొని యోగా దినోత్సవాన్ని విజయవంతం చేశారు.

## ఫాదర్స్ డే రోజు ఖమ్మంలో విషాదం..



లోకల్ గైడ్' ఖమ్మం కుటుంబ కలహాలకు ఇద్దరు చిన్నారులు బలిఫాదర్స్ డే' రోజే ఖమ్మం జిల్లాలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. తల్లిదండ్రుల మధ్య కలహాలు అభశుభం తెలియని ఇద్దరు చిన్నారుల నిండు ప్రాణాలను బలిగొన్నాయి.ఖమ్మం త్రీ టౌన్ పరిధిలో లింగరాజు, స్వాతి దంపతులు నివాసం ఉంటున్నారు. అయితే, గత కొద్దీరోజుల భార్యభర్తల నడుమ పంచాయితీలు జరుగుతున్నాయి. దీంతో తీవ్ర మనస్తాపానికి, ఆవేశానికి గురైన భార్య స్వాతి ఇవాళ ఉదయం తన ఇద్దరు కొడుకులు వేదిక్ కుమార్ (7), తనిష్క్ (5) పురుగుల మందు తాగించింది. అనంతరం స్వాతి కూడా అదే విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది.చిన్నారులు మృతి.. తల్లి పరిస్థితి అత్యంత విషమం అయితే, విష ప్రభావంతో ఇద్దరు చిన్నారులు విలవిలలాడుతూ అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. మరోవైపు, ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న తల్లి స్వాతిని గమనించిన కుటుంబ సభ్యులు, స్థానికులు వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి కూడా అత్యంత విషమంగా ఉన్నట్లుగా వైద్యులు పేర్కొన్నారు. ఈ దారుణ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## ప్రొఫెసర్ జయశంకర్ చిరస్మరణీయుడు



లోకల్ గైడ్' ఖమ్మం ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నివాళులు తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఆయనకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ సాధనోద్యమంలో భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని జయశంకర్ అంకితం చేశారని కొనియాడారు. ప్రొఫెసర్ జయశంకర్ రాష్ట్రచరిత్రలో చిరకాలం నిలిచిపోతారని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. తెలంగాణ ఉద్యమాన్ని కేసీఆర్ ముందుకు తీసుకుపోయే క్రమంలో ఆయనకు దిక్సూచిగా జయశంకర్ నిలిచారని మాజీ మంత్రి పువ్వాడ గుర్తు చేశారు.

## విద్వత్తులు పంచే విద్యావేత్త ప్రొఫెసర్ బెల్లి యాదయ్య .

ఇటీవలే ప్రొఫెసర్ గా పదోన్నతి పొందిన సందర్భంగా ఆత్మీయ మిత్రుల సమక్షంలో డా.బెల్లి యాదయ్య అభినందన సభ .

ముఖ్యఅతిథిగా విచ్చేసిన గౌరవ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



లోకల్ గైడ్.నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.గౌరెల కాపరిగా తన జీవితాన్ని, ప్రాథమిక పాఠశాల దశలోనే పేదరికం కారణంగా డ్రాపౌట్ అయినప్పటికీ, చదువుకోవాలనే పట్టుదలతో కష్టపడి చదివి డాక్టరేట్ సాధించి అంచెలంచెలుగా ఎదుగుతూ విద్యావేత్తగా, కవిగా, రచయితగా వాగ్గేయకారునిగా, మోటివేషనల్ స్పీకర్ గా విద్య, సాహిత్య, సామాజిక సేవా రంగాల్లో కృషి చేస్తూ ఇటీవల ప్రొఫెసర్ గా పదోన్నతి పొందిన బెల్లి యాదయ్య స్ఫూర్తిదాయక జీవితం అందరికీ ఆదర్శమని శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం అన్నారు. శనివారం రాత్రి నల్లగొండ జిల్లా కేంద్రంలో డా.బెల్లి యాదయ్య ప్రొఫెసర్ గా పదోన్నతి పొందిన సందర్భంగా వారి ఆత్మీయ మిత్ర బృందం ఏర్పాటు చేసిన అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఎల్సీ మాట్లాడుతూ ప్రొఫెసర్ బెల్లి యాదయ్య ఒక ప్రైవేట్ స్కూల్ ఉపాధ్యాయునిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించి అనంతరం ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ గా, డిగ్రీ లెక్చరర్ గా, వివిధ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్ గా పనిచేసి పనిచేసిన ప్రతిచోటా కళాశాల అభివృద్ధికి, విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడుతున్నారన్నారు. ఎంతోమంది పేద విద్యార్థులకు ఆర్థికంగా కూడా చేయూతనిస్తున్నారని ఆయన కొనియాడారు.సాహిత్యరంగంలో కవిగా, రచయితగా సామాజిక స్పృహ కలిగిన విద్యార్థులకు ఉపయుక్తమైన చదువుల కల వంటి గొప్ప రచనలు చేశారని అన్నారు. చదువుల కల విద్యావ్యాసాలు నేటి విద్యావ్యవస్థలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పరంగా,మనోవైజ్ఞానికంగా, ఉపాధ్యాయులకు బోధనా పద్ధతుల పరంగా ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అన్నారు. ఫ్రీలాన్స్ జర్నలిస్టుగా వివిధ ప్రముఖ దినపత్రికల్లో సమాజానికి అవసరమైన అనేక అంశాలపై వ్యాసాలు రాశారని అన్నారు. విద్యా రంగంలో, సాహిత్య రంగంలో, సామాజిక సేవా రంగాల్లో వారి సేవలకు గుర్తింపుగా అనేక అవార్డులు, పురస్కారాలు అందుకున్నారని అన్నారు. బోధన, పరిశోధన, సృజన అనే మూడు రంగాల్లో కృషి చేస్తున్నారని అన్నారు. వినోదం కోసం కాకుండా సామాజిక స్పృహ కలిగిన రచనలు చేయడం చాలా గొప్ప విషయమన్నారు. గ్రామీణ నేపథ్యం నుండి ఎదిగి, విద్య, సాహిత్య, సేవా రంగాల్లో విశిష్ట కృషి చేస్తున్న ప్రొఫెసర్ బెల్లి యాదయ్య గారి జీవితం యువతకు ఆదర్శమని అన్నారు.ఎంజి యూనివర్సిటీ రిజిస్ట్రార్ కె.అంజిరెడ్డి మాట్లాడుతూ విద్య , సాహిత్యం సమాజాన్ని మార్చగల శక్తివంతమైన సాధనాలని, విద్యార్థులు మంచి విలువలు, సామాజిక బాధ్యతతో ఎదిగితేనే సమాజం అభివృద్ధి చెంది, సామాజిక రుగ్మతలు తొలగి సమానత్వం నెలకొన్న సమసమాజం ఏర్పడుతుందని అన్నారు. ఇదే స్ఫూర్తితో ప్రొఫెసర్ బెల్లి యాదయ్య వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుని దిద్దుతూ వారిని ఉన్నత ఆదర్శాలు గల భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నారని అన్నారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ లో తెలుగు మరియు ప్రాచ్య భాషల పాఠ్య ప్రణాళికాసంఘం అధ్యక్షులుగా కూడా వారు సేవలు అందిస్తున్నారని అన్నారు. తరాల పరమేశ్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో తెలంగాణ సాహిత్యవేత్త డా. సుంకిరెడ్డి నారాయణరెడ్డి, కవి మునాసు వెంకట్, నూక సత్తయ్య , సీనియర్ జర్నలిస్టులు క్రాంతి, కంబాలపల్లి కృష్ణ, డి అక్కనపల్లి మీనయ్య, ఎడ్ల సైదులు, డా.కృష్ణ కౌండిన్య, బకరం నరసింహ, ఎంఈఓలు మేక నాగయ్య, అంబటి అంజయ్య, గాయకుడు అంబటి వెంకన్న, డా.సాగర్ల సత్తయ్య, గోపాలకృష్ణ, బెల్లి ఆంజనేయులు, డా.నర్రా ప్రవీణ్ రెడ్డి, బండారు శంకర్, గుండెబోయిన జానయ్య, రాంబాబు, యాదయ్య మిత్రులు , ఆత్మీయులు పాల్గొని ప్రొఫెసర్ బెల్లి యాదయ్య ని ఘనంగా సన్మానించారు

## యోగ వల్ల ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చు

వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలో జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని అంతర్జాతీయ యోగాను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శారీరక మానసిక ఆరోగ్యానికి యోగ ఎంతో అవసరం అని ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. యోగ కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్ నాగమణి, వైస్ చైర్మన్ శ్రీనివాసులు, మున్సిపల్ సిబ్బంది ప్రజాప్రతినిధులు విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు ఈ యోగసెసన్లో పాల్గొనడం జరిగింది. రోజు యోగ చేయడం వల్ల ఆరోగ్యకరమైన జీవనశైన్లు అమలుచుకోవచ్చని ఒత్తిడి తగ్గి మొత్తం ఫిట్నెస్ మెరుగుపడుతుందని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారంతా శిక్షణ పొందిన నిపుణుల మార్గదర్శకత్వంలో వివిధ యోగాసనాలు వేశారు. ఇకపై యోగాను తమ దినచర్యలో భాగం చేసుకుంటామని ప్రతిజ్ఞ కూడా చేయించారు వారితో. చివరగా అందరికీ ఆరోగ్యం సామరస్యం మరియు శ్రేయస్సు అందాలనే సందేశంతో ఈ కార్యక్రమాన్ని ముగిస్తున్నామని తెలిపారు.

## బుగ్గపాడు భూములపై ఆధారాలు తేండి......

### మాజీ ఎమ్మెల్యే సండ్రకు ఎమ్మెల్యే మట్టా రాగమయి ఓపెన్ చాలెంజ్.....

సత్తుపల్లి మండలం బుగ్గపాడు మెగా ఫుడ్ పార్కు భూములపై అసత్య ప్రచారాలు, ఆరోపణలు చేసిన బిఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి పువ్వాడ అజయ్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య విమర్శలను ఖండిస్తూ సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు ఓపెన్ చాలెంజ్ విసిరిన సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి. ఈ నెల 24న సత్తుపల్లికి వస్తున్న కేటీఆర్ బుగ్గపాడు భూములపై చేస్తున్న ఆరోపణలకు ఆధారాలతో రావాలని సవాలు విసిరారు. బహిరంగ చర్చకు మేము సిద్ధమని స్పష్టం చేశారు.బుగ్గపాడు భూముల్లో అవినీతి అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్నారు.

## ముప్పనపల్లి సహాయ నిధి ఆధ్వర్యంలో నిరుపేద వికలాంగుడికి రూ.60 వేల ఆర్థిక సాయం



ములుగు జిల్లా, కన్నాయిగూడెం : లోకల్ గైడ్ : (ప్రతినిధి): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం ముప్పనపల్లి గ్రామానికి చెందిన బోనాముక్కుల సుబ్బారెడ్డి (65)కు ముప్పనపల్లి సహాయ నిధి ఆధ్వర్యంలో రూ.60 వేల ఆర్థిక సహాయం అందజేశారు. పుట్టుకతోనే వికలాంగుడైన (కుంటి) సుబ్బారెడ్డి గత వారం రోజుల క్రితం ఇంటి వద్ద ప్రమాదవశాత్తు కిందపడటంతో కాలికి తీవ్ర గాయం అయింది. గాయం సెప్టిక్ కావడంతో హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. వైద్యులు పరీక్షలు నిర్వహించి వెంటనే శస్త్రచికిత్స చేయాలని, లేకపోతే కాలును పూర్తిగా తొలగించాల్సి వచ్చే ప్రమాదం ఉందని కుటుంబ సభ్యులకు తెలిపారు. అలాగే కిడ్నీ, లివర్‌కు కూడా ఇన్ఫెక్షన్ సోకినట్లు వెల్లడించారు. శస్త్రచికిత్సకు కనీసం రూ.3 లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు సూచించారు. నిరుపేద కుటుంబానికి చెందిన సుబ్బారెడ్డి చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, ఆయన కుమారుడు కాటన్ రెడ్డి దాతలను సహాయం చేయాలని వేడుకున్నాడు. ఈ నేపథ్యంలో ముప్పనపల్లి సహాయ నిధి సభ్యులు, దాతల సహకారంతో రూ.60 వేల నిధులను సేకరించి ఆదివారం హనుమకొండలోని ఆసుపత్రికి వెళ్లి సుబ్బారెడ్డిని పరామర్శించి ఆ మొత్తాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ నిధి సభ్యులు ఎం.డి. ఫైజోద్దీన్, గడ్డం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతీ విద్యానికేతన్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

విద్యార్థుల ద్వారా ఇళ్లకూ చేరిన యోగా సందేశం -- తల్లిదండ్రులతో కలిసి యోగాసనాలు



చర్ల : లోకల్ గైడ్ : స్థానిక శ్రీ సరస్వతీ విద్యానికేతన్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులకు యోగా ప్రాముఖ్యతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులందరి చేత క్రమశిక్షణతో సూర్య నమస్కారాలు, వివిధ రకాల యోగాసనాలను వేయించి వాటి వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను ఉపాధ్యాయులు అరుణ, రాజేశ్వరి, శ్రావణి, శైలజ వివరించారు. "మన దేశం -- మన కుటుంబం -- మన యోగ" అనే నినాదంతో పాఠశాల యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని వినూత్నంగా నిర్వహించింది. పాఠశాలలో యోగా నేర్చుకున్న విద్యార్థులు తమ ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులకు కూడా యోగాసనాలు నేర్పించడం విశేషం. అనంతరం విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి ఇళ్లలోనే యోగాసనాలు వేసి, ఆ ఫోటోలను పాఠశాల యాజమాన్యానికి పంపించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ లిఖిత మాట్లాడుతూ, భారతదేశంలో పుట్టిన యోగా నేడు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందడం దేశానికి గర్వకారణమని అన్నారు. సనాతన భారతీయ సంస్కృతికి ప్రతీకగా నిలిచిన యోగాను ప్రతి ఇంటికీ చేరవేసి ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి తోడ్పడాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి యోగా చేస్తున్న ఫోటోలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. పాఠశాల పరిధిని దాటి ఇళ్ల వరకు యోగా సందేశాన్ని తీసుకెళ్లిన ఈ కార్యక్రమాన్ని పలువురు ప్రముఖులు, తల్లిదండ్రులు అభినందించారు.

## ములుగులో ఘనంగా 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగ అవసరం : మంత్రి సీతక్క




ములుగు : లోకల్ గైడ్ : ములుగు పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల ప్రాంగణంలో ఆదివారం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం--2026 కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. "ఆరోగ్యవంతమైన వృద్ధాప్యం కోసం యోగ" అనే థీమ్‌తో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్‌లు స్వయంగా యోగా ఆసనాలు చేస్తూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, యోగ అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదని, శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, క్రమశిక్షణతో కూడిన జీవన విధానమని అన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను దైనందిన జీవితంలో భాగంగా చేసుకుని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప సంపద యోగ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్‌వో వికాస్ మీనా, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, డీఈఓ సిద్ధార్థ్ రెడ్డి, నోడల్ అధికారి డాక్టర్ సంధ్య, డీఎస్పీ రవీందర్, ప్రజాప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు, మండల అధికారులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు, యువత, మహిళలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, యోగా సాధకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరుపేదల సొంతింటి కల నెరవేరుస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం

ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



దుమ్ముగూడెం : లోకల్ గైడ్ :దుమ్ముగూడెం మండలం చిన్న బండిరేవు గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు పథకం కింద నిర్మించుకున్న గృహానికి నిర్వహించిన గృహప్రవేశ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా నిరుపేద కుటుంబాల సొంతింటి కల సాకారమవుతోందన్నారు. లబ్ధిదారుల కొత్త ఇంటిని ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. లబ్ధిదారుల కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గృహప్రవేశం సందర్భంగా ఎమ్మెల్యే లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేశారు. అనంతరం లబ్ధిదారుల దంపతులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యువ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ గ్రామంలోని సర్వే నంబర్ 41/9లో ఉన్న

### మాజీ సైనికుడి కుమార్తె భూపోరాటం: నకిలీ జీపీఏలతో కోట్ల విలువైన భూమిని కాజేసే కుట్రపై న్యాయం కోరుతున్న మైమూనా బేగం




హైదరాబాద్ జూన్ 21 (లోకల్ గైడ్ ప్రతినిధి)రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ గ్రామంలోని సర్వే నంబర్ 41/9లో ఉన్న ఐదు ఎకరాల విలువైన భూమికి సంబంధించి భారీ భూ అక్రమాల వ్యవహారం వెలుగులోకి వచ్చింది. మాజీ సైనికుడు దివంగత షేక్ అహ్మద్‌కు ప్రభుత్వం కేటాయించిన ఈ భూమిని నకిలీ పత్రాలు, అక్రమ లావాదేవీలు, సృష్టించబడిన జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ (జిపిఏ)ల ఆధారంగా కొందరు వ్యక్తులు స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన ఏకైక వారసురాలు మైమూనా బేగం ఆరోపించారు.ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, తన తండ్రి షేక్ అహ్మద్‌కు మాజీ సైనికుల కోటాలో ప్రభుత్వం జీఓ ఎంఎస్ నంబర్ 743 (1963), జీఓ ఎంఎస్ నంబర్ 681 (1964) ప్రకారం ఖానామెట్ గ్రామంలోని 5 ఎకరాల భూమిని కేటాయించిందని తెలిపారు. అనంతరం 19 జూలై 1994న ఫైనల్ పట్టా నంబర్ 727/1994 జారీ చేయబడిందన్నారు.ఈ భూమికి సంబంధించిన ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారసత్వ హక్కులు మాత్రమే వర్తిస్తాయని, విక్రయం లేదా బదిలీ చేయడానికి అవకాశం లేదని ఆమె స్పష్టం చేశారు. అయితే, తమ తండ్రి జీవించి ఉన్న సమయంలోనే 18 జూలై 1992 తేదీతో నకిలీ జీపీఏ సృష్టించి, ఆ పత్రం ఆధారంగా భూమిని అక్రమంగా ఇతరుల పేర్లకు బదిలీ చేసినట్లు దర్యాప్తులో బయటపడిందని తెలిపారు.నకిలీ పత్రాల్లో అనేక అక్రమాలుసదరు జీపీఏలో అసలు యజమాని తండ్రి పేరు షేక్ ఓస్మాన్‌కు బదులుగా షేక్ యూసుఫ్‌గా పేర్కొనడం, అసలు భూమి సర్వే నంబర్ 41/9కు బదులుగా కేవలం 41గా నమోదు చేయడం, అలాగే 1994లో పట్టా పొందిన భూమికి 1992లోనే జీపీఏ ఎలా సృష్టించబడిందనే ప్రశ్నలు ఈ వ్యవహారంలో భారీ మోసాన్ని సూచిస్తున్నాయని ఆమె పేర్కొన్నారు.ఈ నకిలీ జీపీఏ ఆధారంగా అటార్నీ హోల్డర్ కె. కృష్ణ తన భార్య జగదాంబ పేరుపై భూమిని రిజిస్ట్రేషన్ చేసుకుని, అనంతరం ముక్కలు చేసి పలువురికి విక్రయించారని ఆరోపించారు. ప్రస్తుతం డి. సురేష్ బాబు మరియు వారి కుటుంబ సభ్యులు ఆ భూమిపై హక్కులు కలిగి ఉన్నట్లు చూపించుకుంటున్నారని తెలిపారు.కోర్టులో కొనసాగుతున్న న్యాయపోరాటం ఈ అక్రమ లావాదేవీలను సవాలు చేస్తూ మైమూనా బేగం 2015లో సివిల్ సూట్ దాఖలు చేశారు. ప్రస్తుతం ఈ కేసు కూకట్‌పల్లిలోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఓ.ఎస్. నెంబర్.1256/2021గా విచారణలో ఉంది. గతంలో కోర్టు యథాతథ స్థితిని కొనసాగించాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ప్రస్తుతం క్రాస్ ఎగ్జామినేషన్ దశలో ఉన్న కేసుపై హైకోర్టులో సి ఆర్ పి నంబర్.4096/2024 ద్వారా స్టే పొందినట్లు ఆమె తెలిపారు.అదే సమయంలో రెవెన్యూ అధికారుల ఎదుట కూడా అప్పీలు దాఖలు చేయగా, సివిల్ కోర్టు తుది తీర్పు వచ్చే వరకు ఎటువంటి చర్యలు చేపట్టవద్దని ఆర్‌డీఓ స్పష్టమైన అభిప్రాయం వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు.భూమిపై అక్రమ చొరబాట్లపై అధికారులకు ఫిర్యాదుకేసు కోర్టు పరిధిలో ఉండగానే కొందరు ప్రభావశీల వ్యక్తులు మరియు రియల్ ఎస్టేట్ సంస్థల సహకారంతో భూమిని స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ సైబరాబాద్ పోలీస్ కమిషనర్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ మరియు శేరిలింగంపల్లి తహసీల్దార్‌కు ఆమె అధికారిక ఫిర్యాదులు సమర్పించారు.భూమి వద్ద నిర్మాణ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని, వాటిని ప్రశ్నించినప్పుడు సంబంధిత సిబ్బంది దురుసుగా ప్రవర్తించారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.క్యాన్సర్‌తో పోరాడుతున్న మహిళకు ఇదే జీవనాధారంగత ఆరేళ్లుగా క్యాన్సర్ వ్యాధితో పోరాడుతూ చికిత్స పొందుతున్న మైమూనా బేగం, తన భర్త రోజువారీ కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారని తెలిపారు. నలుగురు పిల్లల భవిష్యత్తుకు ఈ భూమి మాత్రమే ఆధారమని, కోట్ల విలువైన తమ వారసత్వ ఆస్తిని కాపాడుకోవడానికి న్యాయపోరాటం చేస్తున్నానని కన్నీటి పర్యంతమయ్యారు.ప్రభుత్వం, పోలీసు అధికారులు తక్షణమే జోక్యం చేసుకోవాలిఈ సందర్భంగా ఆమె ప్రభుత్వాన్ని, పోలీసు అధికారులను కోరుతూఖానామెట్ భూమిపై జరుగుతున్న అక్రమ చొరబాట్లు, నిర్మాణాలపై సమగ్ర విచారణ చేపట్టాలి.కోర్టు తుది తీర్పు వెలువడే వరకు భూమిపై ఎటువంటి మార్పులు జరగకుండా చర్యలు తీసుకోవాలి.తనకు మరియు తన కుటుంబ సభ్యులకు ప్రాణ, ఆస్తి రక్షణ కల్పించాలి.నకిలీ పత్రాలు సృష్టించి ప్రభుత్వ భూమిని అక్రమంగా విక్రయించిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. న్యాయస్థాన ఆదేశాలను ఉల్లంఘిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న వారిపై వెంటనే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.మాజీ సైనికుడి కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం స్పందించి, నిజానిజాలను వెలికితీసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మైమూనా బేగం కోరారు.

## పతంజలి యోగ సమితి నిర్మల్ ఆధ్వర్యంలో

:లోకల్ గైడ్ :అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. మానవ జీవితంలో యోగ అనేది ఒక నిత్యసాధనంగా అవలంబించాలని గత 20 సంవత్సరాల నుండి ఎన్టీఆర్ మినీ స్టేడియం నందు ఉదయము 5 గంటల నుండి 6 గంటల 30 నిమిషాల వరకు ఉచితంగా యోగ శిబిరాన్ని నిర్వహిస్తున్నాం కాబట్టి నిర్మల్ పట్టణ ప్రజలందరూ కూడా ఈ విషయాన్ని గుర్తించి ఉపయోగించుకోగలరని కోరుచున్నాము ఇట్లు పతాంజలి యోగ సమితి శ్రీ గొజ్జ జనార్ధన్ రాజేశ్వర్ పాండే రాజేందర్ నారాయణ పటేల్ డాక్టర్ మల్లయ్య మహేందర్ మరియు సభ్యులందరూ పాల్గొని ఈ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది

## పేద కుటుంబానికి అండగా నిలిచి సొంతింటి కల నెరవేర్చిన ముఖ్యమంత్రి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

సీఎం ఆదేశాలతో 24 గంటల్లో స్పందించిన జిల్లా యంత్రాంగం

చదువుల తల్లి దేవీప్రసన్నకి భరోసా.. కుటుంబానికి వరంగా మారిన సీఎం స్పందన



ఖమ్మం, జూన్ - 21:లోకల్ గైడ్ :పేదల సంక్షేమం, అర్హులైన ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం మానవతా దృక్పథంతో పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఖమ్మం నగరానికి చెందిన ఓ నిరుపేద కుటుంబానికి సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కేవలం 24 గంటల్లో స్పందించి డబుల్ బెడ్‌రూమ్ ఇంటిని కేటాయించడం ప్రజా సంక్షేమానికి నిదర్శనమని తెలిపారు. ఖమ్మం నగరానికి చెందిన విద్యార్థిని తురక దేవీప్రసన్న ఏఎస్ఆర్ ప్రభుత్వ కాలేజీలో చదువుతూ ఇంటర్ బైపీసీ ప్రథమ సంవత్సరంలో 434 మార్కులు రావడంతో పాటు జాతీయస్థాయి రెడ్ రిబ్బన్ క్విజ్ పోటీల్లో ప్రథమస్థానం సాధించగా, హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో శుక్రవారం గవర్నర్ శివప్రతాప్ శుక్లా సమక్షంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా దేవీప్రసన్న రూ.50వేల నగదు, జ్ఞాపికను అందుకుందని అన్నారు. అట్టి సందర్భంలో ముఖ్యమంత్రి విద్యార్థిని పలకరించి, కుటుంబ పరిస్థితి తెలుసుకోగా, తన తండ్రి లేరని, తల్లి జ్యోతి ఎన్నో కష్టాలుపడి ఇద్దరు కుమార్తెలను చదివిస్తోందని, ఉండేందుకు కనీసం ఇల్లు లేదని తెలిసి చలించిన ముఖ్యమంత్రి, ఆ కుటుంబానికి రెండు పడక గదుల ఇంటిని మంజూరు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు కలెక్టర్ దివాకర టిఎస్ లను ఆదేశించారు.సీఎం ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం వేగంగా స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించిందని, కుటుంబ పరిస్థితులను పరిశీలించిన అధికారులు, ఆ కుటుంబం నివాస సమస్యతో ఇబ్బందులు పడుతోందని నిర్ధారించిందని కలెక్టర్ తెలిపారు.అనంతరం ఎలాంటి జాప్యం లేకుండా ఇంటి కేటాయింపు ప్రక్రియను పూర్తి చేసి, ఖమ్మం నగరంలోని వైఎస్ నగర్ డబుల్ బెడ్‌రూమ్ గృహ సముదాయంలో రెండు పడక గదుల ఇంటిని కేటాయించినట్లు, శనివారం ఖమ్మం అర్బన్ తహసీల్దార్ జయచందర్, దేవీప్రసన్న కుటుంబ సభ్యులకు ఇంటి కేటాయింపు ఉత్తర్వులను అందజేశారన్నారు. ఇంటి కేటాయింపు ఉత్తర్వులను అందుకున్న కుటుంబ సభ్యులు సొంతింటి కోసం ఎదురుచూస్తున్న తమ కల నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు. తమ సమస్యను గుర్తించి వెంటనే పరిష్కారం చూపిన ముఖ్యమంత్రి, జిల్లా మంత్రివర్యులు, అధికార యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ పేదలు, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఎవరికైనా సమస్య ఉంటే ప్రభుత్వం తప్పకుండా అండగా నిలుస్తుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చివరి అర్హుడి వరకు చేరాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం వేగంగా స్పందించి పేద కుటుంబానికి సొంతింటి కల నెరవేర్చిన తీరుపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల కష్టాలను అర్థం చేసుకుని వెంటనే పరిష్కారం చూపడం అభినందనీయమని పేర్కొంటూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## నీట్ ( యు జీ )-2026 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ .




లోకల్ గైడ్ . నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.జిల్లాలో నిర్వహిస్తున్న నీట్ ( యు జీ)-2026 రీ-ఎగ్జామినేషన్ సందర్భంగా నల్గొండ పట్టణంలోని ఎన్.జీ. కళాశాల పరీక్షా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పరిశీలించారు. పరీక్షా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లు, పోలీసు బందోబస్తు, అభ్యర్థుల ప్రవేశ ప్రక్రియలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో భారతీయ నాగరిక సురక్షా సంహిత ( బి ఎన్ ఎస్ ఎస్) సెక్షన్ 163 అమల్లో ఉన్నందున ఎవరూ గుంపులుగా నిలబడకూడదని, పరీక్షా కేంద్రాల వద్ద అనవసర రద్దీ సృష్టించవద్దని సూచించారు. పరీక్షల నిర్వహణలో పాల్గొంటున్న పోలీసు అధికారులు, సిబ్బంది పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వహించాలని, పరీక్షా పత్రాలు కేంద్రాల నుంచి స్ట్రాంగ్‌రూమ్‌కు భద్రంగా చేరే వరకు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. పరీక్షల పారదర్శకత, భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాస్తున్నారని, జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందని ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. పరీక్షల విజయవంతమైన నిర్వహణకు అభ్యర్థులు, తల్లిదండ్రులు, ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే సహించేది లేదు. ఇసుక తరలింపును అడ్డుకున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం



మాగనూర్ జూన్ 21: నారాయణ పేట జిల్లా మాగనూర్ మండల పెద్ద వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తే సహించేది లేదు అని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి స్పష్టంచేశారు .ఆదివారం మక్తల్, నారాయణపేట, కొడంగల్.ఎత్తిపోతల పనులకు రాఘవ కన్స్ట్రక్షన్ కంపెనీ ఆదివారం సెలవు దినాల్లో కూడా జెసిబి ల ద్వారా అక్రమంగా డంపు చేస్తున్న ఇసుక కుప్పలను మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అడ్డుకున్నా రు.అనుమతులు లేకుండా ఇసుక ఎట్లా తరలిస్తారని దంపులు ఎట్లా వేస్తారని మండిపడ్డారు.మిషన్లతో ఇసుక ఎట్లా నింపుతారని కూలీలతో నింపాలని డిమాండ్ చేశారు.ఇంత జరుగుతున్నా అధికారులు ఏమి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.జెసిబి లను పైకి తెప్పించి తాళాలు తీసుకుపోతానని ఇక్కడే ఉంటా వచ్చి తాళాలు తీసుకోవాలని కూలీలతోనే ఇసుక నింపాలని అంత వరకు వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

## కార్మికులకు అండ ఏఐటీయూసీ జెండా . లేబర్ కోడ్ లు రద్దు చేయాలి. ఏఐటియుసి కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి పిలుపు.




లోకల్ గైడ్.నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ నిరంతరం అండగా నిలిచి పోరాడుతుందని, కేంద్ర పాలకులు కార్మిక వ్యతిరేక విధానాలు ఆవలంబించడం వల్ల మారిన కార్మిక చట్టాల నేపథ్యంలో శ్రమ దోపిడీ పెరుగుతుందని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం గుర్రంపోడు లో జరిగిన ఏఐటియుసి మండల 5వ మహాసభ కు ముఖ్య అతిథిగా హాజరై దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ పాలక వర్గాలు కార్పొరేట్ శక్తులకు తొత్తుగా మారాయని అనేక దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న హక్కులు ఇప్పుడు కనుమరుగైకేంద్ర ప్రభుత్వ కబంధ హస్తాల్లో చిక్కుకున్నాయని ఆయన ఆరోపించారు.ఎన్డీఏ పాలనలో కార్మిక హక్కులు హరించబడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాల సవరణ పేరుతో యాజమాన్యాల క్రింద కార్మికులు బానిసలుగా పనిచేయాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. మోడీకి కార్పొరేట్ల రక్షణ తప్ప కార్మిక సంక్షేమం తెలియదని ఆయన తెలిపారు. సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు తమ హక్కుల కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రపంచీకరణ, మతోన్మాదం, కార్మిక చట్టాల సవరణ ఇప్పుడు -అత్యంత వేగంగా ఈ ప్రభుత్వం అమలు చేస్తుందని దీనిని ప్రతిఘటించేందుకు సమరశీల పోరాటాలు చేయాలని అన్నారు. 44 కార్మిక చట్టాలను సవరణ చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకు రావడం కార్మికులకు శాపంగా మారాయని అన్నారు. పాలకులు కార్మికులను కాదని యాజమాన్యాలకు వత్తాసు పలుకుతున్నాయనిశ్రమకు తగిన వేతనం ఇప్పించడంలో విఫలమవుతున్నాయన్నారు. హమాలీ కార్మికులకు సమగ్ర చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు.భవన నిర్మాణ కార్మికుల కు పెండింగ్ లో ఉన్న డబ్బులు వెంటనే విడుదల చేయాలని కోరారు.కార్మికుల సంక్షేమాన్ని చూడాల్సిన పాలకులు యాజమాన్యాల సంక్షేమాన్ని చూస్తున్నారనియాజమాన్యాలకు వేల కోట్ల రాయితీలు ప్రకటిస్తు ప్రభుత్వాలు కార్మికుల గురించి ఆలోచించడం లేదన్నారు. పాలకులు అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధాం కావాలని పిలుపునిచ్చారు. నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుంతుంటే అదుపు చేయడంలో పాలకులు విఫలమయ్యారని, ధరలు పెరగడం వల్ల కార్మికులు మధ్యతరగతి వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ వ్యవస్థను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. జులై 19వ తేదీన నల్లగొండ జిల్లా ఏఐటీయూసీ మహాసభ గుర్రంపొడ్ లో జరుగుతుందని అన్నారు. ఈ మహాసభలో మండల అధ్యక్షులు ఎస్ కే అమీర్, ప్రధాన కార్యదర్శి జాల పెదనరసింహ టీ బిక్షం, వెంకన్న, జాల చిన్న నరసింహ, నారాయణ, పి సత్తయ్య కే మహేష్ బి శ్రీను,షఫీ, కోటేష్ జానీ,లింగయ్య,కలీల్. తదితరులు పాల్గొన్నారు అనంతరం మండల నూతన కమిటి నీ ఎన్నుకోవటం జరిగింది.గౌరవ అధ్యక్షులు గా ఆర్ లక్ష్మీపతి అధ్యక్షులు ఎస్కే అమీర్ ఉపాధ్యక్షులు గా జాల నరసింహ, కుందనపల్లి నారాయణ కొండ మహేష్ ప్రధాన కార్యదర్శిగా జాల పి పెదనరసింహ సహాయ కార్యదర్శి గా డి శ్రీను ,పోలేని సత్తయ్య కోశాధికారిగా తవిటి వెంకన్న కమిటీ సభ్యులుగా 15 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# యోగతో సంపూర్ణ ఆరోగ్యం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట జూన్ 21: యోగా ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని నారాయణపేట ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు. అంత ర్జాతీయ యోగా దినోత్సవా న్ని పురస్కరించుకొని నారాయణపేట జిల్లా కేంద్రంలోని కొండారెడ్డిపల్లి చెరువు సమీపంలో ప్రకృతి ఒడిలో ఏర్పాటు చేసిన యోగా దినోత్సవ కార్యక్రమంలో ఎస్పీ డాక్టర్ వినీత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి యోగా సాధన నిర్వహించి యోగ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమ ప్రారంభంలో యోగా శిక్షకుడు కుమ్మరి నర్సింలు పోలీసు అధికారులు, సిబ్బందికి యోగాసనాలు, సూర్య నమస్కారాలు, ప్రాణాయా మ విధానాలను వివరించి ప్రదర్శించారు. అనంతరం జిల్లా ఎస్పీతో పాటు అధికా రులు, సిబ్బంది వివిధ రకాల యోగాసనాలు, ప్రాణాయా మాలు నిర్వహించి అంత ర్జాతీయ యోగా దినోత్సవా న్ని ఘనంగా జరుపుకు న్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూజిల్లా ప్రజలకు, పోలీసులకు అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాం క్షలు తెలియజేశారు. యోగా భారతదేశంలో పుట్టిన గొప్ప ఆధ్యాత్మిక, ఆరోగ్య సంపద అని, నేడు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది యోగాను ఆచరిస్తూ ఆరోగ్యకర జీవన విధానాన్నిఅలవర్చుకుంటున్నారని పేర్కొన్నారు. యోగా అనేది వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ చేయగలిగే సమగ్ర ఆరోగ్య సాధన అని తెలి పారు. ప్రతిరోజూ యోగాస నాలు, ప్రాణాయామాలు చేయడం ద్వారా శారీరక దృఢత్వం పెరగడంతో పాటు అనేక అనారోగ్య సమస్యల ను దూరం చేసుకోవచ్చని చెప్పారు. మానసిక ప్రశాం తత, ఏకాగ్రత,ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. ముఖ్యంగా పోలీసు శాఖలో పనిచేసే సిబ్బంది రేయింబవళ్లు ప్రజల భద్రత కోసం విధులు నిర్వర్తిస్తూ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటారని, అలాంటి పరిస్థితుల్లో యోగా, ధ్యానం ఎంతో ఉపశమనం కలిగిస్తా యని ఎస్పీ తెలిపారు. రోజూ కొంత సమయాన్ని యోగా సాధనకు కేటాయించడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ విధులను మరింత సమర్థవం తంగా నిర్వహించవచ్చని సూచించారు. యోగాసనాలు, ప్రాణాయామాలు శరీరంలో ని ప్రతి అవయవానికి మేలు చేయడమే కాకుండా మన సుకు ప్రశాంతతను అంది స్తాయని, గుండె ఆరోగ్యం మెరుగుపడటానికి కూడా యోగా ఎంతో ఉపయోగ కరమని పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా ఒక ఉత్తమమైన మార్గమని, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగం గా చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు ఎన్.లింగయ్య, మహేష్, సీఐలు శివశంకర్, రామ్‌లాల్, భగవంత్ రెడ్డి, ఆర్ఐ విజయభాస్కర్, ఎస్సైలు వెంకటేశ్వర్లు, విక్రమ్, రమేష్, విజయ్ భాస్కర్, సునీత, శివశంకర్, శిరీష, పేట సర్కిల్ పోలీసు సిబ్బంది, ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులు మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేట కోర్టు ప్రాంగణంలో ఘనంగా యోగా దినోత్సవం



నారాయణపేట జూన్ 21:నారాయణపేట కోర్ట్ ప్రాంగణంలో ఆదివారం 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తిబోయశ్రీనివాసులు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు నారాయ ణపేట జిల్లా న్యాయస్థానం ఆవరణలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివా సులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు,ఈ సందర్భం గా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో యోగా భాగం కావాలని మహిళలు తప్ప నిసరిగా యోగా సాధన చేయాలని సూచించారు. మహిళలకు శారీరక సమ స్యలు ఎక్కువగా ఉంటాయి యోగ శరీరానికి మనసుకు శాంతిని కలిగిస్తుందని అన్నా రు. అయితే యోగాలో ఫలి తాలు తొందరగా రావు ఇది కొంత దీర్ఘకాలిక ప్రక్రియ ఓపికతో సాధన చేస్తే మంచి ఫలితాలు వస్తాయిని అన్నా రు. యోగా చేయడం వల్ల రోగనిరోధక శక్తి, ఏకాగ్రత పెరుగుతాయని తెలిపారు. ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరూ యోగాను అలవర్చుకో వాలని, ఆరోగ్యం కోసం ప్రతిరోజూ యోగా చేయాలని పిలుపునిచ్చారు. నిత్య జీవితంలో ఎదురయ్యే ఒత్తిడిని అధిగమించవచ్చని వివరించారు. ప్రతిరోజూ ఉదయం వేళ కొంత సమ యం కేటాయించి యోగా చేయడం వలన వ్యాధులు దరిచేరకుండా ఆరోగ్యకరంగా ఉంటారని అన్నారు. తదుపరి యోగా మాస్టర్ ప్రవీణ్ కుమార్ చేత యోగ భంగి మలలో బాలాసనం, భుజం గాసనం, ధనురాసనం, సేతు బంధాసనం శవాసనం పలు యోగాసనాలు ప్రదర్శించా రు. తదుపరి యోగ మాస్టర్ చూపించిన వివిధ భంగిమ లను తెలిపినందుకు మాస్టర్ ని అభినందిస్తూ శాలువా తో సత్కారం చేశారు . ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి బి. సాయి మనోజ్, జూనియర్ సివిల్ జడ్జి కే. అవినాష్, న్యాయవాదులు, యోగా మాస్టర్ ప్రవీణ్ కుమా ర్, కోర్ట్ సిబ్బంది పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలే బలం -- ఆర్జెసి కృష్ణ లకావత్ గిరిబాబు



లోకల్ గైడ్ ' వైరావైరా నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడం, ఓటరు నమోదు ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించడం, అలాగే దీూాల బాధ్యతలు, విధులపై స్పష్టత తీసుకురావడం లక్ష్యంగా సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, సర్పంచ్ అభ్యర్థులు, కౌన్సిలర్ అభ్యర్థులతో పార్టీ నాయకులతో బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు వైరా నియోజకవర్గ ఇంచార్జ్ ఆర్‌జేసీ కృష్ణ వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌జేసీ కృష్ణ మాట్లాడుతూ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గ్రామాలు, వార్డుల స్థాయిలో విస్తృతంగా నిర్వహించి ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. అలాగే ఓటరు నమోదు ప్రక్రియపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేలా కృషి చేయాలని కోరారు. బూత్ స్థాయిలో దీూాలు చురుకుగా పనిచేసి ఓటరు జాబితాల సవరణ, పరిశీలన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా, 2026 జూన్ 22న కమ్మ వారి కళ్యాణ మండపం వైరాలో నిర్వహించనున్న బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు, ా×= ఓటరు నమోదు మరియు దీూా అవగాహన కార్యక్రమానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా సభ్యత్వ నమోదు ఇంచార్జ్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని ఆర్‌జేసీ కృష్ణ లకావత్ గిరిబాబు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, నాయకులు సమన్వయంతో పనిచేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎన్సీసీ ఆధ్వర్యంలో యోగాసనాల కార్యక్రమం



నిర్మల్ : లోకల్ గైడ్ :అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని తానూర్ మండలం లోని భోసి గ్రామం ఉన్నత పాఠశాల లో ఆదివారం ఎన్సీసీ ఆధ్వర్యంలో యోగాసనాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్సీసీ నిర్వాహకులు సిహెచ్ వందన (కేర్ టేకర్), ఎన్సిసి క్యాడెట్లు, విద్యార్థులు, ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎన్సీసీ నిర్వాహకులు సిహెచ్ వందన (కేర్ టేకర్),పి డి శ్రీధర్ ల మార్గదర్శకత్వంలో వివిధ రకాల ఆసనాలు తాడాసనం, వృక్షాసనం, భుజంగాసనం, వజ్రాసనం తదితర యోగాసనాలు చేశారు. యోగా వల్ల శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెరుగుతాయని వారు వివరించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ రోజూ యోగా చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. పాల్గొన్న వారందరూ యోగా ప్రాముఖ్యతను గుర్తించి నిత్యజీవితంలో ఆచరించాలని సంకల్పించారు.

# మిర్యాలగూడ త్రిపుల్ మర్డర్ కేసును ఛేదించిన నల్గొండ జిల్లా పోలీసులు.

## సాంకేతిక ఆధారాలతో నిందితుడి అరెస్ట్.

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ .




లోకల్ గైడ్ . నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మిర్యాలగూడ పట్టణంలోని కలాల్‌వాడలో ఈ నెల 4వ తేదీన జరిగిన అగ్నిప్రమాద ఘటనలో ముగ్గురు సజీవదహనమై మృతి చెందిన కేసును నల్గొండ జిల్లా పోలీసులు అత్యంత చాకచక్యంగా ఛేదించారు. తొలుత ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంగా భావించిన ఈ ఘటన వెనుక పథకం ప్రకారం జరిగిన హత్య ఉన్నట్లు పోలీసుల దర్యాప్తులో వెలుగులోకి వచ్చింది. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఆదేశాల మేరకు, డీసీఆర్‌బీ డీఎస్పీ జి. రవి పర్యవేక్షణలో ప్రత్యేక దర్యాప్తు బృందాలు ఏర్పడి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలను విశ్లేషించి నిందితుడిని గుర్తించి అరెస్టు చేశారు. దర్యాప్తులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం, ఊళ్ళ పాలెం గ్రామానికి చెందిన కాళహస్తి శిరీష్ కుమార్ (38) ఈ ఘాతుకానికి పాల్పడినట్లు నిర్ధారణ అయింది. నిందితుడు గతంలోనే వివిధ ప్రాంతాల్లో దొంగతనాలు, మోసాలకు పాల్పడిన చరిత్ర కలిగి ఉన్నట్లు విచారణలో తేలింది. తెలుగు మ్యాట్రిమోనీ వంటి వివాహ వెబ్‌సైట్ల ద్వారా మహిళలతో పరిచయాలు పెంచుకుని, వారి నమ్మకాన్ని సంపాదించి వివాహం చేసుకోవడం లేదా వివాహం చేసుకుంటానని నమ్మించి ఆర్థిక ప్రయోజనాలు పొందడం నిందితుడి అలవాటుగా మారినట్లు పోలీసులు గుర్తించారు. ఇదే విధంగా బాధితురాలు ధనలక్ష్మితో కూడా పరిచయం ఏర్పరుచుకుని వివాహం చేసుకున్నాడు. కాలక్రమేణా ఇద్దరి మధ్య విభేదాలు రావడంతో ధనలక్ష్మి అతడిని దూరం పెట్టింది. హాజీపూర్‌లో ఒక మహిళను మోసం చేసిన కేసులో జైలులో ఉన్న సమయంలో తనకు ఎలాంటి సహాయం చేయకపోవడం, బెయిల్ కోసం ప్రయత్నించకపోవడం పట్ల నిందితుడు తీవ్ర ఆగ్రహం పెంచుకున్నాడు. ఈ క్రమంలో ధనలక్ష్మి ఆమె పిల్లలను హత్య చేయాలని ముందుగానే నిర్ణయించుకున్నాడు. తన ప్రణాళికలో భాగంగా నేరానికి కొన్ని రోజుల ముందే పరిస్థితులను పరిశీలించాడు. సంఘటన జరిగిన రోజు ఉదయం తన ఇంటి సమీపంలో ఉన్న యాక్టివా స్కూటీని దొంగిలించి మిర్యాలగూడ వైపు బయలుదేరాడు. మార్గమధ్యలో ఒక ప్లాస్టిక్ క్యాన్ కొనుగోలు చేసి పెట్రోల్ బంకులో పెట్రోల్ నింపించుకున్నాడు. అనంతరం పలు ప్రాంతాల్లో తిరుగుతూ రాత్రి వరకు సమయం గడిపి అనుమానం రాకుండా జాగ్రత్త పడ్డాడు. రాత్రి సమయంలో బాధితుల ఇంటి పరిసరాలను గమనించి అందరూ నిద్రలో ఉన్నారని నిర్ధారించుకున్న తర్వాత ఇంట్లోకి ప్రవేశించాడు. అక్కడ ఉన్న ప్లాస్టిక్ బకెట్‌లో పెట్రోల్ పోసి నిద్రిస్తున్న వారిపై చల్లాడు. అనంతరం అగ్గిపుల్ల గీసి మంటలు అంటించి సంఘటనను ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలా కనిపించేలా ప్రయత్నించాడు. ఈ క్రమంలో మంటలు నిందితుడికి కూడా అంటుకున్నప్పటికీ అక్కడి నుంచి తప్పించుకుని పరారయ్యాడు. బాధితురాలు ధనలక్ష్మి సంఘటన జరిగిన రోజు ఇంట్లో లేకపోవడంతో ప్రాణాపాయం నుంచి తప్పించుకుంది. అయితే ఇంట్లో నిద్రిస్తున్న ఆమె తల్లి వనం చంద్రమ్మ (48), కుమారుడు లక్ష్మణ్ (17), కుమార్తె ప్రణతి (15) మంటల్లో చిక్కుకుని సజీవదహనమై మృతి చెందారు. సంఘటన స్థలంలో లభించిన సూక్ష్మ ఆధారాలు, కాలిపోయిన ఇంటి వెనుక భాగంలో లభించిన పెట్రోల్ వాసన ఉన్న బకెట్, వివిధ ప్రాంతాల్లోని సీసీటీవీ దృశ్యాలు, ప్రయాణ మార్గానికి సంబంధించిన సమాచారం, సాంకేతిక ఆధారాలను విశ్లేషించిన పోలీసులు నిందితుడి కదలికలను గుర్తించి అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి స్కూటీ, పెట్రోల్ క్యాన్, బకెట్, పాక్షికంగా కాలిపోయిన షర్ట్, హెల్మెట్, సెల్‌ఫోన్, ఘటనాస్థలంలో వదిలివెళ్లిన చెప్పులను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, వివాహ సంబంధాల కోసం ఉపయోగించే ఆన్‌లైన్ వేదికల ద్వారా పరిచయమయ్యే వ్యక్తుల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పూర్తిస్థాయి వివరాలు, నేపథ్యాన్ని నిర్ధారించుకున్న తర్వాతే సంబంధాలు ఏర్పరచుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ క్లిష్టమైన కేసును అత్యంత వేగంగా ఛేదించిన డీసీఆర్‌బీ డీఎస్పీ జి. రవి, మిర్యాలగూడ × టౌన్ ఇన్‌స్పెక్టర్ ఎం.నాగభూషణరావు, ప్రొబేషనరీ ఎస్ఐ వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్‌లు జి. రాజారాం, నల్లగంతుల శ్రీను, ఎస్. వెంకటేశ్వర్లు, హుస్సేన్, బి. వీరబాబు, జి. నర్సింహా, బి. ప్రసాద్‌లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందిస్తూ ప్రశంసాపత్రాలు నగదు రివార్డులను ప్రకటించారు.

# యోగా జీవితంలో భాగం కావాలి మోదీ చొరవతో ప్రపంచ యోగా దినోత్సవం

## స్పష్టం చేసిన వక్తలు





నారాయణపేట జూన్ 21 లోకల్ గైడ్ ' :ప్రతి ఒక్కరి జీవితంలో యోగా భాగం కావాలని యోగాతో మంచి ఆరోగ్యం సమకూరుతుందని ప్రధాన వక్తలు స్పష్టం చేశారు. అలాగే ప్రధాని నరేంద్రమోడీ చొరవతోనే ప్రపంచ యోగా దినోత్సవం ప్రతి దేశంలో జరుపుకుంటున్నారని అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆదివారం నారాయణపేట లోని పతంజలి యోగా కేంద్రంలో జిల్లా యోగా అధ్యక్షుడు సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథు లుగా , బీజేపీ రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ , కుంగ్ ఫు అధ్యక్షుడు రఘువీర్ యాదవ్,జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్ , మున్సిపల్ చైర్మన్ కొండ శ్వేత , వైస్ చైర్మన్ మంజుల యోగా గురువులు ప్రజాప్రతి నిధులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో యోగా సాధన చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, ప్రపంచానికి భారతదేశం అందించిన అత్యంత గొప్ప ఆధ్యాత్మిక, సాంస్కృతిక, శాస్త్రీయ జీవన విధానం యోగా అని అన్నారు. వేల సంవత్సరాల క్రితమే భారతీయ ఋషులు మానవ సంక్షేమం కోసం అందించిన ఈ మహోన్నత సాధన నేడు ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మందికి ఆరోగ్యం, మానసిక ప్రశాంత త,ఆత్మవిశ్వాసాన్ని అంది స్తోందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చొరవతో 2014లో ఐక్యరాజ్యసమితి జూన్ 21ను అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించడం భారతదేశ ఆధ్యాత్మిక వైభవానికి ప్రపంచ గుర్తింపు లభించిన చారిత్రాత్మక ఘట్టమని అన్నారు. 2015 నుంచి ప్రపంచవ్యాప్తంగా యోగా దినోత్సవాన్ని నిర్వ హిస్తుండటం భారతదేశాన్ని విశ్వగురు స్థానానికి మరింత చేరువ చేస్తోందని తెలిపారు. యోగ అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని,శరీరం--మనస్సు--ఆత్మలను సమన్వయం చేసే సంపూర్ణ జీవన విధానమని పేర్కొన్నారు. ఆధునిక జీవ నశైలిలో పెరుగుతున్న ఒత్తిడి, ఆందోళన, నిరాశ, కోపం, ద్వేషం వంటి ప్రతి కూల భావాలను తొలగించి ఆత్మశాంతి, మానసిక ప్రశాం తత, సానుకూల ఆలోచనల ను పెంపొందించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుం దని తెలిపారు. మధుమేహం, రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు, ఊబకాయం వంటి జీవనశైలి వ్యాధులను నియంత్రించడంలో యోగా అత్యంత ప్రభావవంతమైన సాధనంగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందుతోందని అన్నారు. యోగా ద్వారా వ్యక్తిగత ఆరోగ్యం మాత్రమే కాకుండా కుటుంబ, సామాజి క,జాతీయ స్థాయిలో సాను కూల మార్పులు సాధ్యమ వుతాయని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతి ప్రపం చానికి అందించిన "వసుధైవ కుటుంబకం" అనే భావన నేడు మరింత ప్రాసంగికంగా మారిందన్నారు. ప్రపంచమం తా ఒక కుటుంబమనే ఆలో చనతోనే శాంతి, సామర స్యం, మానవతా విలువలు వికసిస్తాయని, యోగా ఆ భావనను ఆచరణలో చూపించే మహత్తర సాధ నమని వివరించారు. యుద్ధాలు, హింస, మానసిక అశాంతి పెరుగుతున్న ప్రస్తు త పరిస్థితుల్లో ప్రపంచానికి యోగా అత్యవసరమైందని, భారతదేశం అందించిన ఈ అమూల్యమైన సంపదను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. ప్రతి వ్యక్తి ప్రతిరోజూ కొంత సమయం యోగాకు కేటాయిస్తే ఆరోగ్య వంతమైన కుటుంబం, ఆరోగ్యవంతమైన సమాజం, ఆరోగ్యవంతమైన భారత్ నిర్మాణం సాధ్యమవు తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న పలువురు యోగా సాధకులు యోగ సాధన ద్వారా తమ ఆరోగ్యంలో వచ్చిన మార్పు లు, పొందిన ప్రయోజనాల ను స్వయంగా వివరించారు. ముఖ్యంగా 65 సంవత్సరాల వయస్సు గల పదవీ విరమ ణ పొందిన ఉపాధ్యాయుడు ప్రదర్శించిన యోగాసనాలు సభికులను విశేషంగా ఆకట్టు కుని అందరి ప్రశంసలు అందుకున్నాయి. అనంతరం యోగా గురువులు కుంగ్ -ఫ్యూ విద్యార్థుల చేత వివిధ యోగాసనాలను ప్రదర్శిస్తూ, పాల్గొన్న వారితో యోగాభ్యాసం చేయించారు. యోగా సేవలను గుర్తిస్తూ గురువులను ఘనంగా సన్మానించారు. నిత్యం పతంజలి యోగా కేంద్రంలో యోగాభ్యాసం చేస్తున్న సాధ కులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

# రఘునాథపాలెం 218 సర్వే నెంబర్ల నిర్వాసితులకు న్యాయం చేయాలి: బీఆర్ఎస్ నాయకులు



లోకల్ గైడ్ ' ఖమ్మంఖమ్మం జిల్లా ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలంలోని 218 సర్వే నెంబర్లలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో సుమారు 625 మంది అర్హులైన పేదలకు ఇంటి పట్టాలు పంపిణీ చేసిన విషయం తెలిసిందే. అయితే ప్రస్తుతం ఆ ప్రాంతంలో ప్రభుత్వం చేపడుతున్న చర్యల వల్ల లబ్ధిదారులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. నాడు రవాణా, మౌలిక వసతులు పూర్తిగా అందుబాటులో లేకపోయినా, లబ్ధిదారులు తమ స్థోమతకు తగ్గట్టుగా బేస్‌మెంట్లు నిర్మించుకుని, కొందరు చిన్నపాటి నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. అనంతరం అమరావతి హైవే నిర్మాణం పేరుతో కొన్ని ప్లాట్లు రద్దు చేయగా, మరికొన్ని మోడల్ స్కూల్ కోసం కేటాయించారని పేర్కొన్నారు. అయితే ఎటువంటి అడ్డంకులు లేని మిగిలిన సుమారు 350 ప్లాట్లను కూడా స్వాధీనం చేసుకునే ప్రయత్నంలో భాగంగా గత పది రోజులుగా లబ్ధిదారులకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా బేస్‌మెంట్లు, నిర్మాణాలను కూల్చివేస్తున్నారని ఆరోపించారు. ఈ సమస్యను నిర్వాసితులు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన స్పందించి పార్టీ నాయకులను సంఘటన స్థలానికి పంపించారు. మాజీ నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ బృందం నిర్వాసితులతో కలిసి ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించింది. కూల్చివేతలతో శిథిలాలుగా మారిన నిర్మాణాలను చూసి నిర్వాసితులు భావోద్వేగానికి గురై ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన పగడాల నాగరాజు మాట్లాడుతూ, వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఖమ్మం నగరంలో 3000 వేల మందికి పట్టాలు ఇచ్చి స్థలాలు చూపించకపోతే, బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చొరవతో, అప్పటి ఎంపీగా ఉన్న ప్రస్తుత రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో సుమారు 625 మంది లబ్ధిదారులకు పట్టాలు అందజేశారని గుర్తు చేశారు. అధికారులు విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, బోర్లు ఏర్పాటు చేసి లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకోవాలని ప్రోత్సహించారని, ప్రజలు కూడా తమకు చేతనైన మేరకు నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. అయితే ప్రభుత్వం మారిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో పేదల ఇళ్లను కూల్చివేస్తూ వారి జీవితాలను రోడ్డున పడేస్తోందని విమర్శించారు. వెలుగుమట్ల భూదాన్ నిర్వాసితుల సమస్య ఇంకా పరిష్కారం కాకముందే రఘునాథపాలెం 218 సర్వే నెంబర్లలో మరోసారి పేదల ఆర్తనాదాలు వినిపిస్తున్నాయని అన్నారు. ఇళ్లు నిర్మించే ప్రభుత్వాలను, పట్టాలు ఇచ్చే ప్రభుత్వాలను చూసామని, కానీ పేదల ఇళ్లను కూల్చే ప్రభుత్వాన్ని ఇప్పుడు చూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం నగరంలో వేలాది మంది పేదలకు ఇంటి పట్టాలు అందించిన ఘనత మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌దేనని పేర్కొంటూ, ప్రస్తుతం జరుగుతున్న కూల్చివేతలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. రోడ్డు నిర్మాణం, మోడల్ స్కూల్ కోసం భూములు కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించడంతో పాటు, మిగిలిన లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఇళ్ల నిర్మాణానికి అవకాశం కల్పించాలని కోరారు. అలాగే అందరికీ ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద గృహాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై త్వరలో నిర్వాసితులతో కలిసి జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేస్తామని, అక్కడ కూడా న్యాయం జరగకపోతే పెద్ద ఎత్తున ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. పేదల హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళీ ప్రసాద్, కందాల వీరేందర్, వాంకుడోత్ సురేష్, ఆరెంపల వీరభద్రం, సత్తార్ మియా, తీగల సతీష్ గౌడ్, పోలే రమేష్,పొంగు వెంకట్, మిర్యాల రమేష్,పిట్టల తిరుమల్ రమేష్గుంటి రాజు, ప్రవీణ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటిని ప్రారంబించిన శివారెడ్డి



నారాయణపేట జూన్ 21: లోకల్ గైడ్,నారాయణ పేట శాసన సభ్యులు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి,మాజీ డీసీసీ సభ్యులు కుంభం శివకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం లింగంపల్లి గ్రామం లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సురేష్ చారీ నూతన గృహాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి ప్రారంబించారు. కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ భాగ్యమ్మ జగన్,ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు చిట్టెం మాధవరెడ్డి , మైనారిటీ కోఆప్షన్ సభ్యులు గౌస్ కొల్లంపల్లి, మాజీ ఎంపీటీసీ జనార్దన్ గౌడ్, పేరపల్ల మాజీ ఎంపీటీసీ శంకర్, లింగంపల్లి పార్టీ కార్యకర్తలు భీంప్రకాష్, బాబు, గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయ్ సార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి మండల కేంద్రంలో లో ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి వేడుకలు

సింగరేణి బిఆర్ఎస్ పార్టీ నాయకులు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 21 : మండల కేంద్రంలో ఆదివారం నాడు తెలంగాణ సిద్ధాంతకర్త తెలంగాణ కి దిక్ సూచి ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి ని పురస్కరించుకొని మండల కేంద్రమైన సింగరేణి గ్రామం బస్టాండ్ సెంటర్లో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సింగరేణి మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.పార్టీ నాయకులు ముందుగా తెలంగాణ తల్లికి పూలమాల వేసి అనంతరం జయశంకర్ ఫోటోకు పూలమాల వేసి, ఫోటోకు పువ్వులు జల్లి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వాంకుడోత్ జగన్ నాయక్ , మాజీ రైతు సమన్వాయ మండల అధ్యక్షులు , నాయకులు హనుమకొండ రమేష్ , మండల నాయకులు తాతా వెంకన్న , మండల నాయకులు దొంకెన రవీందర్ , సీనియర్ నాయకులు సింగరేణి మాజీ ఒకటవ వార్డ్ నెంబర్ గంగరబోయిన సత్యం , తెలంగాణ ఉద్యమకారుడు మండల యూత్ నాయకులు సోమందల నాగరాజు , సింగరేణి మాజీ ఉప సర్పంచ్ మణిగొండ నాగేశ్వరరావు , గేటు కారేపల్లి బిఆర్ఎస్ పార్టీ ఉప సర్పంచ్ కందుల శ్రీనివాస్ రావు , రావోజితండా మాజీ సర్పంచ్ భూక్య మోహన్ , తెలంగాణ ఉద్యమకారులు భాగ్యనగర్ తండా మండల నాయకులు గూగులోత్ జుంకీలాల్ , గిద్ద వారి గూడెం నాయకులు గుగులోత్ భగవాన్ లాల్ నరేష్ , కారేపల్లి నాయకులు పేర్ని వెంకటేశ్వర్లు, పొక్కిలి యుగంధర్ , పోతు రాములు , కొనగడ్ల శ్రీకాంత్ , బానోత్ రాజేష్, ఖలీల్ ఖాన్ , పిల్లి వెంకటేశ్వర్లు , నాలి రాజు , రామారావు , దేవ , తదితరులు పాల్గొన్నారు

## శుభకార్యాల్లో పాల్గొన్నమాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి



నారాయణపేట జూన్ 21:నారాయణపేట మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి ఆదివారంనియోజకవర్గంలోని పలు శుభాకార్యలలో పాల్గొన్నారు. నారాయణపేట జిల్లా కోస్గి పట్టణ కేంద్రంలో ఎ బి కే ఫంక్షన్ హాల్ లో జరిగిన ఆంధ్రప్రభ స్టాఫ్ రిపో ర్టర్ కె. నారాయణరెడ్డి కుమారుని నిక్షితార్థ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.అలాగే జిల్లా కేంద్రములోనీ 14వ వార్డు బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త ఆనంద్ నూతన స్టీల్ దుకాణము, 6వ వార్డు గుంజిలప్ప నూతన హార్డ్ వేర్ దుకాణము ప్రారంభోత్సవ పూజా కార్యక్రమములో పాల్గొనీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ, మండల పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువ నాయకులు, సోషల్ మీడియా సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆచార్య జయశంకర్ వర్ధంతి వేడుకలు..



మధిర :లోకల్ గైడ్ :మధిర బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆచార్య జయశంకర్ వర్ధంతి వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మధిర నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు ఆధ్వర్యంలో తెలంగాణ మట్టిగడ్డను తీర్చిదిద్దిన ముద్దుబిడ్డ,తెలంగాణ ఉద్యమానికి సైద్ధాంతిక పునాదులు వేసిన మహోన్నత దార్శనికుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి వేడుకలను పార్టీ కార్యాలయం ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా కమల్ రాజు మాట్లాడుతూ ఆచార్య జయశంకర్ చివరి శ్వాస వరకు తెలంగాణ రాష్ట్ర సాధనకే అంకితమైన ఆయన జీవితం,పోరాటం,త్యాగం ఇప్పటి తరతరాలకు స్ఫూర్తి అని ఇప్పటివారు వారి నుంచి నేర్చుకోవాల్సింది ఎంతో ఉంది అని కొనియాడారు ప్రతి ఒక్కరు జయశంకర్ స్ఫూర్తి తీసుకొని తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక పాలనపై సమర శంఖం పూరించాలని క్యాడర్లో స్ఫూర్తిని కలిగించారు.ఈ వర్ధంతి కార్యక్రమంలో లింగాల కమల్ రాజు తో పాటుగా మధిర మేజర్ సోసైటీ అధ్యక్షుడు బిక్కి కృష్ణ ప్రసాద్,మధిర మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్ వైవి అప్పారావు నాయకులు రావూరి శ్రీనివాసరావు పల్లపోతు వెంకటేశ్వరరావు,చిత్తారు నాగేశ్వరరావు,వంకాయలపాటి నాగేశ్వరరావు,మాజీ కౌన్సిలర్లు కొటారు రాఘవరావు,సయ్యద్ ఇక్బాల్,పరిశ శ్రీనివాసరావు,ఆళ్ల నాగబాబు,చీదిరాల రాంబాబు,అబ్దుల్ ఖురేషి,అబ్బురి రామన్, నాగులవంచ రామారావు,షేక్ జాన్ సైదా,చారి, కంచం మురళి,కోట కోటేశ్వరరావు,వీరంశెట్టి సీతారామయ్య,లంకేమల్ల నాగేశ్వరావు, అంగడాల గోపి,కుర్ర రంజిత్,దిల్,తదితరులు పాల్గొని జయశంకర్ కి నివాళులు అర్పించినారు...

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల సమీక్ష నేపథ్యంలో 22.06.2026 సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమం రద్దు...

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



ఖమ్మం :లోకల్ గైడ్ :ఈ నెల 30 న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించేందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జిల్లాకు విచ్చేస్తున్న నేపథ్యంలో నేడు (సోమ వారం) నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు .జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలన, సమీక్ష కు ఉప ముఖ్యమంత్రి నేడు జిల్లా పర్యటన చేపడుతున్నారని, ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం మొత్తం ఏర్పాట్లలో నిమగ్నమై ఉండనున్నందున ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ ఒక్క రోజు మాత్రమే రద్దు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని, తమ సమస్యలు, వినతిపత్రాలను సమర్పించడానికి నేడు కలెక్టరెట్ కు రావద్దని, ఇట్టి విషయమై ప్రజలు సహకరించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు

## భారాస సమావేశాన్ని విజయవంతం చేద్దాం

## రేపు నరేన్ గార్డెన్ లో ఎస్ఐఆర్ పై అవగాహన కార్యక్రమం

ముఖ్య అతిథిగా హాజరుకానున్న వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

కార్యక్రమానికి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి రావాలని పిలుపు

ఉద్యమకారులు,డివిజన్ నేతలు, పార్టీ లీడర్లు పెద్ద ఎత్తున హాజరు కావాలి

శేరిలింగంపల్లి ఉద్యమకారులు చిర్రా రవీందర్ యాదవ్ వెల్లడి



లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:శేరిలింగంపల్లి నియోజకవర్గంకు సంబంధించిన ఎస్ఐఆర్ అవగాహన కార్యక్రమంకు భారాస శ్రేణులు పెద్ద ఎత్తున హాజరుకావాలని సీనియర్ నేత, ఉద్యమకారులు చిర్రా రవీందర్ యాదవ్ పిలుపునిచ్చారు. రేపు మంగళవారం మియాపూర్ లోని నరేన్ గార్డెన్ లో జరగబోయే సమావేశానికి భారా సంఖ్యలో తరలి రావాలన్నారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వయంగా వచ్చి అవగాహన కల్పించనున్నారని, సమావేశాన్ని విజయవంతం చేసేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. పార్టీ నేతలు, ఉద్యమకారులు యువజన నాయకులు విద్యార్థి నాయకులు స్థానిక డివిజన్ లీడర్లతో పాటు అందరూ ఒక్కతాటిపై నడిచి కార్యక్రమం సక్సెస్ చేసేలా చూడాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరంతరం పోరాటం చేస్తున్న భారాసకు ప్రజల్లో మంచి స్పందన వస్తుందన్నారు. ప్రతి డివిజన్ లో వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఓట్ల తొలగింపు చేసే ప్రమాదం పొంచి ఉందని, ఆయా డివిజన్ లలో ఓటర్లలకు సంబంధించి స్థానిక నేతలు పర్యావేక్షించాలని, అందుకు సంబంధించి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశంలో దిశానిర్దేశం చేయనున్నారని స్పష్టం చేశారు. అవగాహన కార్యక్రమంకు పెద్ద ఎత్తున స్థానిక నేతలు, కార్యకర్తలు తరలి రావాలని చిర్రా రవీందర్ యాదవ్ కోరారు.

## : నీట్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ నిబంధనల అమలుపై నిశిత పరిశీలన 86.55 శాతం మంది అభ్యర్థులు హాజరు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 21 : కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ నిజామాబాద్ జిల్లాలో ఆదివారం నీట్ పరీక్షను సాఫీగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేసి, నీట్ ఎగ్జామ్ నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించారు. అభ్యర్థుల హాజరు గురించి ఆరా తీశారు. సీ.సీ. కెమెరాలు పని చేస్తున్నాయా అన్నది గమనించిన కలెక్టర్, వాటి ఫుటేజీల ఆధారంగా నిర్ణీత సమయంలోనే ప్రశ్నాపత్రాలను తెరిచారా? లేదా? అన్నది నిర్ధారణ చేసుకున్నారు. బయో-మెట్రిక్ హాజరు సేకరణలో ఏమైనా ఇబ్బందులు తలెత్తాయా అని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కాపీయింగ్, పేపర్ లీక్ కు అవకాశం లేకుండా పరీక్షా కేంద్రంలోని ఆయా గదుల వద్ద ఏర్పాటు చేసిన జామర్ లను, తాగునీటి వసతి, ప్రథమ చికిత్స వసతులతో కూడిన ఏ.ఎన్.ఎం బృందాలు అందుబాటులో ఉన్నారా లేదా అని గమనించారు. అభ్యర్థుల అడ్మిట్ కార్డు, ఆధార్ వంటి గుర్తింపు కార్డులతో సరిచూసుకున్న మీదటే, మెయిన్ ఎంట్రెన్స్ వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోనికి అనుమతించడం జరిగిందని పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఎగ్జామ్ హాల్లోకి సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలకు అనుమతి లేనందున అభ్యర్థులను మెటల్ డిటెక్టర్లలతో క్షుణ్ణంగా తనిఖీ చేశామన్నారు. కలెక్టర్ ఆయా పరీక్షా కేంద్రాల్లోని గదులను సందర్శిస్తూ, అభ్యర్థులకు అందుబాటులో ఉంచిన సదుపాయాలను గమనించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఎన్.టీ.ఏ నిర్దేశించిన నిబంధనలను తు.చ తప్పకుండా అమలు చేస్తూ, ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్ష జరిగేలా పర్యవేక్షణ చేయాలన్నారు. పరీక్ష సమయం ముగిసేంత వరకు ఎవరు కూడా బయటకు వెళ్లకుండా చూడాలని, ఆన్సర్ షీట్స్, ఎగ్జామ్ మెటీరియల్ స్ట్రాంగ్ రూమ్ కు చేరుకునే వరకు కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. కాగా, జిల్లాలో నీట్ పరీక్షకు 86.55 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారని కలెక్టర్ తెలిపారు. మొత్తం 3459 మంది అభ్యర్థులకు గాను 2994 మంది పరీక్ష రాయగా, 465 మంది గైర్హాజరయ్యారని వివరించారు. జిల్లా యంత్రాంగం ముందస్తుగానే విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసిన నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో, సజావుగా నీట్ పరీక్షలు జరిగాయి. కట్టుదిట్టమైన పోలీసు భద్రత నడుమ ఆయా రూట్ల వారీగా ప్రశ్న పత్రాలు, ఇతర సామాగ్రిని పరీక్షా కేంద్రాలకు తరలించారు. అన్ని కేంద్రాల వద్ద 164 (బీ.ఎన్.ఎస్) నిషేధాజ్ఞలు అమలు చేస్తూ, జిరాక్స్ సెంటర్లను మూసివేయించారు.

## కారేపల్లి మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 21 : మండల కేంద్రంలో వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమం లో రాములు నాయక్ వీర అభిమానులు,సింగరేణి మండల ముఖ్య అనుచరులు పాల్గొని రాములు నాయక్ పుట్టినరోజు వేడుకలను కేక్ కట్ చేసి, అభిమాన నాయకున్ని మనస్సులో స్మరించుకుంటూ వేడుకను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్యదర్శి అజ్మీర వీరన్న , సూర్య తండా రాము నాయక్ , జరపల ప్రసాద్ ,గోవింద్ తండా కోటి ,రామ్ కిషోర్ నాయక్ ,కారేపల్లి ప్రముఖ వ్యాపారవేత్త పిల్లి వెంకటేశ్వర్లు ,పప్పుల నిర్మల ,కరణ్ సింగ్ ,జూపల్లి రాము,నాగరాజు ,తదితరులు పాల్గొన్నారు.

## నగర పాలక సంస్థలో సంపూర్ణంగా స్పెషల్ డ్రైవ్

డీసిల్టింగ్ పనులు 75శాతం పూర్తి

కమిషనర్ దిలీప్ కుమార్ వెల్లడి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 21 : వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని నిజామాబాద్ నగరంలో పారిశుధ్య పరిస్థితులను చక్కదిద్దేందుకు వీలుగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చేపట్టిన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం విజయవంతంగా పూర్తయ్యిందని నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ ఆదివారం తెలిపారు. ఈ నెల 10వ తేదీ నుండి స్పెషల్ డ్రైవ్ ను ప్రారంభించడం జరిగిందని, ప్రతి రోజు సగటున రెండు నుండి మూడు డివిజన్లలో విస్తృత స్థాయిలో పారిశుద్ధ్య పనులను చేపట్టి పూర్తి చేశామన్నారు. ఆయా డివిజన్లలో అర్బన్ ఎమ్మెల్యే, నగర మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లతో పాటు ఇతర ప్రజాప్రతినిధులు, ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములయ్యారని అన్నారు. ఒక్కో సర్కిల్ పరిధిలోని సానిటేషన్ కార్మికులు సుమారు వంద మంది చొప్పున సామూహికంగా పారిశుద్ధ్య పనులను చేపట్టడం వల్ల ఆయా డివిజన్లలో సానిటేషన్ పనులు పెద్ద ఎత్తున చేపట్టగలిగామని తెలిపారు. డ్రైనేజీలు, రోడ్లను శుభ్రం చేయడం, చెత్తను తరలించడం, పిచ్చి మొక్కలు, ముళ్ళ పొదలను శుభ్రం చేయడం వంటి పనులు అన్ని డివిజన్లలో పూర్తయ్యాయని అన్నారు. శుభ్రపరచిన మురుగును, చెత్తను నివాస ప్రాంతాల మధ్య నుండి వెంటదివెంట తరలించడం జరిగిందన్నారు. కలెక్టర్ చొరవతో పలు డివిజన్లలో శ్రమదానం కార్యక్రమాలు సైతం జరిగాయని అన్నారు. కాగా, వర్షాకాలంలో వర్షపు జలాలు నిలువ ఉండకుండా ఆయా నివాస ప్రాంతాలలోని మురుగు కాలువల్లో పూడికతీత పనులను కూడా వేగవంతంగా జరిపిస్తున్నామని కమిషనర్ తెలిపారు. వర్షాలు కురిసినప్పుడు వర్షపు జలాలతో చెత్తాచెదారం మురుగు కాలువల్లోకి చేరి, పూడిక వల్ల ముందుకు వెళ్లే అవకాశం లేక నగరంలోని పలు ప్రాంతాలు, ప్రధాన రహదారులు అపరిశుభ్రంగా మారే అవకాశం ఉన్నందున ప్రణాళికాబద్ధంగా డీసిల్టింగ్ పనులు చేయిస్తున్నామని అన్నారు. అవకాశం ఉన్న చోట జేసీబీల ద్వారా, మిగితా చోట్ల పారిశుద్ధ్య కార్మికులతో పూడికతీత పనులు జరిపిస్తున్నామని తెలిపారు. ఐదు జోన్ల పరిధిలో దాదాపు 23 కిలోమీటర్ల పొడవుతో కూడిన స్ట్రామ్ వాటర్ డ్రైనేజీలు ఉండగా, రూ. 68.96 లక్షల రూపాయల అంచనా వ్యయంతో డీసిల్టింగ్ పనులు కొనసాగుతున్నాయని, ఇప్పటికే 17.22 కిలోమీటర్ల పొడవుతో కూడిన డ్రైనేజీల డీసిల్టింగ్ పూర్తయ్యిందని వివరించారు. మిగితా డీసిల్టింగ్ పనులను కూడా వారం పది రోజుల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకున్నామని అన్నారు.

## జర్పలా అంకికీ నీవాళ్ళు అర్పించిన సర్పంచ్ హీరాలాల్




ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 21 : మండలంలోని భాగ్యనగర్ తండా గ్రామ పంచాయతీ లోని 5 వ వార్డ్ కు చెందిన జర్పలా అంకి (70) వృద్యాప్య కారణాలవల్ల ఆదివారం నాడు మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ బానోత్ హీరాలాల్ అంకి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలతో ఘనంగా నీవాళ్ళు అర్పించి, కుటుంబ సభ్యులకు ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలిపినాడు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ భిక్కులాల్ , వార్డ్ సభ్యులు సంధ్య , సందీప్ , సోమ్లా , గిరి ప్రసాద్ , లాలు , అంకి కుమారులు వీరన్న , నగేష్ , తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి బిడ్డ చదువుకు అండగా నిలబడ్డ కానా సంస్థ.




లోకల్ గైడ్ . నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.సల్లూరి ప్రియమణి పదవ తరగతిలో 570/600 మార్కులు సాధించి కూడా పై చదువులకు ఆర్థిక స్తోమత లేకపోవడంతో , తన ఇంటర్ చదువు ప్రశ్నార్థకంగా ఉన్న సమయంలో ప్రభుత్వ టీచర్ దత్తు(డ్రిప్, కౌన్సిలర్ ) , బోటనీ లెక్చరర్ వీరబాబు కానా సంస్థ గురించి తెలుసుకొని సల్లూరి ప్రియమణి తండ్రి సత్తయ్య గౌడ్ విషయాన్ని కానా స్థానిక ప్రతినిధి గణేష్ నాతి దృష్టికి తీసుకురాగా , వెంటనే అమెరికాలో ఉన్న కానా సంస్థ వారు, 80 వేల రూపాయలు ఫీజు స్థానిక ప్రతినిధులు నాతి గణేష్,బాల్నే రామచంద్రుడు ద్వారాకట్టించి , విద్యార్థిని మొదటి సంవత్సరానికి చేయూతనిచ్చారు , విద్యార్థిని ప్రియమణి కూడా తనచదువును కొనసాగించి, మంచి ప్రతిభ కనబర్చి, ఉత్తీర్ణత సాధించి ఆదర్శంగా ఉంటానని బృందం సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కానా వారు, దత్తు , అల్ఫోర్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ కేషవ్ ,సాయి క్రిష్ణ, వీరబాబు పాల్గొని, విద్యార్థిని మోటివేట్ చేయడం జరిగినది.ఎలాంటి సంబందం లేకున్న మానవత దృక్పధంతో ప్రియమణి చదువులకు ఆర్థిక సహాకారం చేసిన కానా సంస్థవారికి అల్ఫోర్స్ ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలియజేశారు

## నల్లగొండ పాతబస్తీ గౌడ సంఘం నూతన కమిటీ ఘనంగా ప్రమాణ స్వీకారోత్సవం.



లోకల్ గైడ్ . నల్లగొండ జిల్లా ప్రతినిధి.నల్లగొండ పట్టణంలోని పాతబస్తీ గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం , నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్ల సన్మాన కార్యక్రమం గౌడ సంఘ భవనం వద్ద ఘనంగా నిర్వహించబడింది.గౌడ పెద్దలు బైరగోని రాజయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రతి వార్డులో గౌడ సంఘ కమిటీలను ఏర్పాటు చేసి గౌడ ఐక్యతను మరింత బలోపేతం చేయాలని, సామాజిక సేవా కార్యక్రమాల్లో అందరూ ముందుండాలని పిలుపునిచ్చారు.గౌడ పెద్దలు తండు సైదులు గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ప్రధాన కూడలిలో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు .ఈ సందర్భంగా దివంగత కందుల యాదగిరి గౌడ్ స్మారకార్థం వారి సతీమణి శ్రీమతి కందుల నిర్మలమ్మ గౌడ్, కుమారులు బాలరాజు గౌడ్, రమణ గౌడ్‌లు గౌడ సంఘ భవన నిర్మాణానికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ కార్పొరేటర్లు రేగట్టే అండాలు లింగస్వామి గౌడ్, గోపగోని స్వాతి రాజశేఖర్ గౌడ్, పాలకూరి సుమలత సంతోష్ గౌడ్‌లతో పాటు స్థానిక కార్పొరేటర్ గుండబోయిన పుష్పలత వెంకన్న యాదవ్ , అక్కనపల్లి రేవతి, బలరాం , మామిడి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ పెద్దలు పుల్లెంల యాదగిరి గౌడ్ సురిగి వెంకన్న గౌడ్ హాజరై నూతన కమిటీకి అభినందనలు తెలిపారు.నూతన కమిటీలో అధ్యక్షుడిగా పెద్దగోని సురేష్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా బోయపల్లి వెంకటేశ్వర్లు గౌడ్‌తో పాటు పుల్లెంల రాము గౌడ్, చెన్నగోని లింగస్వామి గౌడ్, బోయపల్లి మధు గౌడ్, కొమ్మగోని సతీష్ గౌడ్, ఐతగోని రమేష్ గౌడ్, వాయుల నాగరాజు గౌడ్, అనంతల యాదగిరి గౌడ్, ఐతగోని గణేష్ గౌడ్ తదితరులు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో యువకులు, గౌడ సంఘ సభ్యులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన నీట్-2026 పరీక్ష: కలెక్టర్ కె. హైమావతి

939 మందికి గాను 812 మంది హాజరు -

- రెండు కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు



లోకల్ గైడ్ సిద్దిపేట, జూన్ 21: జిల్లాలో నీట్-2026 ప్రవేశ పరీక్ష ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.15 గంటల వరకు పరీక్ష నిర్వహించారు.మొత్తం 939 మంది అభ్యర్థులకు గాను 812 మంది పరీక్షకు హాజరుకాగా, 127 మంది గైర్హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ స్వయంగా పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్ష నిర్వహణను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు చేసి, నిబంధనల ప్రకారం నీట్ పరీక్షను విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. రెండు పరీక్షా కేంద్రాల్లో నోడల్ అధికారులు, సీఆర్పీఎఫ్ బలగాలు మరియు పోలీసు భద్రతను పకడ్బందీగా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పరీక్షలు ప్రశాంతంగా ముగియడంతో పరీక్ష నిర్వహణలో పాల్గొన్న అన్ని శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ అభినందించారు.జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం, సిద్దిపేట జిల్లా.

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

సోమవారం -22- జూన్ - 2026

## వెయ్యి మందితో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

యోగను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలి : ఎంపీ రఘునందన్ రావు

ప్రతిరోజూ యోగా చేస్తే ఆరోగ్యవంతమైన జీవితం సాధ్యం : కలెక్టర్ కె. హైమావతి



లోకల్ గైడ్ సిద్దిపేట, జూన్ 21:ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి నేతృత్వంలో ఆదివారం ఉదయం సిద్దిపేట క్రికెట్ గ్రౌండ్‌లో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, ఎన్‌సీసీ క్యాడెట్లు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కలకత్తాలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో చేసిన ప్రసంగాన్ని పెద్ద స్క్రీన్‌పై ప్రదర్శించారు.తదుపరి యోగ గురువుల ఆధ్వర్యంలో వెయ్యి మందికి పైగా ప్రజలతో గంటసేపు వివిధ యోగాసనాలను చేయించారు.ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ శరీరాన్ని ప్రేమిస్తూ ఆరోగ్యంగా, నిత్య యవ్వనంగా ఉండాలంటే ప్రతిరోజూ యోగ చేయాలని సూచించారు. పని ఒత్తిడి ఎంత ఉన్నా ఉదయం త్వరగా లేచి యోగాభ్యాసం చేయాలని, చిన్నారులను సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉంచి యోగకు అలవాటు చేయాలని అన్నారు. యోగతో పాటు సాత్వికాహారం తీసుకోవడం ఆరోగ్యకరమైన జీవితానికి దోహదపడుతుందని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ కె. హైమావతి మాట్లాడుతూ యోగ భారతదేశ ఋషులు ప్రపంచానికి అందించిన ప్రాచీన ఆరోగ్య సంపద అని అన్నారు. యోగ ప్రభావం మనసు, శరీరం, ఆత్మలను ఉత్తేజపరుస్తుందని తెలిపారు. ప్రతిరోజూ ఒక గంట యోగ చేస్తున్నానని, ప్రతి ఒక్కరూ యోగను దినచర్యలో భాగం చేసుకుని ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యోగా నోడల్ అధికారి డాక్టర్ ఉమాదేవి, సిద్దిపేట ఆర్డీవో సదానందం తదితరులు పాల్గొన్నారు.

## అసలు సిసలైన
## ఆదర్శ కార్మిక నాయకురాలు ఎండి. మహబూబి

కామేపల్లి సీఐటీయూ ప్రాజెక్టు అధ్యక్షురాలు సోమందుల నాగమణి , కార్యదర్శి దుగ్గి పాపారాణి



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 21 : అంగన్వాడీల హక్కులకై వారి సమస్యల పరిష్కారానికి పోరాడిన అసలు సిసలైన ఆదర్శ నాయకురాలు ఎండి మహబూబి అని అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ ) కామేపల్లి ప్రాజెక్టు కార్యదర్శి దుగ్గి పాపారాణి కొనియాడారు. డ్యూటీలో ఉండి ప్రమాదంలో మరణించిన ఎండి మహబూబి మొదటి వర్ధంతి సభ కామేపల్లి ప్రాజెక్టు అధ్యక్షురాలు సోమందుల నాగమణి అధ్యక్షతన జరగగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ వ్యవస్థ పేదల ఆరోగ్యానికి చదువుకు ఉపయోగపడుతుంటే అందుకు టీచర్స్ హెల్పర్స్ తమ శక్తిని ధారపోస్తుంటే వారికి కావలసిన కనీస సౌకర్యాలు ప్రభుత్వాలు కల్పించకపోయినప్పటికీ అనేక కష్టనష్టాలకు ఓర్చి పనిచేస్తూ కార్మిక చట్టాల ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనే సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని వంటి సమస్యలపై పోరాటాల్లో భాగంగా కారేపల్లి మండలంలో కామేపల్లి ప్రాజెక్టులో అనేక పోరాటాల్లో ముందు పెట్టిన నిలిచారని ఆమె బాటలో నడవడమే ఆమెకు ఇచ్చే నివాళి అని పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ వ్యవస్థను అందులో పని చేస్తున్న ఆడపడుచులను కనీస హక్కులు లేకుండా కనీస వేతనం, రిటైర్మెంట్ బెనిఫిట్స్, అధికారుల,రాజకీయ నాయకుల వేధింపులు, కార్మిక చట్టాల రద్దుతో భవిష్యత్తులోనూ కార్మికుల భవిష్యత్తు అంధకారంలో పడనుందని దానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సింగరేణి మండల కన్వీనర్ కే. నరేంద్ర , రైతు సంఘం మండల కార్యదర్శి వజ్జ రామారావు , ఎండీ.ఇస్మాయిల్ , అంగన్వాడి నాయకులు రాణి , ఆదిలక్ష్మి, ప్రేమలత , యనమనగండ్ల శీను , షేక్.శిలారు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టల్‌ను
## సందర్శించిన జాతీయ మానవ హక్కుల కమిటీ బృందం

శుభ్రత, భోజన నాణ్యతపై సూచనలు -- విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశం



లోకల్ గైడ్ సిద్దిపేట, జూన్ 21:స్థానిక సిద్దిపేట ఇంటిగ్రేటెడ్ బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టల్‌ను సిద్దిపేట జిల్లా జాతీయ మానవ హక్కుల కమిటీ బృందం ఆదివారం సందర్శించింది. ఈ సందర్భంగా హాస్టల్‌లో విద్యార్థులకు అందిస్తున్న భోజనం, వసతి సౌకర్యాలు, శుభ్రత తదితర అంశాలను పరిశీలించారు.తనిఖీల సందర్భంగా కొన్ని అవకతవకలతో పాటు శుభ్రత విషయంలో నిర్లక్ష్యం ఉన్నట్లు బృందం గుర్తించింది. ఇలాంటి లోపాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని హాస్టల్ వార్డెన్ మల్లేశంకు సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంతో పాటు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ ఈసీ సభ్యుడు సంపత్, సిద్దిపేట జిల్లా ఎన్‌హెచ్‌ఆర్‌సీ అధ్యక్షుడు నెమలి సుభాష్, గౌరవ సలహాదారు బోయ రాములు, ఉపాధ్యక్షుడు ప్రభు రాజ్, జనరల్ సెక్రటరీ కార్తీక్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ సునీత, ఉపాధ్యక్షుడు రాంగోపాల్, బాలు కరాటే, జనరల్ సెక్రటరీ వెంకటలక్ష్మి, జాయింట్ జనరల్ సెక్రటరీ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట పోలీస్ కమిషనరేట్‌లో
## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

ఆర్ట్ ఆఫ్ లివింగ్ నిపుణుల ఆధ్వర్యంలో యోగాసనాలు, ప్రాణాయామం- పోలీస్ సిబ్బందికి యోగా ఉత్తమ ఔషధం : సీపీ రష్మి పెరుమాళ్



లోకల్ గైడ్ సిద్దిపేట, జూన్ 21:అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రత్యేక యోగా శిక్షణా కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా పాల్గొని పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి స్వయంగా యోగాసనాలు వేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నిరంతరం ఒత్తిడితో కూడిన విధులను నిర్వహించే పోలీస్ సిబ్బందికి యోగా ఒక అద్భుతమైన ఔషధమని పేర్కొన్నారు. ప్రతిరోజూ యోగా సాధన చేయడం వల్ల శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని తెలిపారు."ఆరోగ్యకరమైన పోలీస్ బలగమే సురక్షితమైన సమాజానికి పునాది" అని సీపీ రష్మి పెరుమాళ్ అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని, అందుకోసం యోగాను నిత్యజీవితంలో భాగంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు.ఈ ప్రత్యేక యోగా కార్యక్రమంలో అదనపు డీసీపీ (ఏఆర్) సుభాష్ చంద్రబోస్, గజ్వేల్ ఏసీపీ నర్సింలు, పోలీస్ అధికారులు, మహిళా పోలీసులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ నిపుణుల పర్యవేక్షణలో వివిధ యోగాసనాలు, ప్రాణాయామ సాధనలు నిర్వహించారు.

## యోగతో సంపూర్ణ ఆరోగ్యం.
## - ఉల్లాస జీవనానికి యోగా చక్కటి మార్గం.

- వివేకానంద పాఠశాల ప్రిన్సిపాల్ జయంతి.

- స్వామి వివేకానంద పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం.



లోకల్ గైడ్/తాండూర్: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని స్వామి వివేకానంద పాఠశాల ప్రిన్సిపాల్ జయంతి పేర్కొన్నారు.అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్వామి వివేకానంద పాఠశాలలో ఆదివారం విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ యోగాసనాలను ప్రదర్శిస్తూ యోగ ప్రాముఖ్యతను వివరించారు.పాఠశాల కరస్పాండెంట్ కె. కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ... యోగ చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు మెదడు చురుకుగా పనిచేస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ రోజూ యోగ సాధన చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన, ఉల్లాసభరితమైన జీవనాన్ని గడపవచ్చన్నారు.ప్రిన్సిపాల్ పి. జయంతి మాట్లాడుతూ... విద్యార్థుల మానసిక వికాసానికి, ఏకాగ్రత పెంపొందించుకోవడానికి యోగాసనాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రతిరోజూ యోగను తమ దినచర్యలో భాగంగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ
## సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ 15వ వర్ధంతి.



లోకల్ గైడ్ . నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.తెలంగాణ సిద్ధాంత కర్త, ఆచార్య జయశంకర్ 15 వ వర్ధంతి సందర్భంగా నల్లగొండ మున్సిపల్ ఆఫీస్ ప్రక్కన గల వారి విగ్రహానికి నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి , బిఆర్ఎస్ ముఖ్య నేతలు పూల మాలలు సమర్పించి, ఘనంగా నివాళులు అర్పించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రసిద్ధికొరకు, జయశంకర్ సిద్ధాంతాలు వ్యూహాలు.. ఎంతో ఉపయోగ పడ్డాయని.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును, కెసిఆర్ పాలను వారు చూసుంటే, ఎంతో సంతోషించే వారని,నేడు కాంగ్రెస్ ప్రభుత్వం జయశంకర్ , ఆశయాలను తుంగలో తొక్కి రాష్ట్ర అభివృద్ధి ని నిర్లక్ష్యం చేస్తున్నారని, తెలంగాణ ప్రజలకు ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి మోసం చేసిందని అన్నారు. జయశంకర్ ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ కోరారు. ఏ ఎం సి మాజీ చైర్మన్ చీరా పంకజ్ యాదవ్, జేఏసీ జి వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ ఆర్వో మాలే శరణ్యా రెడ్డి, అభిమన్యు శ్రీనివాస్,సింగం రామ్మోహన్, నగర పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, కనగల్, నల్లగొండ మండల పార్టీ అధ్యక్షులు అయితగోని యాదయ్య,దేప వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ లు మారగోని భవాని గణేష్,పేర్ల మల్లీశ్వరి అశోక్,కుందూరు దీపిక ప్రవీణ్ రెడ్డి,బాణావత్ దీప్లా,గోపగోని స్వాతి రాజశేఖర్, రావుల శ్రీనివాస రెడ్డి,యుగంధర్ రెడ్డి జమాల్ ఖాద్రి,దండంపల్లి సత్తయ్య,కన్నారావు, సింగం లక్ష్మి,పల్లె రంజిత్,బడుపుల శంకర్,గుండెబోయిన జంగయ్య,తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన సీపీ



హనుమకొండ జిల్లా ప్రతినిధి, జూన్21(లోకల్ గైడ్ న్యూస్):నీట్ పరీక్ష నిర్వహిస్తున్న ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల పరీక్ష కేంద్రాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రం వద్ద పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లను సీపీ పరిశీలించడంతో పాటు, పరీక్షకు హాజరైన అభ్యర్థుల వివరాలను సీపీ స్థానిక హన్మకొండ ఏసీపీ నర్సింహరావు అడిగి తెలుసుకోవడంతో పాటు, పరీక్ష అనంతరం పరీక్ష పత్రాలను తరలించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సీపీ పలు సూచనలు చేశారు.

## పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం...



లోకల్ గైడ్' ఖమ్మంనీట్-యూజీ 2026 పరీక్ష కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమిషనర్వైద్య, విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం ఖమ్మం పోలీస్ కమిషనరేట్ లో నిర్వహించే నీట్-యూజీ 2026 పరీక్షల నేపథ్యంలో ఆయా పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పటిష్ట పోలీస్ బందోబస్త్, భద్రతను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించి, పరిశీలించారు. ఆదివారం మధ్యాహ్నం 12గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు పరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో బీఎన్ఎస్ఎస్ (దీచీూా) సెక్షన్ 163 అంక్షాలు అమలులో ఉంటుందన్నారు.శాంతి నగర్ కాలేజ్ సందర్శించిన పోలీస్ కమిషనర్ టౌన్ ఏసీపీ రమణమూర్తి కి పలు సూచనలు చేశారు.

## జిల్లాలో ప్రశాంతంగా నీట్ పరీక్షల నిర్వహణ
## కలెక్టర్ చాహత్ బాజ్ పాయి....వెల్లడి



హనుమకొండ టౌన్ శ్రీనివాస్,జూన్21(లోకల్ గైడ్ న్యూస్): హనుమకొండ జిల్లాలో ఆదివారం నిర్వహించిన నీట్ (చీజుజు) పరీక్ష ప్రశాంతంగా, ఎలాంటి అంతరాయం లేకుండా విజయవంతంగా జరిగిందని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తెలిపారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం 12 పరీక్షా కేంద్రాల్లో పరీక్ష నిర్వహించగా, 4,196 మంది అభ్యర్థులకుగాను 3764 మంది హాజరయ్యారు.432 మంది అభ్యర్థులు గైర్హాజరైనట్లు కలెక్టర్ వెల్లడించారు.కాగా హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన నీట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. పరీక్ష కేంద్రానికి ఎంతమంది అభ్యర్థులకు గాను ఎంతమంది హాజరయ్యారని అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రంలో ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించి అధికారులతో కలెక్టర్ మాట్లాడారు.పరీక్షల నిర్వహణకు సంబంధించి పకడ్బందీగా ఏర్పాట్లను ముందస్తుగా చేపట్టి, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఎలాంటి లోటుపాట్లు లేకుండా సాఫీగా పూర్తి కావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.ఈ ప్రక్రియ విజయవంతానికి కృషి చేసిన అధికారులు, పోలీస్ సిబ్బంది, సంబంధిత శాఖల సిబ్బందిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం
## సర్పంచ్ రాజు నాయక్ చౌహాన్

యోగ సాధన వల్ల శారీరక మానసిక శక్తి మెరుగుపడుతుంది.

బూరుగడ్డ తండా ప్రాథమిక పాఠశాలలో

ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



( లోకల్ గైడ్ షాద్ నగర్ ) ఫరూక్నగర్ మండలం కడియాల కుంట తండా గ్రామ పంచాయతీ పరిధిలోని బూరుగడ్డ తండా ప్రాథమిక పాఠశాలలో ఆదివారం అంతర్జాతీయ యోగా దేను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పతంజలి ఆధ్వర్యంలో యోగ డే ను నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ రాజు నాయక్ చౌహాన్ పాల్గొని విద్యార్థులతోపాటు యోగా ఆసనాలు వేయడం జరిగింది. అనంతరం రాజు నాయక్ మాట్లాడుతూ.. యోగా ప్రతిరోజు సాధనం చేయడం వల్ల శారీరక మరియు మానసిక శక్తి మెరుగుపడుతుందని ప్రతి ఒక్కరూ తమ నిత్యజీవితంలో యోగా ఆసనాలు అలవాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజు నాయక్ తో పాటు వార్డు సభ్యులు చాట్ పాట రవీందర్ నాయక్, మరియు పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు లింగం విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల పరిరక్షణకు
# అన్ని పార్టీలతో కమిటీ ఏర్పాటు చేయాలి..

వైఎస్ఆర్ నగర్ భూములపై నిరాధార ఆరోపణలు మానుకోవాలి..

వరంగల్ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది...

మామునూరు విమానాశ్రయంపై గత ప్రభుత్వాల నిర్లక్ష్యం..

అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటాం..

ఉద్యమకారులను విస్మరించిన కేసీఆర్, బీజేపీ నాయకులు...

మీడియా సమావేశంలో ఎమ్మెల్యే నాయిని..




హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్21(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ, ప్రతిపక్ష పార్టీలు ప్రజలకు పూర్తి నిజాలు చెప్పకుండా రాజకీయ విమర్శలకే పరిమితమవుతున్నాయని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి విమర్శించారు. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ఉద్యమకారులను మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బీజేపీ నాయకులు పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. అక్రమ సంపాదనతో కూడబెట్టిన డబ్బుతో ప్రజలకు తాత్కాలిక ప్రయోజనాల పేరుతో వస్తువులు పంపిణీ చేయడం సిగ్గుచేటని, అలాంటి కార్యక్రమాలకు మాజీ మంత్రి హరీష్ రావు హాజరుకావడం బాధాకరమన్నారు.గతంలో కాంగ్రెస్ నాయకులపై దాడులు చేసిన వ్యక్తులే నేడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డూరమన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన కార్యక్రమాలను రాజకీయ వేదికలుగా మార్చి ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరైంది కాదని పేర్కొన్నారు.వరంగల్ నగర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. మాడ వీధుల అభివృద్ధికి రూ.11 కోట్ల నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ప్రత్యేకంగా చర్చించి జూన్ 12న రూ.19 కోట్ల నిధులు మంజూరు చేయించామని, వాటిని గత ప్రభుత్వ విజయాలుగా ప్రచారం చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనన్నారు.వరంగల్ నగరంలోని ప్రభుత్వ భూముల పరిరక్షణకు అన్ని రాజకీయ పార్టీలు, సీపీఐ, సీపీఎం, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాల ప్రతినిధులతో కలిసి సంయుక్త కమిటీ ఏర్పాటు చేయాలని ఆయన ప్రతిపాదించారు. నగరంలో ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించి హైడ్రా తరహాలో తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.వైఎస్ఆర్ నగర్ భూముల అంశంపై బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఆ భూమి ప్రభుత్వ భూమిగా తేలితే ప్రజా రవాణా, పరిపాలనా అవసరాల కోసం వినియోగించాలని సూచించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని ప్రభుత్వ స్థలాల్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను గుర్తించి వెంటనే స్వాధీనం చేసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు లేఖ రాసినట్లు తెలిపారు.వరంగల్ నగరానికి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ కోసం నిధులు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. మామునూరు విమానాశ్రయం అభివృద్ధి విషయంలో గత ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించాయని ఆరోపించారు. దేశవ్యాప్తంగా కొత్త విమానాశ్రయాలకు అనుమతులు వచ్చిన సమయంలో మామునూరు విమానాశ్రయం కోసం భూసేకరణ పూర్తిచేసినా నిధులు ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు.ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకంగా అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఇళ్లను లబ్ధిదారులకు అందించడంలో నిర్లక్ష్యం జరిగిందన్నారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు ఇటీవల ఇళ్ల పట్టాలు అందించినట్లు పేర్కొన్నారు.తెలంగాణ నుంచి భారీగా పన్నులు వసూలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి తగిన నిధులు కేటాయించడం లేదని విమర్శించారు. మతపరమైన భావోద్వేగాలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్న బీజేపీ నాయకులు తెలంగాణకు చేసిన అభివృద్ధి పనులను వివరించాలని సవాల్ విసిరారు.ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని ఎప్పటికీ దుర్వినియోగం చేయనని, ప్రజల అభ్యున్నతి, అభివృద్ధే తన లక్ష్యమని నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. పనిచేసే నాయకులను ప్రజలు ఆదరిస్తారని, అభివృద్ధి చేయలేకపోతే ప్రజలే పక్కన పెడతారని అన్నారు. తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సేవలను కాంగ్రెస్ ప్రభుత్వం గౌరవిస్తోందని, మహనీయుల సేవలను స్మరించుకుంటూ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.

# ఆరోగ్యవంతమైన జీవనం కోసం నిత్యం యోగా సాధన చేయాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్




హనుమకొండ టౌన్ శ్రీనివాస్,జూన్21(లోకల్ గైడ్ న్యూస్):ప్రతి మనిషి ఆరోగ్యవంతమైన జీవనం కోనసాగించాలంటే నిత్యం యోగా సాధన చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. అంతర్జాతీయ



యోగా దినోత్సవాన్ని వరంగల్ కమిషనరేట్‌లోని పరేడ్ మైదానం లో ఘనంగా నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గోన్న ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గోని యోగా, ధ్యాన సాధన చేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నిత్యం విధి నిర్వహణలో భాగంగా ఎన్నో ఒత్తిళ్ళకు గురైయ్యే పోలీసులకు యోగా సాధన ఓ దివ్య ఔషదమని, ప్రతి రోజు ఒక గంట సమయాన్ని యోగాకు కేటాయించాడం ద్వారా శారీరక దృడత్వంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభ్యమవుతుందని ప్రపంచానికి యోగాను పరిచయం చేసినందుకు భారతీయులుగా మనందరం గర్వపడాల్సి వుంటుందని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత, అదనపు డిసిపిలు సురేష్‌కుమార్, శ్రీనివాస్ యోగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్ ప్రతినిధి శోభ, ధ్యాన శిక్షకురాలు మాధవితో పాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఆర్.ఎస్.ఐ,ఎస్.ఐలతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

## ప్రజల ప్రయోజనాలే లక్ష్యంగా ముందుకు..
## ఇందిరా మహిళా శక్తి చీరలు
## మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక: ఎమ్మెల్యే నాగరాజు...

56డివిజన్ అధ్యక్షులు కొంక హరిబాబు...వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్21(లోకల్ గైడ్ న్యూస్):వర్ధన్నపేట నియోజకవర్గంలోని ప్రజల ప్రయోజనాలే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు వర్ధన్నపేటశాసనసభ్యులు,కేఆర్ నాగరాజు అన్నారు. ఆదివారం 56వ డివిజన్ రాయి కాలనీలోని నూతన రోడ్లు,నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...56వ డివిజన్ పరిధిలోని ప్రజలు, శుభకార్యాలకు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కమ్యూనిటీ హాల్ అందుబాటులోకి రావడంతో ఇక్కడి ప్రజలు ఖర్చులను తగ్గించుకునే విధంగా శుభాకార్యాలకు హాలును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డివిజన్ లో ఉన్న ఇతర అభివృద్ధి కార్యక్రమాలు త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు.ఈ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులు దేశంలో ఏ రాష్ట్రంలో జరగడం లేదని అన్నారు.గత పాలకులు చేసిన నిర్లక్ష్యానికి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి పనులు వేగవంతం చేస్తున్నామన్నారు.ప్రకృతికి దీటుగా కాలనీకి చక్కదిద్దుకున్న కాలనీ కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే అభినందించారు.అనంతరం డివిజన్ లోని జవహర్ నగర్ కమ్యూనిటీ హాల్ లో మహిళా సంఘాల సభ్యులకు ఇందిరా మహిళ శక్తి చీరలు పంపిణీ చేశారు.ప్రతి ప్రభుత్వ పథకం అమలులో మహిళలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు.రాష్ట్రంలో రాబోయే ఐదేళ్లలో దాదాపు కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చడమే ఈ పథకం యొక్క ముఖ్య లక్ష్యమని అన్నారు.మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా,వారిని ఆర్థికంగా బలోపేతం చేసే లక్ష్యంతో ఈ పథకం ప్రారంభించబడిందన్నారు.వారి ఆర్థిక ప్రగతితో రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలనే ఉద్దేశ్యంతో పథకాలకు రూపకల్పన చేస్తున్నారన్నారు.అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కొంక హరిబాబు,ఎనుమాముల మార్కెట్ డైరెక్టర్ కందుకూరి పూర్ణచందర్,డివిజన్ మహిళ అధ్యక్షురాలు అనిత,సీనియర్ నాయకులు మర్రి ప్రభాకర్, భూక్యా శంకర్, కేఆర్ కృష్ణమూర్తి,మణింద్రనాద్,విజయ్ నాయక్,డివిజన్ ముఖ్య నాయకులు,కార్యకర్తలు,మహిళ సంఘాల సభ్యులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## : పొన్నెకల్లు బి ఆర్ ఎస్ పార్టీ కి భారీ షాక్.




. లోకల్ గైడ్' ఖమ్మం' పొన్నెకల్లు బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ కార్యదర్శి మరియు నాలుగో వార్డ్ మెంబర్ అయినా కత్రం వెంకన్న గౌరవ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి తుమ్మూరు దయాకర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది ఈ సందర్భంగా కత్రా వెంకన్న మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిని ఆకాంక్షించి మాత్రమే నేను కాంగ్రెస్ పార్టీలో చేరాను ఈ గ్రామంలో ఉన్న పేద ప్రజలకు న్యాయం జరగాలని పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని శ్రీనివాస్ రెడ్డి



పొన్నెకల్లులో ఇంటిగ్రేటెడ్ స్కూలు సాంక్షన్ చేయడం జరిగింది ఇది నన్ను ఎంతో ఆకర్షించింది పేదవాడికి చదివే ఆస్తి అలాంటి ఉన్నతమైన చదువు ఉచితంగా అందించే పాఠశాల మా ఊర్లో నిర్మించడం చూసి నేను పార్టీలో చేరాను అదేవిధంగా మా గ్రామంలో జరుగుతున్న పాలు అభివృద్ధి కార్యక్రమలు చూసి శ్రీనివాస్ రెడ్డి నా వంతుగా మద్దతు తెలియజేద్దామని నేను ఈరోజు శ్రీనివాస్ రెడ్డి వెంట నడవాలని నిర్ణయించుకున్న స్థానికంగా కాంగ్రెస్ పార్టీ గెలవకపోయిన గ్రామ అభివృద్ధిలో కించెత్తు కూడా పక్షపాతం చూపించకుండా శ్రీనివాస్ రెడ్డి చేస్తున్న గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు కూడా నన్ను ఆకర్షించాయి అన్ని తెలియజేస్తున్న ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోట వీరభద్రం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోటి వెంకటరమణ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగూర రవి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వరగని శ్రీనివాసరావు ,పెద్దపొంగు ఉపేందర్ ,తేలపూడి శ్రీనివాస్ రావు కోట వెంకటేశ్వర్లు , వరగాని నాగేశ్వరావుమోర్ నాగేశ్వరావు దుబాని రాము , మోర్ రమేష్ ముప్పారపు నవీన్ గారు తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి రద్దు.. జూన్ 22న కలెక్టరేట్‌కు రావద్దని కలెక్టర్ హైమావతి సూచన



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణపై ప్రత్యేక సమీక్ష నేపథ్యంలో నిర్ణయం

లోకల్ గైడ్ సిద్దిపేట, జూన్ 21: ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంపై పర్యవేక్షణకు జిల్లాకు ప్రత్యేక అధికారిగా నియమించబడిన సీనియర్ ఐఏఎస్ అధికారి అహ్మద్ నదీమ్ సోమవారం (జూన్ 22) ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు.ఈ నేపథ్యంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈనెల 22వ తేదీన తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ కే. హైమావతి ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలు ఈ విషయాన్ని గమనించి సోమవారం రోజున ప్రజావాణి కార్యక్రమం కోసం కలెక్టరేట్‌కు రావద్దని కలెక్టర్ సూచించారు. అనంతరం ప్రజావాణి కార్యక్రమం యథావిధిగా కొనసాగుతుందని తెలిపారు.ఈ ప్రకటనను జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం, సిద్దిపేట జిల్లా విడుదల చేసింది.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు...



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్21(లోకల్ గైడ్ న్యూస్):భీమారం 55వ డివిజన్లోని కాకతీయనగర్ లో 90 లక్షలతో రోడ్డు పనులకు, చాణక్యపురి కాలనీలో 19.80 లక్షల నూతన రోడ్డు పనులకు వర్ధన్నపేట శాసనసభ్యులు, కేఆర్ నాగరాజు ఆదివారం శంకుస్థాపన చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో ఉన్న ప్రతి ఇంటికి ఏదో విధంగా సంక్షేమ పథకాలు ప్రజలకు పారదర్శకంగా అందుతున్నాయని అన్నారు.డివిజన్ ను మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని అన్నారు. అనంతరం భీమారం గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి చీరాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మహిళా సంఘాల సభ్యులకు చీరలు పంపిణీ చేశారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం మహిళల ఆర్థిక, విద్యా, సామాజిక అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని, మహిళల అభ్యున్నతే రాష్ట్రాభివృద్ధికి పునాది అని అన్నారు.సీనియర్ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్, ఎర్రగట్టుగుట్ట దేవస్థం మాజీ చైర్మెన్ మర్కా రాజు, జిల్లా కార్యదర్శి రణధీర్,నాయకులు అరుణ్,ఆకుల కుమార్,నాయకు, కార్యకర్తలు, మహిళలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫాదర్స్ డే ను పురస్కరించుకొని కైరంకొండ దంపతుల సౌజన్యంతో నోటు బుక్స్ ల పంపిణి




హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్21(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ, ఫాదర్స్ డే ను పురస్కరించుకొని ఆదివారం రోజున గోల్డెన్ కిడ్స్ ఫౌండేషన్ అధినేత కైరంకొండ సరిత-గిరి వారి సౌజన్యశీతో గంగపుత్ర, నిరుపేద విద్యార్థు లకు ఉచిత నోట్ బుక్స్ పంపిణి చేశారు. వరంగల్ గంగ పుత్ర హౌజింగ్ సొసైటీ, అలంకార్ సెంటర్ సొసైటీ అధక్షులు డోలి రాజలింగం - కనకమ్మ దంపతులు నిరుపేద విద్యార్థులకు యూఎస్ఏ ఫౌండేషన్ అధినేత సరిత తరుపున దాదాపు 100 మంది నిరుపేద విద్యార్థులకు




అవసరమైన నోటు బుక్స్, ఇతర సామాగ్రిని అందజేశారు.ఈ సంధర్భముగా విద్యార్థులను ఉద్దేశించి రాజలింగం మాట్లాడుతు విద్యార్థులు చిన్నతనం నుండే క్రమశిక్షణ అలవర్చు కొని ఆసక్తితో విద్యను అభ్య సించాలని, భవిష్యత్ లొ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని విద్య యొక్క ఆ వశ్యకతను తెలియజేసినారు. అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు భోజన వసతి కల్పించారు.ఈ సమావేశంలో సొసైటి కార్య దర్శి పారిపెల్లి రాజేంద్ర కుమార్,సుచిత్ర, ఎలుగు వెంకటేశ్వర్లు, అంబటి రామ్ నారాయణ,సభ్యులు సరోజన, బయ్యా అనిల్ , పాక వెంకటేశ్వర్లు, మహేశ్, నరేశ్, అంపటి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళులు అర్పించిన పెన్షనర్స్ సంఘం



భద్రాచలం : లోకల్ గైడ్ :తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహోన్నత మేధావి, తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంత బలం అందించిన ప్రొఫెసర్ కె. జయశంకర్ వర్ధంతిని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి డివిజన్ అధ్యక్షుడు బందు వెంకటేశ్వరరావు, గౌరవ అధ్యక్షుడు చంద్ర సుబ్బయ్య చౌదరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యక్షులు ఎస్. రాజబాబు, బన్సీలాల్, టి. దాసు, చుక్కా రాంబాబు, డి. తిరుమలరావు తదితరులు పూలు చల్లి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం అధ్యక్షుడు బందు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన కృషి, ఉద్యమంలో ఆయన పోషించిన కీలక పాత్రను వివరించారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు ఆయన జీవితాంతం అండగా నిలిచారని కొనియాడారు.

# తెలంగాణ జాతిపిత జయశంకర్ సార్‌కు ఘన నివాళులు

తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి, ఐక్యతను భావితరాలకు అందించాలి: సింగోజు మురళీకృష్ణ ఆచార్యులు



లోకల్ గైడ్ సిద్దిపేట, జూన్ 21: తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ 15వ వర్ధంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలోని జయశంకర్ మినీ స్టేడియంలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు తెలంగాణ రాష్ట్ర బీసీ బహుజన సంక్షేమ సంఘం యువజన రాష్ట్ర అధ్యక్షులు సింగోజు మురళీకృష్ణ ఆచార్యులు, బహుజన సంఘం నాయకులు లింగాల బాబు.ఈ సందర్భంగా సింగోజు మురళీకృష్ణ ఆచార్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రజలు ప్రదర్శించిన ఐక్యతను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో దశాబ్దాల పాటు తెలంగాణ ప్రజలు ఆర్థిక, సామాజిక, రాజకీయ అసమానతలకు గురయ్యారని, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అనివార్యమనే భావనతో తొలి దశ నుంచి మలిదశ ఉద్యమం వరకు జయశంకర్ సార్ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించారని తెలిపారు.విద్యార్థి దశ నుంచి జీవితాంతం తెలంగాణ కోసం పోరాడిన జయశంకర్ సార్, రాష్ట్రం సిద్ధించబోతున్న తరుణంలోనే కన్నుమూసి తన లక్ష్య సాధన బాధ్యతను ప్రజలపై ఉంచారని పేర్కొన్నారు. రాష్ట్ర సాధనలో ఐక్యంగా పోరాడిన ప్రజలు ప్రత్యేక తెలంగాణలో ఐకమత్యాన్ని కోల్పోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ సమాజంలో సోదరభావాన్ని పెంపొందించి, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి, ఐక్యతను భావితరాలకు చాటిచెప్పాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.

## యూరియా గోస.. ఉప్పలవాయిలో రోడ్డెక్కిన రైతన్నలు!

-- యాప్ విధానం రద్దు చేయాలంటూ జాతీయ రహదారిపై రాస్తారోకో

-- గంటల తరబడి నిలిచిన వాహనాలు.. పోలీసుల జోక్యంతో సర్దుమణిగిన ఉద్రిక్తత



కామారెడ్డి (లోకల్ గైడ్) జూన్ 21వానకాలం సీజన్ మొదలైందో లేదో అప్పుడే అన్నదాతలకు 'యూరియా' కష్టాలు మొదలయ్యా యి. ఒకవైపు ఆకాశం వైపు చూస్తూ.. కష్టపడి సాగు చేసుకుంటున్న రైతులకు కొత్తగా తీసుకొచ్చి న ఆన్‌లైన్ యాప్ విధానం శాపంగా మారింది. తమకు స్మార్ట్‌ఫోన్లు వాడటం రాదని, సర్వర్లు పని చేయడం లేదని, తక్షణమే యాప్ విధానాన్ని రద్దు చేసి పాత పద్ధతిలోనే సొసైటీల ద్వారా యూరియా పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ కామారెడ్డి జిల్లా ఉప్పలవాయిలో రైతులు భారీ ఎత్తున రోడ్డెక్కారు. యాప్ తిప్పలు.. అన్నదాతల ఆక్రందనలు ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన మొబైల్ యాప్ బుకింగ్ విధానంపై రైతాంగం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. యాప్‌లో లాగిన్ అవ్వడమే గగనంగా మారిందని, ఒకవేళ ఓపెన్ అయినా క్షణాల్లో 'నో స్టాక్' (స్టాక్ అయిపోయింది) అని చూపిస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేశా రు. చదువుకోని వృద్ధ రైతులు, గిరిజన తండాల రైతులకు అసలు ఈ యాప్ ఎలా వాడాలో కూడా తెలియక దిక్కుతోచని స్థితిలో పడిపోయారు."మాకు స్మార్ట్ ఫోన్లు లేవు.. ఒకవేళ పక్కోళ్ల ఫోన్ తెచ్చుకున్నా అందులో యాప్ నడవడం లేదు. గంటల తరబడి లైన్లలో నిలబడినా లాభం లేకుం డా పోతోంది. పాత పద్ధతిలోనే మా పాస్‌బుక్కులు చూసి యూరియా బస్తాలు ఇవ్వాలి.యూరియా కొరత, యాప్ తిప్పలపై విసిగిపోయిన ఉప్పలవా యి, పరిసర గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో తర లివచ్చి జాతీయ రహదారిపై బైఠాయించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. దీంతో హైవేపై ఇరువైపులా కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. రోడ్డుపై బైఠాయించిన రైతులతో చర్చలు జరిపారు. ఉన్న తాధికారుల దృష్టికి తీసుకెళ్లి యూరియా కొరత లేకుండా చూస్తామని, సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు తమ నిరసనను విరమించారు. అనంతరం పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.తమ సమస్యను తక్షణమే పరిష్కరించి, ఈ యాప్ విధానాన్ని పూర్తిగా ఎత్తివేయకపోతే రాబోయే రోజుల్లో ఆందో ళనలను మరింత ఉధృతం చేస్తామని రైతన్నలు హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో, మాజీ సొసైటీ డైరెక్టర్ నారాయణరెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ ఆలపర్వారెడ్డి, రాజేందర్, లక్ష్మణ్, హనుమాన్లు, గంగారం,, లింగం, నర్సింలు,, అశోక్ రెడ్డి, రాములు, ప్రసన్న కుమార్, అజయ్, గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హబ్సీపూర్ గురుకుల పాఠశాల సందర్శించిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

విద్యార్థులకు నాణ్యమైన

విద్య, మెరుగైన వసతులు అందించాలని అధికారులకు సూచన



లోకల్ గైడ్ అక్బర్‌పేట-భూంపల్లి, జూన్ 21: రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య హబ్సీపూర్‌లోని మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలను ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో కొనసాగుతున్న కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను పరిశీలించి, వాటి పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థులకు అందుతున్న విద్య, వసతి, భోజనం, తాగునీరు, పరిశుభ్రత తదితర మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. విద్యార్థులు, సిబ్బందితో మాట్లాడి అన్ని వసతులు సక్రమంగా అందుతున్నాయా అనే విషయాన్ని తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ, విద్యార్థుల సంక్షేమం మరియు నాణ్యమైన విద్య అందించడంలో ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదని అధికారులకు సూచించారు. గురుకుల పాఠశాలల్లో ఉత్తమ విద్యతో పాటు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు."విద్యార్థుల భవిష్యత్తు బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం. గురుకులాల్లో నాణ్యమైన విద్యతో పాటు అన్ని వసతులు అందించేందుకు కృషి చేయాలి" అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాజు, భూంపల్లి సర్పంచ్ జన్నారెడ్డి, అక్బర్‌పేట-భూంపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మండల కుమార్, సీనియర్ నాయకులు రావు, మండల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్బంగా నియోజకవర్గ ప్రజలు తమ తమ జీవితాల్లో యోగ అలవాటు చేసుకోవాలని పిలుపు వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

జూన్ ఆదివారంఅంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగ అలవాటు, చేసుకోవాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డికోరారు.యోగాతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని తెలిపారు. యువత, మహిళలు, వృద్ధులు ప్రతిరోజూ కొంత సమయం యోగాకు కేటాయించాలని సూచించారు.భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప సంపద యోగా అని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లా మరియు నియోజకవర్గప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు

## బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం....

బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 12 అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి నళిని శ్రీ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యోగ గురువు ఆత్మకూరు. నాగేశ్వరరావు విద్యార్థిని విద్యార్థులకు యోగ వల్ల కలిగే ప్రయోజనాలు వివరించడం జరిగింది.ప్రాణాయామాలు ,ధ్యానం ఒత్తిడి నిర్వహణ కెరియర్ గార్డెన్స్ మరియు ఆరోగ్యకరమైన జీవన శైలి పై సమగ్ర అవగాహన కల్పించారు .నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు మానసిక ఒత్తిడిని అధిగమించి లక్ష్యాలను సాధించాలంటే యోగా, ప్రాణయామం మరియు ధ్యానం వంటి సాధనాలు ఎంతో అవసరం అని పేర్కొన్నారు. యోగ ద్వారా శారీరిక ఆరోగ్యం మాత్రమే కాకుండా, మానసిక ప్రశాంతత ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని వివరించారు.విద్యార్థులు తమ దినచర్యలో కనీసం 30 నిమిషాలు యోగ సాధనకు కేటాయించాలని సూచించారు. యోగాసనాలు , ప్రాణయామ సాధన జ్ఞాన విధానాలను ప్రత్యక్షంగా నేర్పించి విద్యార్థులతో సాధన చేయించారు విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని యోగ ప్రయోజనాలను తెలుసుకొని ప్రతిరోజు యోగాసనాలు చేస్తూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటామని సంకల్పించారు. యోగ గురువును కళాశాల సిబ్బంది సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చరిత్ర అధ్యాపకులు మరియు ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతొటి. తిరుపతిరావు , జొనాతన్ బాబు, రాజేంద్ర కుమార్, లక్ష్మీకాంతం, పద్మావతి, రామకృష్ణ ,రమేష్ ,రాజేంద్ర, ప్రియ కుమార్ రెడ్డి ,మురళీకృష్ణ ,శాంతి ప్రియ, యు డి సి మదర్ సాహెబ్, జశ్వంత్,

## ఆయుష్ ఆధ్వర్యంలో ఘనంగా 12వ యోగా దినోత్సవ వేడుకలు



నారాయణపేట జూన్ 21:12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించు కుని నారాయణపేట జిల్లా ఎస్ ఆర్ గార్డెన్స్ లో ఆయుష్ శాఖ, జిల్లా, పతంజలి యోగ సమితి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వైద్య సిబ్బంది, యోగా సాధకులు, విద్యార్థు లు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యోగా ఆసనాలు,ప్రాణాయామాలను ప్రదర్శించి వాటి వల్ల కలిగే శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ప్రయోజనాల గురించి వివరించారు.ప్రతిరోజూ యోగాభ్యాసం చేయడం ద్వారా ఆరోగ్యకర మైన జీవనశైలి అలవడు తుందని, జీవనశైలి వ్యాధు లను నివారించడంతో పాటు మానసిక ప్రశాంతతను పొందవచ్చని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పతంజలి యోగ సమితి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, పాల్గొన్న అధికారులు, సిబ్బంది ప్రజలకు ఆయుష్ శాఖ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## రైతులను మోసం చేసిన కాంగ్రెస్ కేసీఆర్, కే టిఆర్ ను విమర్శించే స్థాయి రేవంత్ కు లేదు.: మాజీ ఎమ్మెల్యే చిట్టెం



నారాయణపేట జూన్ 21:రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని రైతులకు న్యాయం జరిగే వరకు బి ఆర్ ఎస్ అండగా ఉంటుందని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు.ఆదివారం మక్తల్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం రైతుల నుంచి పంటలను పూర్తిగా కొనుగోలు చేయ మని చెబుతుందని, ఒక గింజ కూడా ఎక్కువగా కొనము అనే విధంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్నపూర్ణగా నిలిపిన రైతులను ఈరోజు కష్టాల్లోకి నెట్టే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2013లో 40 లక్షల ఎకరాల్లో సాగు జరిగితే, 2014 తర్వాత అది 2 కోట్ల 30 లక్షల ఎకరాలకు పెరిగిందని తెలిపారు. పంజాబ్‌ను తలదన్నే స్థాయిలో పంటలు పండించి ఫుడ్ బౌల్ ఆఫ్ ఇండియా గా పేరొందిన తెలంగాణ రైతాంగం, ప్రస్తుతం కరెంట్, ఎరువులు, నీటి కొరతతో ఇబ్బందులు పడుతోందని పేర్కొన్నారు. నారాయణపేట నియోజకవర్గంలో ప్రధానంగా వరి, మొక్కజొన్న చిరుధా న్యాలు సాగవుతున్నాయని, ముఖ్యంగా వరి పంటపై ఆధారపడే రైతులకు ప్రభు త్వం స్పష్టమైన భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. పండించొద్దు, మార్కెట్ చేసు కోండి అని చెప్పడం ద్వారా రైతులను గందరగోళానికి గురి చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వ కాలంలో రైతు లకు 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు ద్వారా రూ.72 వేల కోట్లు, రైతుభీమా కోసం రూ.6,800 కోట్లు, రుణమాఫీకి రూ.29 వేల కోట్లు కేటాయించిన విషయాన్ని గుర్తుచేశారు. అయితే గత మూడు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేస్తోంద ని ఆరోపించారు. ప్రతి పంటకు మద్దతు ధర ప్రకటించి, రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వరి, మొక్కజొన్న, పప్పులు, నువ్వులు, చిరుధాన్యాలు సహా అన్ని పంటలకు సరైన ధర ఇవ్వాలని కోరారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం బి ఆర్ ఎస్ పార్టీ రైతులతో కలిసి ఉద్యమం చేస్తుందని, ప్రభుత్వం ప్రతి గింజ కొనుగోలు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.అక్రమ ఇసుక,మట్టి దందాలపై ఆందోళన చేపడతామని అడ్డుకుని తీరుతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమ ములో పట్టణ, మండల మాజీ ప్రజా ప్రతినిధులు, పట్టణ, మండల పార్టీ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కరాటే విద్యార్థుల యోగ ప్రదర్శన



(లోకల్ గైడ్ షాద్ నగర్ )తిమ్మాపూర్‌నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా, 'జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా - షోటో కన్ కరాటే అకాడమీ', తిమ్మాపూర్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులు యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ శివ కృష్ణ గౌడ్ నేతృత్వంలో విద్యార్థులు వివిధ రకాల యోగాసనాలను, ప్రాణాయామ పద్ధతులను క్రమశిక్షణతో ప్రదర్శించారు.ఈ సందర్భంగా కరాటే మాస్టర్ శివ కృష్ణ గౌడ్ మాట్లాడుతూ, "శారీరక దృఢత్వానికి కరాటే ఎంత ముఖ్యమో, మానసిక ప్రశాంతతకు మరియు ఏకాగ్రతకు యోగా అంతకంటే ముఖ్యం. క్రమశిక్షణతో కూడిన కరాటే అభ్యాసానికి యోగా తోడైతే విద్యార్థులు తమ లక్ష్యాలను మరింత సమర్థవంతంగా చేరుకోగలరు. ముఖ్యంగా మా అకాడమీ విద్యార్థులలోని చురుకుదనాన్ని, ఏకాగ్రతను పెంచడానికి యోగా ఎంతో దోహదపడుతుంది" అని పేర్కొన్నారు.

## న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ ఆధ్వర్యంలో యోగ ప్రదర్శనలు



( లోకల్ గైడ్ షాద్ నగర్ ) అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా షాద్ నగర్ పట్టణ న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్ అధ్యర్యంలో స్థానిక పరిగి రోడ్ సత్యనారాయణ స్వామి టెంపుల్ గ్రౌండ్ లో కుంగ్ ఫు విద్యార్థులతో కలిసి యోగ దినోత్సవం జరిపారు.ఈ సందర్భంగా మాస్టర్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ యోగా అనేది భారతీయ సంస్కృతికి ప్రతీకగా నిలిచిన గొప్ప జీవన విధానమని పేర్కొన్నారు. నిత్యం యోగా సాధన చేయడం ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని అన్నారు. ప్రస్తుతం మారుతున్న జీవనశైలిలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని సూచించారు.యువత, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు సహా అన్ని వర్గాల ప్రజలు యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకుని ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రజల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించే వేదికగా నిలుస్తోందని పేర్కొంటూ మండల ప్రజలందరికీ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# షాద్‌నగర్‌లో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలు

# తెలంగాణ సృష్టికర్త జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్

షాద్నగర్

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




( లోకల్ గైడ్ షాద్ నగర్ )రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో తెలంగాణ సృష్టికర్త, జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి వేడుకలు తాలూకా జేఏసీ అధ్యక్షుడు మూల జనార్ధన్, మార్కెట్ డైరెక్టర్ టి. కరుణాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని ప్రజా సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, జర్నలిస్టులు, రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్‌తో పాటు పలువురు కౌన్సిలర్లు, తెలంగాణ ఉద్యమకారులు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ తదితరులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, ప్రొఫెసర్ జయశంకర్ కలలుగన్న నీళ్లు, నిధులు, నియామకాల లక్ష్యాలను సాధించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గానికి కేపీ లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ రూపంలో సాగు, తాగునీరు అందబోతోందని తెలిపారు. త్వరలోనే భూసేకరణ కార్యక్రమం ప్రారంభమవుతుందని, సుమారు 300 ఎకరాల వరకు షాద్‌నగర్ నియోజకవర్గంలో భూములు సేకరించనున్నట్లు చెప్పారు. పరిగి నియోజకవర్గంలో మరింత విస్తృతంగా భూసేకరణ జరుగుతుందని వెల్లడించారు.ఈ ప్రాజెక్టు ప్రాంత అభివృద్ధి, వ్యవసాయ మనుగడకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొంటూ రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు, రైతులు భూసేకరణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ కలలుగన్న తెలంగాణ ఆశయాలను విస్మరించిందని, ఉద్యమకారులను నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. ఉద్యమకారులు, జర్నలిస్టులను వేధింపులకు గురిచేసిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు చెక్ పెట్టారని, భవిష్యత్తులో కూడా అదే పరిస్థితి కొనసాగుతుందని అన్నారు.లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ విషయంలో కొందరు రాజకీయ స్వార్థంతో ఒకప్పుడు ఒకలా, ఇప్పుడు మరోలా మాట్లాడుతున్నారని విమర్శించారు. ప్రాజెక్టు వస్తే ఒక విధంగా, రాకపోతే మరో విధంగా మాట్లాడుతున్న "90 గాళ్లు" ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మరి కొందరు అచ్చోసిన ఆంబోతుల్లా రోడ్లపై తిరుగుతూ సభలు, సమావేశాలు నిర్వహిస్తూ అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణకు నిజమైన జాతిపితలు ప్రొఫెసర్ జయశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీ అని స్పష్టం చేశారు. రాజకీయ స్వార్థపరులు, మూర్ఖులు ఎన్నటికీ జాతిపితలు కాలేరని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతకర్తగా జయశంకర్ సార్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సీనియర్ జర్నలిస్టులు కెపి, నరసింహారెడ్డి, షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పి. వెంకట్‌రాంరెడ్డి, పట్టణ సీనియర్ నాయకుడు చెంది తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్, కౌన్సిలర్లు దిలీప్ కుమార్, కొప్పునూర్ ప్రవీణ్, ముభారక్, జమాల్‌పూర్ చందూలాల్, కాంగ్రెస్ నాయకులు మంగులాల్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ త్రిప్పిశెట్టి కరుణాకర్, పంచాయతీరాజ్ చాంబర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాధేపల్లి సిద్ధార్థ, కాంగ్రెస్ యువనేత జాంగారి రవి, జేఏసీ నాయకులు ఎం. జనార్ధన్, తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. వెంకట్‌రెడ్డి, నక్క బాలరాజు యాదవ్, నర్సింహులు, గొర్ల రాము, మంగళి బాలరాజు, క్రాంతికుమార్, శేఖర్‌రెడ్డి, కశన్న, తెలంగాణ విద్యావంతుల వేదిక నాయకుడు టీజీ శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమకారుల వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు మేకల వెంకటేష్, బీరప్ప, అదెట్ల రాజు, కుడుముల మల్లేష్, డాక్టర్ విటలయ్య, దొడ్డి రవీందర్, శేఖర్ గౌడ్, సలీం, సింగపాగ శివకుమార్, సునీల్‌రెడ్డి, యువసత్త అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్, షాద్‌నగర్ టీఎన్‌జీఓ అధ్యక్షుడు జక్కుల శ్రీనివాస్ యాదవ్, టీఎంఆర్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపాగ జంగయ్య, యువనాయకుడు గుట్ట రాజు, ఉద్యోగ సంఘాల నాయకులు రామారావు, సత్యనారాయణ గౌడ్, సురేష్‌కుమార్, బిజిలి సత్యం, కత్తి చంద్రశేఖర్ అప్పా, రోమియో రమేష్, నందిగామ శేఖర్, గంగనమోని సత్తయ్య, వీర్లపల్లి అన్వర్, సాజిద్, నర్సప్పగూడ కృష్ణ, ఉద్యోగ సంఘాల నాయకులు, కాంగ్రెస్ నాయకులు, జేఏసీ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు..

# ప్రపంచం మెచ్చిన ... అవినీతి రహిత పాలన ప్రధాని మోడీకే సాధ్యం

## కాంట్రాక్టులు కమిషన్లకే మూడేళ్లు గడిచాయి

## తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ ఖాయం

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు




నారాయణపేట జూన్ 21: ప్రధాని నరేంద్ర మోడీ ప్రజల విశ్వాసం,అభివృద్ధి,సంక్షేమం అనే సూత్రంతో పని చేసి నేడు ప్రపంచ నేతగా ఎదిగా రని అవినీతి రహిత పాలన ఒక్క ప్రధాని నరేంద్రమోడీ కే సాధ్యమని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు అన్నారు.రాష్ట్రం ఒక్క అభివృద్ధి కానీ హామీలు అమలు చేయలేదని కేవలం కాంట్రాక్టులు కమిషన్లు దండుకోవడానికే మూడేళ్ల పాలన గడించి పోయిందని తెలంగాణలో రాబోయే రోజుల్లో డబుల్ ఇంజన్ సర్కార్ రావడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. ఆదివారం నారాయణపే టలో జిల్లా బిజెపి ఆధ్వర్యం లో నిర్వహించిన మేధావుల సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడా రు. ప్రధాని నరేంద్రమోడీ ముందు దేశం తరువాత అభివృద్ధి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అలుపెరగక పని చేస్తూ 12 ఏళ్లుగా అతిపెద్ద ప్రజాస్వా మ్య దేశం అయిన భారత ప్రధానిగా రికార్డులు సృష్టిస్తూ కొనసా గుతున్నారని అన్నా రు.గత ప్రభుత్వాల్లో అనేక స్కాము లు జరిగాయని కేంద్ర మంత్రు లు,ఎమ్మెల్యేలు జైలు జీవి తం గడిపారని అన్నారు. కానీ ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో నేడు ప్రతి పక్షాల తో సహా మీడియా కూడా తప్పు పట్టని స్వచ్ఛ మైన పాలన అందిస్తున్నారని అన్నారు.దేశ రక్షణకు ప్రాధాన్యమిస్తూ స్వదేశీ పరిజ్ఞానంతో మిస్సైల్స్ వరకు ఉత్పత్తి చేసి సత్తా చేస్తారని తెలిపారు.అలాగే ప్రధానంగా రోడ్లు అభివృద్ధి చెందితే ప్రజలు అన్ని రకాలుగా బాగుంటారని మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి తీసుకు వచ్చిన సడక్ యోజన కార్యక్రమాన్ని ముందుకు నడిపిస్తూ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆధ్వ ర్యంలో రోజుకు దేశ వ్యాపా రంగా 35 కిలో మీటర్ల హైవే రోడ్లు పనులు సాగుతు న్నాయని అన్నారు.అభివృద్ధి విషయానికి వస్తే స్వాతంత్రం వచ్చిన గత 70 ఏళ్లలో జరు గని అభివృద్ధి జరిగిందన్నా రు.ప్రజల సంక్షేమం విషయం లో ఉచిత పథకాలు అమలు చేయకుండా సబ్సిడీలు ఇస్తూ ప్రజల ఆర్థిక పరిస్థితిని మెరుగు పరుస్తున్నారని అన్నారు.కేవలం అధికారం కోసం ఉచిత హామీలు ఇస్తూ ఖజానా ఖాళీ చేశారని ఇండి యా కూటమి పార్టీలను విమర్శించారు. కాంగ్రెస్ దాని మిత్ర పక్షాలు దేశ విచ్ఛిన్నానికి పాటు పడుతు న్నాయని ఆరోపించారు.ఎస్ ఐ ఆర్ ను ఎందుకు వ్యతిరే కిస్తున్నారు.రోహింగ్యాలు,దొంగ ఓట్లు కాలని అందుకే ఎస్ ఐ ఆర్ ను వ్యతిరేకిస్తున్నా మని ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.ఏ పార్టీ మతరాజకీయాలతో మనుగ డ సాధించలేవని అన్నారు. అదే సూత్రంతో ప్రధాని నరేంద్రమోడీదేశం,అభివృద్ధి,సంక్షేమం స్ఫూర్తితో దేశాన్ని ముందుకు తీసుకొని పోతు న్నారనిఅన్నారు.ప్రజలకు కావాల్సింది ఉచిత విద్య వైద్యం అన్నారు.వాటి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు.కోవిడ్ సమయంలో అతి పెద్ద జనాభా ఉన్న భార తదేశంలో ప్రజలు కుప్పతె ప్పలుగా చనిపోతారని వివిధ దేశాలు భావించాయ ని కానీ స్వదేశీ పరిజ్ఞానంతో కొవిడ్ వ్యాక్సిన్ తయారు చేసి దేశ ప్రజలను కాపాడు తూ ప్రపంచ దేశాలకు వ్యాక్సిన్ పంపి ఆదుకున్నారని అన్నారు.చరిత్రను మరు వద్దని మరిస్తే పతనం తప్ప దని అన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ కి మేధావులు అండగా నిలవాలని కోరారు. సమావే శంలో బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ,రాష్ట్ర నాయకులు కొండయ్య,కే రతంగ్ పాండు రెడ్డి,పగుడాకుల శ్రీనివాసు లు,జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్ మాట్లాడారు. సమావేశంలో సీనియర్ నాయకులు అమర్ దీక్షిత్ ,కే.శ్రీనివాసులు,జిల్లా ప్రధాన కార్యదర్శులు లక్ష్మి శ్యామ్ సుందర్, బలరాం రెడ్డి,మాజీ కార్యదర్శి భాస్కర్ ,మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్య యాదవ్,వైఎస్ చైర్ పర్సన్ మంజుల జిల్లా,పట్టణ నాయకులు,ప్రజా ప్రతిని ధులు పాల్గొన్నారు.



## కన్నెపల్లిలో విషాదం.. టీచర్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన రాష్ట్ర మంత్రి సీతక్క



ములుగు జిల్లా, తాడ్వాయి : లోకల్ గైడ్ :ములుగు జిల్లా తాడ్వాయి మండలం ఊరట్టం గ్రామ పంచాయతీ పరిధిలోని కన్నెపల్లి గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు బోధబోయిన సమ్మయ్య గారి భార్య వేణి (50) అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రి సీతక్క ఆదివారం వారి నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. వేణి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళు లర్పించిన మంత్రి సీతక్క, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కష్టకాలంలో కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్, మండల ఉపాధ్యక్షుడు ఇప్ప నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జాలపు అనంతరెడ్డి, సహకార సంఘం మాజీ చైర్మన్ పులి సంపత్ గౌడ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గొంది సరిత, ఊరట్టం ఉపసర్పంచ్ కాక రంజిత్, మేడారం సర్పంచ్ పీరీల భారతి-వెంకన్న, ఉపసర్పంచ్ ఆలకుంట వనిత-కృష్ణ, జిల్లా నాయకులు తాండాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షా కేంద్రాల భద్రతా ఏర్పాట్ల పరిశీలన...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)రామగుండం పోలీస్ కమిషనరేట్,మంచిర్యాల జోన్ పరిధిలోని మంచిర్యాల పట్టణంలో ఆదివారం జరిగిన నీట్ 5పరీక్షా కేంద్రాలను మంచిర్యాల డిసిపి ఎ భాస్కర్ సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల,జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల,ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో పాటు ఇతర పరీక్షా కేంద్రాలను సందర్శించిన విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది,అధికారులకు పలు సూచనలు,ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతు మంచిర్యాల పట్టణంలోని మొత్తం 5పరీక్షా కేంద్రాల్లో 1,204మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నారని తెలిపారు.విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలకు హాజరయ్యేలా ఉదయం11గంటల నుండి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తున్నామని తెలిపారు.పరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహించి,ఎలక్ట్రానిక్ పరికరాలు,నిషేధిత వస్తువులు లోపలికి తీసుకెళ్లకుండా ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు.పరీక్షల నిర్వహణలో పాల్గొంటున్న సిబ్బందిని కూడా పూర్తిస్థాయిలో తనిఖీ చేసిన అనంతరమే కేంద్రాల్లోకి అనుమతిస్తున్నామని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేయడంతో పాటు సీఆర్పీఎఫ్,స్థానిక ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు బలగాలు,సివిల్ పోలీసులతో ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకునేందుకు ప్రభుత్వ బస్సు సౌకర్యాలతో పాటు రైల్వే స్టేషన్,బస్ స్టాండ్ ప్రాంతాల్లో ప్రత్యేక రవాణా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.అవసరమైన చోట్ల పోలీసు వాహనాలను కూడా అందుబాటులో ఉంచామని,మధ్యాహ్నం1.30గంటల వరకు విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తామని,అనంతరం ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు.పరీక్షలు ముగిసిన అనంతరం పరీక్షా సామగ్రిని సీఆర్పీఎఫ్,స్థానిక పోలీసుల భద్రత మధ్య సంబంధిత అధికారులకు తరలిస్తామని పేర్కొన్నారు.అన్ని పరీక్షా కేంద్రాల్లో ప్రశాంత వాతావరణం నెలకొని ఉందని,విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు,మంచిర్యాల పట్టణ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



ఖమ్మం :లోకల్ గైడ్ :12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల తనికెళ్ళ మండలం నందు ఖమ్మం మేరా యువ భారత్ ఆధ్వర్యంలో ఘనంగా యోగ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల ప్రిన్సిపాల్స్ రజిని, మేరా యువ భారత్, జిల్లా యువజన అధికారి ఎం. వెంకట్ రాంబాబు మరియు కే. భానుచందర్, జాగృతి యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సయ్యద్ సయ్యద్ షారుక్ ఇమ్రాన్‌వారు మాట్లాడుతూ అంతర్జాతీయ యోగ దినోత్సవము ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకుంటారు. 2014 సెప్టెంబరు 27న భారత ప్రధాని నరేంద్రమోడి ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో ప్రతిపాదన చేశారనీ, ఈ తీర్మానానికి 193 ఐరాస ప్రతినిధులలో 175 మంది మద్దతు ఇచ్చారనీ, యోగా అనేది మానవులకు మంచే కలుగజేస్తుందని, యోగ ప్రతిరోజు చేయడం వలన జీర్ణ వ్యవస్థ రక్త ప్రసరణ వ్యవస్థ మెరుగుపడుతుందని సకల రోగాలకు బెడ్ పెడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ డిపార్ట్మెంట్ యోగా మాస్టర్ పి. సంధ్య శరీర, మానసిక ఆరోగ్యానికి యోగాసనాలు ఎంతో మేలు చేస్తాయి. ఇవి ఒత్తిడిని తగ్గించి, కండరాలను దృఢపరుస్తాయి. తడాసనం, వజ్రాసనం, భుజంగాసనం, విద్యార్థులతో యోగ ఆసనాలు వేయించడం జరిగింది. ఒత్తిడి, ఆందోళనలను దూరం చేసి మనస్సుకు ప్రశాంతతను ఇస్తుంది అని అన్నారు. మరియు కొంతమంది విద్యార్థులు వ్యాస రచన పోటీలలో పాల్గొనగా అందులో మొదటి మరియు ద్వితీయ బహుమతులు అందజేయడం జరిగింది. పి.ఇ.టి, రమ్య అనంతరం విద్యార్థులతో యోగ ఆసనం లోగో ప్రదర్శించడం జరిగింది. కార్యక్రమానికి సహకరించిన ప్రిన్సిపాల్ గారికి మేరా యువ భారత్ మరియు జాగృతి యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు ధన్యవాదాలు తెలిపారు.

## యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలి

### జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి ఎం పరంధామరెడ్డి




పాల్వంచ : లోకల్ గైడ్ :జిల్లా ఎన్‌సీసీ యూనిట్, జిల్లా యువజన, క్రీడా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో పాల్వంచ మినీ స్టేడియంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 400 మంది యువత, క్రీడాకారులు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని యోగా సాధన చేశారు. యోగా నిపుణుల ఆధ్వర్యంలో వివిధ యోగా ఆసనాలు, ప్రాణాయామాలు, ధ్యాన



ప్రక్రియలను నిర్వహించారు. యోగా ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందుతాయని, ఆరోగ్యకరమైన జీవన విధానానికి యోగా ఎంతగానో దోహదపడుతుందని పాల్గొన్న వారికి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి ఎం. పరంధామరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగాను తమ నిత్య జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా అత్యంత ప్రభావవంతమైన సాధనమని అన్నారు. ఎన్‌సీసీ జిల్లా కో-ఆర్డినేటర్, టిటిడబ్ల్యూఆర్‌జేసీ కొత్తగూడెం ప్రిన్సిపాల్ శ్రీమతి అనురాధ మాట్లాడుతూ యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప వారసత్వమని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా యోగా ప్రాధాన్యత రోజురోజుకు పెరుగుతోందని, క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం ద్వారా శారీరక, మానసిక దృఢత్వంతో పాటు వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని తెలిపారు. ఎన్‌సీసీ 11వ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కర్నల్ ఎస్.కె. భద్రా మాట్లాడుతూ యోగాను కేవలం ఒక రోజు కార్యక్రమంగా కాకుండా ప్రతిరోజూ ఆచరించాలని సూచించారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు యోగాను అలవాటు చేసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన, క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అలవరుచుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిటిడబ్ల్యూఆర్‌జేసీ కొత్తగూడెం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచ, డీఏవీ నవభారత్, ఓబీపీఎస్, కిన్నెరసాని స్పోర్ట్స్ స్కూల్, సింగరేణి విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే కేటీపీఎస్, ఏడీఈ, ఎన్‌సీసీ అధికారులు, వైద్య నిపుణులు, క్రీడా కోచ్‌లు కళ్యాణ్, డేనియల్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నీట్ పరీక్ష విద్యార్థినికి అండగా నిలిచిన ఎస్సై




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)పరీక్షలు విద్యార్థులకు ఎంతో ఒత్తిడితో కూడుకున్న సమయం అలాంటి సమయంలో ఎదురయ్యే చిన్న సమస్య కూడా వారిని తీవ్ర ఆందోళనకు గురి చేస్తుంది.రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ పరిధిలోని మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన నీట్ పరీక్షా కేంద్రం వద్ద ఇలాంటి సంఘటన చోటుచేసుకొంది.భీమారం ఎస్సై రాజేందర్ సకాలంలో స్పందించి విద్యార్థినికి సహాయం చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు.నీట్ పరీక్ష రాయడానికి వచ్చిన ఓ విద్యార్థిని పాస్‌పోర్టు సైజు ఫోటో తీసుకురావడం మరిచిపోయింది.పరీక్షా కేంద్రం నిబంధనల ప్రకారం ఫోటో తప్పనిసరి కావడంతో ఆమె తీవ్ర ఆందోళనకు గురైంది.పరీక్ష రాయలేనేమోనన్న భయంతో పరీక్షా కేంద్రం బయటకు వచ్చిన ఆమె పరిస్థితిని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద విధులు నిర్వహిస్తున్న భీమారం ఎస్సై గమనించారు.విద్యార్థిని ఆందోళనను అర్థం చేసుకున్న ఎస్సై వెంటనే స్పందించి,పోలీసు వాహనంలో సమీపంలోని ఫోటో స్టూడియోకు తీసుకెళ్లి ఫోటో తీయించి,అనంతరం ఆమెను సకాలంలో తిరిగి పరీక్షా కేంద్రానికి చేర్చారు.దీంతో విద్యార్థిని ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షకు హాజరైంది.విద్యార్థిని భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తక్షణమే స్పందించి సహాయం చేసిన ఎస్సై ని అక్కడ ఉన్న విద్యార్థులు,తల్లిదండ్రులు,ప్రజలు అభినందించారు.పోలీసుల మానవతా దృక్పథాన్ని ప్రశంసిస్తు హర్షం వ్యక్తం చేశారు.

## నీట్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన పోలీస్ కమిషనర్...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) మంచిర్యాల పట్టణంలో ఆదివారం నిర్వహించిన నీట్ పరీక్ష సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,డీసీపీ ఎ భాస్కర్ తో కలిసి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల,ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను సందర్శించారు.ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి,పరీక్షకు హాజరైన అభ్యర్థుల సంఖ్య,భద్రతా ఏర్పాట్ల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.పరీక్షలు ముగిసిన అనంతరం ప్రశ్నపత్రాలు,ఇతర పరీక్షా సామగ్రిని సురక్షితంగా తరలించే విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతు మంచిర్యాల పట్టణంలో మొత్తం 5పరీక్షా కేంద్రాల్లో నీట్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ట్రాఫిక్ నిర్వహణతో పాటు పటిష్ఠమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.పరీక్షలు ముగిసిన అనంతరం ప్రశ్నపత్రాలు,ఇతర పరీక్షా సామగ్రిని సురక్షితంగా గమ్యస్థానాలకు తరలించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.అన్ని పరీక్షా కేంద్రాల్లో ప్రశాంత వాతావరణం నెలకొని ఉందని,విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని కోరారు.

## ఎస్ఐఆర్ పై కాంగ్రెస్ బిఎల్ఎలకు అవగాహన.



బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎస్ఐఆర్ పై కాంగ్రెస్ బిఎల్ఎ లకు ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు.బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు డిసిసి అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి నేతృత్వంలో పట్టణ అధ్యక్షులు బండి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దావ స్వాతి,పిసిసి మెంబర్ చిలుముల శంకర్,ఎస్సీ సెల్ స్టేట్ సెక్రటరీ జమ్మికుంట విజయ్ కుమార్,కౌన్సిలర్ లు నీచకోల వంశీ,మాజీ కౌన్సిలర్గెల్లి రాజలింగు,మాజీ పట్టణ అధ్యక్షులు కంకటి శ్రీనివాస్,నాయకులు గాలి శ్రీనివాస్,నెల్లి రమేష్,కన్నూరి వెంకటేష్,దెబ్బటి రమేష్,సోషల్ మీడియా జిల్లా కో ఆర్డినేటర్ దేవసాని ఆనంద్,కుంభాల రాజేష్,పీక లక్ష్మణ్,రేగుంట రాజలింగు,ఎలుక ఆకాష్,పరమేశ్వర్,రామగిరి శ్రీనివాస్ 46 బూత్ ల బిఎల్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## : అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బాలసదన్‌లో యోగా కార్యక్రమం ఉచిత న్యాయ సహాయంపై అవగాహన కల్పించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ




లోకల్ గ్రేట్/ సంగారెడ్డి:అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జాతీయ న్యాయ సేవాధికార సంస్థ , రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు సంగారెడ్డి బాలసదన్‌లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య హాజరై యోగా ప్రాముఖ్యతపై విద్యార్థులకు, సిబ్బందికి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, యోగా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చని, ఒత్తిడిని తగ్గించుకుని శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవచ్చని తెలిపారు.అనంతరం బాలసదన్‌లోని పిల్లల సంక్షేమంపై ఆమె ప్రత్యేకంగా దృష్టి




సారించారు. బాలసదన్‌లో ఉన్న పిల్లల పూర్తి బాధ్యత అధికారులదేనని పేర్కొంటూ, వారికి నాణ్యమైన విద్య, మెరుగైన ఆరోగ్య సేవలు, భద్రత కల్పించాలని సిబ్బందికి సూచించారు. పిల్లలకు రుచికరమైన, పౌష్టికాహారం అందించడంతో పాటు వారిని సొంత పిల్లలుగా భావించి ప్రేమాభి మానాలతో చూసుకోవాలని సూచించారు.న్యాయ పరమైన సమస్యలు ఎదుర్కొంటున్న అర్హులైన ప్రతి ఒక్కరికీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందని తెలిపారు. అవసరమైన వారు సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో బాలసదన్ విద్యార్థులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని వివిధ యోగా ఆసనాలను అభ్యసించారు.ఈ కార్యక్రమంలో కోర్టు సీనియర్ సూపరింటెండెంట్ సుకుమార్, సీడీపీఓ రత్నం, బాలసదన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కష్టకాలంలో తోడుగా బిర్రం టీమ్

### కూలిన ఇంటికి 10 వేల ఆర్థిక సాయం

వినాయకపురం దబ్బతోగు కాలనీ బాధితురాలికి భరోసా

ప్రభుత్వం తక్షణమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

స్వతంత్ర నాయకుల డిమాండ్



లోకల్ గైడ్ : ?అశ్వారావుపేటఇటీవల కురిసిన భారీ వర్షాలు, ఈదురు గాలుల బీభత్సానికి సర్వస్వం కోల్పోయి రోడ్డున పడ్డ నిరుపేద కుటుంబానికి బిర్రం టీమ్ ఆపన్నహస్తం అందించింది. అశ్వారావుపేట మండలం వినాయకపురం గ్రామ పంచాయతీ పరిధిలోని దబ్బతోగు కాలనీలో నివాసం ఉంటున్న సున్నం దేవి ఇల్లు ప్రకృతి వైపరీత్యం కారణంగా పూర్తిగా కూలిపోయింది. తలదాచుకునేందుకు నీడ లేక, తిండికి తిప్పలు పడుతూ ఆ కుటుంబం తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న సామాజిక సేవా సంస్థ బిర్రం టీమ్ తక్షణమే స్పందించింది.?మానవత్వం చాటుకున్న బిర్రం టీమ్ సభ్యులు?సమాజంలో ఎక్కడ ఆపద వచ్చినా, ఎవరికి కష్టం కలిగినా తామున్నామంటూ ముందుండే బిర్రం టీమ్ సభ్యులు మరోసారి తమ ఉదారతను చాటుకున్నారు. బాధితురాలు సున్నం దేవి దుస్థితిని చూసి చలించిన టీమ్ సభ్యులు స్వచ్ఛందంగా విరాళాలు సేకరించారు. శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెబుతూ తక్షణ అవసరాల నిమిత్తం రూ.10'000/-లు నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ ఆకస్మిక సాయంతో బాధిత కుటుంబానికి పెద్ద ఊరట లభించింది.ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి?ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ఇండిపెండెంట్ నాయకులు మాట్లాడుతూ గాలివాన ధాటికి ఇల్లు పూర్తిగా దెబ్బతిని నిరాశ్రయులైన సున్నం దేవి పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందన్నారు. ప్రభుత్వం, స్థానిక అధికారులు మానవతా దృక్పథంతో ఆలోచించి, తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. బాధితురాలికి అర్హత మేరకు ఇందిరమ్మ గృహ పథకం కింద శాశ్వత నివాసం మంజూరు చేయాలని గట్టిగా విజ్ఞప్తి చేశారు. ప్రకృతి విపత్తుల వల్ల సర్వం కోల్పోయే ఇలాంటి నిరుపేద కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీలు ప్రకటించాలని కోరారు.గ్రామస్తుల ప్రశంసలులాభాపేక్ష, ఎలాంటి స్వార్థం లేకుండా నిరంతరం ప్రజా సేవలోనే గడుపుతూ, కష్టాల్లో ఉన్నవారికి కొండంత అండగా నిలవడం బిర్రం టీమ్ ప్రత్యేకత. వారి సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తి మరెందరికో ఆదర్శం అని వినాయకపురం గ్రామ ప్రజలు కొనియాడారు. ?బాధిత కుటుంబానికి భరోసా కల్పించిన ఈ కార్యక్రమంలో ఉప్పల ప్రసాద్, మురళి, నాగమహేశ్వరరావు, లోకం సాంబశివరావు, పొట్టరాజులుమారుతి, రామకృష్ణ, లక్ష్మణరావు, బిర్రం ఉదయకుమార్, రామినేని సురేష్, దిడ్డి వీరబాబు, గాలి రాంబాబు, గెద్దం చిట్టిబాబు, ఉప్పల దుర్గాప్రసాద్, వెంకటరమణ, రొయ్యల సత్యనారాయణ, అల్లం శివగణేష్, మాజీ సర్పంచ్ కన్నమ్మ, చింపాప్ప జోగమ్మ తదితరులు పాల్గొని బాధితులకు అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.

## మణుగూరు భవిష్యత్తు, సింగరేణి పరిరక్షణ కోసం రెండు రోజుల దీక్షలు




మణుగూరు : లోకల్ గైడ్ :'సేవ్ మణుగూరు' పేరుతో సోమవారం, మంగళవారం నిర్వహించనున్న దీక్షలకు పట్టణ ప్రజలు, వ్యాపారులు, కార్మికులు, ఉద్యోగులు, అన్ని రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటించాలని సీపీఐ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఆదివారం సీపీఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సీపీఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుగ్యాల సుధాకర్, మండల కార్యదర్శి జక్కుల రాజబాబు మాట్లాడుతూ సింగరేణి అభివృద్ధికి స్థానిక ప్రజలు, రైతులు, వ్యవసాయ కూలీలు భూములను ఇచ్చి సహకరించారని గుర్తు చేశారు. 1974లో పీకే-1 గని ప్రారంభమైన తర్వాత పీకే-2, పీకే-3, సెంటినరీ ఓసీ-1, 2, 3, 4తో పాటు మణుగూరు ఓసీ అభివృద్ధి చెందిందన్నారు. అయితే ప్రస్తుతం మణుగూరు ప్రాంత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఓసీ-4 గని 2027 నాటికి మూతపడే పరిస్థితి ఉండగా, మణుగూరు ఓసీ విస్తరణ పనులు ఇంకా పూర్తికాలేదని తెలిపారు. అవసరమైన అనుమతులు, భూసేకరణ ప్రక్రియలు నత్తనడకన సాగుతున్నాయని పేర్కొన్నారు. సింగరేణిపై ఆధారపడి కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు, లారీ యజమానులు, డ్రైవర్లు, గుమస్తాలు, బొగ్గు రవాణా కార్మికులు, మెకానికులు, ఎలక్ట్రికల్ కార్మికులు తదితర సుమారు ఐదు వేల మంది జీవనం సాగిస్తున్నారని చెప్పారు. వారి భవిష్యత్తు దృష్ట్యా పీకే ఓసీ డీప్ సైడ్ బ్లాక్‌ను వెంటనే సింగరేణికి అప్పగించాలని, మణుగూరు ఓసీ ఎక్స్‌టెన్షన్ పనులను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్‌లో నిర్వహించే రెండు రోజుల దీక్షలకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని సీపీఐ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి తోట రమేష్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గద్దం వెంకటేశ్వర్లు, కోశాధికారి కొత్తపల్లి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమం దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు....జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)రైతు సంక్షేమం దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.ఆదివారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలం దౌడేపల్లి (చందారం)లో చందారం గ్రామ రైతు పొదుపు,పరపతి,మార్కెటింగ్ పరస్పర సహాయక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ గ్రామీణ విత్తన ఉత్పత్తి,విత్తన శుద్ధి కేంద్రాన్ని డిసిపి ఎ భాస్కర్,మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేం సాగర్ రావు,జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ,సంబంధిత అధికారులతో కలిసి ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు ప్రభుత్వం రైతు సంక్షేమం దిశగా అనేక సంక్షేమ పథకాలు చేపడుతుందని తెలిపారు.జిల్లాలోని రైతుల కొరకు విత్తన ఉత్పత్తి,విత్తన శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయనుందని,ఇందు కొరకు అవసరమైన మెటీరియల్,ఎక్విప్మెంట్ సమకూర్చనున్నట్లు తెలిపారు.జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా దాదాపు 2లక్షల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసామని,ఇంకా 12వేల క్వింటాళ్లు కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియలో అవసరమైన లారీలను సమకూర్చడం జరిగిందని,సింగరేణి సంస్థ,ఇసుక తరలింపు సంబంధిత లారీలను ధాన్యం కొరకు మళ్ళించినట్లు తెలిపారు.వర్షాలు రాకముందే ధాన్యం కొనుగోలు చేసి కేటాయించిన ప్రకారం గోదాములు,రైస్ మిల్లులకు తరలించినట్లు తెలిపారు.రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.కొనుగోలు చేసిన 48గంటల వ్యవధిలో చెల్లింపులు చేసామని,దాదాపు 98శాతం ధాన్యం కొనుగోలు సంబంధించి ఆయా రైతుల ఖాతాలలో నగదు జమ చేసినట్లు తెలిపారు.భూ సమస్యల పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడంతో పాటు రైతుల నమోదు ప్రక్రియ చేపట్టామని,రైతు సంక్షేమ పథకాలను అమలు చేయనున్నట్లు తెలిపారు.ఆధార్ లింకేజీ ద్వారా యూరియా,విత్తనాలు,ధాన్యం విక్రయ బుకింగ్ చేస్తునట,సాదా బైనమా దరఖాస్తులను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.శాంతిభద్రతలు,సివిల్,కుటుంబ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు మారుమూల గ్రామాలలో సర్వే నిర్వహిస్తామని,పట్టాదారు,మోకా వివరాలు నమోదు చేయనున్నట్లు తెలిపారు.అధికారుల సమన్వయంతో సర్వే ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని,ఆధార్,భూధార్ ప్రక్రియ పరిశీలన పకడ్బందీగా చేపట్టే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.పంట సాగులో రైతులు లబ్ధి పొందే విధంగా పంట మార్పిడి విధానం,సాగు మెలకువలు ,లాభాలు,భూసారం పరిరక్షణ,నానో యూరియా వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించాలని తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అదేవిధంగా మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతు జిల్లాలో వరి ధాన్యం కొనుగోలుతో పాటు దాదాపు 22వేల టన్నుల మొక్కజొన్నలు కొనుగోలు చేసినట్లు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా 452కోట్ల చెల్లింపులు కాగా ఒక్క మంచిర్యాల నియోజకవర్గంలో దాదాపు 270కోట్ల చెల్లింపులు జరిగాయని తెలిపారు.ఈసారి ఐకెపి వారికి కొనుగోలు కేంద్రాలు కేటాయించామని,రాష్ట్ర వ్యాప్తంగా 20శాతం కొనుగోలు కేంద్రాలు ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు.కడెం కాలువ 42వ డిస్టిబూటరీ నుండి నీటిని అందించనున్నట్లు తెలిపారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియలో లారీలు,హమాలీల సమస్య లేకుండా చర్యలు తీసుకున్నామని,గతంలో ఎకరాకు 20నుండి 22క్వింటాళ్లు ధాన్యం దిగుబడి రాగా ఈసారి 28నుండి 32క్వింటాళ్ల ధాన్యం దిగుబడి వచ్చిందని తెలిపారు.రైతులకు ఎలాంటి నష్టం లేకుండా కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం గోదాములకు తరలించి తగిన చర్యలు తీసుకున్నామని తెలిపారు.రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని,కొందరు ఉద్దేశపూర్వకంగా అసత్య ఆరోపణలతో రైతులను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని,రైతు సంక్షేమంలో రాజకీయాలకు అతీతంగా కలిసి రావాలని తెలిపారు.పంట సాగుకు సరిపడా సాగునీరు అందించడం జరిగిందని,పంట ఉత్పత్తికి అవసరమైన గోదాములు ఏర్పాటు చేసి అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని,విత్తన శుద్ధి కేంద్రం ద్వారా మార్కెట్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## కాంగ్రెస్ పాలనలో రైతులు, మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు: మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుంది -- బీఆర్ఎస్ నేతలు

మైలారం, కమ్మర్లపల్లి పోచమ్మ దేవాలయ ఉత్సవాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు -- హరీష్ రావు కృషితో సిద్దిపేట అభివృద్ధి చెందిందని వ్యాఖ్య



లోకల్ గైడ్ చిన్నకోడూరు, జూన్ 21: మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు కృషితో సిద్దిపేట అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని బీఆర్ఎస్ నేతలు మాజీ ఎంపీపీ మాణిక్య రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్ పేర్కొన్నారు. చిన్నకోడూరు మండలంలోని మైలారం, కమ్మర్లపల్లి గ్రామాల్లో నిర్వహించిన పోచమ్మ తల్లి దేవాలయ ఉత్సవాలు, బోనాల కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలంతా సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. పోచమ్మ తల్లి కటాక్షంతో రాష్ట్ర ప్రజలకు శాంతి, సమృద్ధి కలగాలని ఆకాంక్షించారు.అనంతరం వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సకాలంలో ఎరువులు అందించడంలో విఫలమైందని, ధాన్యం కొనుగోళ్లలో జాప్యం చేసి రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. రైతు బంధు అమలులో కూడా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు.మహిళలకు రూ. 2,500 ఆర్థిక సాయం, కల్యాణ లక్ష్మి కింద తులం బంగారం ఇస్తామని ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. తెలంగాణ ప్రజలు ప్రస్తుతం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.మాజీ మంత్రి హరీష్ రావు నాయకత్వంలో సిద్దిపేట జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, చిన్నకోడూరు మండలంలో రిజర్వాయర్ నిర్మాణం ద్వారా సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందన్నారు. తాగునీటి సమస్యలు కూడా తొలగిపోయాయని తెలిపారు.త్వరలో చిన్నకోడూరు రైల్వే స్టేషన్ పనులు ప్రారంభమవుతాయని, ప్రజల రైలు కల నెరవేరబోతోందని పేర్కొన్నారు. సిద్దిపేట అభివృద్ధికి హరీష్ రావు చేసిన కృషి మరువలేనిదని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కనకరాజు, కొండం రవీందర్ రెడ్డి, పాపయ్య, కాల్వ ఎల్లయ్య, ఉమేష్ చంద్ర, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫాదర్స్ డే సందర్భంగా నిత్యవసర సరుకులు పంపిణీ.



బెల్లంపల్లి (లోకల్ గైడ్)ఫాదర్స్ డే సందర్భంగా తాజ్ బాబా సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఉస్మాన్ తన తండ్రి కీర్తిశేషులు అబ్దుల్ రహీం జ్ఞాపకార్థం తిర్యాని మండలంలోని మారుమూల అటవీ ప్రాంత గ్రామమైన ముర్రిగూడ గ్రామస్తులకు ఆదివారం నిత్యావసర సరుకులు అందజేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతు 2012 సంవత్సరం నుంచి తాజ్ బాబా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నిరంతరం సేవలందిస్తున్నారని గ్రామస్తులు తెలిపారు.దట్టమైన అడవిలో 3వాగులు దాటి చేరుకోవాల్సిన తమ గ్రామానికి అవసరమైన సమయంలో నిత్యావసర సరుకులు,ఆహార పదార్థాలు,కూరగాయలు,మెడికల్ కిట్లు,చిన్నారులకు పుస్తకాలు,పెన్నులు తదితర సహాయాలను ఉస్మాన్ అందించారని వారు పేర్కొన్నారు.బెల్లంపల్లిలో ఒక బేకరీ నిర్వహిస్తు,ఆ బేకరీ ద్వారా వచ్చే ఆదాయంలో కొంత భాగాన్ని పేదలు,గిరిజనులు,అవసరంలో ఉన్న కుటుంబాల సంక్షేమం కోసం ఖర్చు చేయడం అభినందనీయం అని గ్రామస్తులు ఆయన సేవలు కొనియాడారు.తమకు కష్టం వచ్చిన ప్రతిసారి ముందుగా గుర్తొచ్చే వ్యక్తి ఉస్మాన్ భాయ్ అని,ఆయన చేస్తున్న సేవలను మాటల్లో చెప్పలేమని,తమ గ్రామ ప్రజలందరికీ ఆయన ఒక ఆప్తుడు,మార్గదర్శి అని,తాము ఆయనను దేవుడు పంపిన మనిషిగా భావిస్తున్నామని ఆనందం వ్యక్తం చేశారు.ప్రతి గ్రామానికి ఆయన లాంటి సేవాభావం కలిగిన వ్యక్తి ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## మద్యం సేవించి లారీలు నడిపితే డ్రైవింగ్ లైసెన్సులు రద్దు చేయాలి : టీజేఎస్

రామానుజరం--సాంబాయిగూడెం మధ్య చెక్‌పోస్ట్ ఏర్పాటు చేసి బ్రీత్ అనలైజర్ పరీక్షలు నిర్వహించాలని డిమాండ్



భద్రాద్రి జిల్లా, పినపాక : లోకల్ గైడ్ :బొగ్గు, ఇసుక రవాణా లారీల డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని, అలాంటి డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుని డ్రైవింగ్ లైసెన్సులను రద్దు చేయాలని తెలంగాణ జన సమితి (టీజేఎస్) మండల అధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర రెడ్డి డిమాండ్ చేశారు.ఆయన మాట్లాడుతూ బీటీపీఎస్ నుంచి మణుగూరు వరకు ప్రయాణం ప్రమాదకరంగా మారిందన్నారు. బొగ్గు రవాణా పేరుతో ప్రతిరోజూ వందలాది టిప్పర్లు, లారీలు అతివేగంగా ప్రయాణిస్తూ ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయని పేర్కొన్నారు. ఈ మార్గంలో గతంలో అనేక రోడ్డు ప్రమాదాలు జరిగి పలువురు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు చోటుచేసుకున్నాయని గుర్తు చేశారు.ప్రధానంగా బొగ్గు, ఇసుక రవాణా వాహనాల సంఖ్య అధికంగా ఉండటంతో పాటు కొందరు డ్రైవర్లు మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం ప్రమాదాలకు కారణమవుతోందని ఆరోపించారు. అయినప్పటికీ సంబంధిత అధికారులు, పోలీసు యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని విమర్శించారు. ప్రజల భద్రత దృష్ట్యా రామానుజరం నుంచి సాంబాయిగూడెం మధ్య చెక్‌పోస్ట్ ఏర్పాటు చేసి బ్రీత్ అనలైజర్ పరీక్షలను క్రమం తప్పకుండా నిర్వహించాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడిపే టిప్పర్, లారీ డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుని వారి లైసెన్సులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి చర్యలతోనే రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రయాణికుల ప్రాణాలను కాపాడగలమని బత్తుల వెంకటేశ్వర రెడ్డి పేర్కొన్నారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై బూత్ లెవెల్ ఏజెంట్లతో మంత్రి దామోదర్ రాజనర్సింహ అవగాహన సమావేశం



లోకల్ గైడ్ /సంగారెడ్డి :ఆందోల్ నియోజకవర్గంలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=) కార్యక్రమంపై ఆందోల్, వట్పల్లి, పుల్కల్, చౌటకూరు మండలాలకు చెందిన బూత్ లెవెల్ ఏజెంట్స్ (దీూూ)లతో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డిలోని తన నివాసంలో అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్క పౌరుడు ఓటరుగా నమోదు అయ్యేలా బూత్ లెవెల్ ఏజెంట్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఓటర్ల జాబితాలో ఉన్న తప్పులను గుర్తించి సవరణలు చేపట్టేందుకు కృషి చేయాలని, అర్హులైన ఓటరు కూడా జాబితా నుండి తప్పిపోకుండా చూడాలని అన్నారు.ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని పేర్కొన్న మంత్రి , ప్రతి ఓటరులో తమ ఓటు హక్కుపై అవగాహన పెంపొందించే దిశగా బూత్ లెవెల్ ఏజెంట్లు పనిచేయాలని కోరారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=) ప్రక్రియపై ప్రతి ఏజెంట్ పూర్తి అవగాహన కలిగి ఉండాలని, దాని ముఖ్య ఉద్దేశాలను ప్రజలకు వివరించాలని సూచించారు.ఓటర్ల జాబితా పారదర్శకంగా, ఖచ్చితంగా ఉండేందుకు ఎన్నికల సంఘం చేపడుతున్న ూ×= కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో బూత్ లెవెల్ ఏజెంట్ల పాత్ర ఎంతో కీలకమని మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఆందోల్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, బూత్ లెవెల్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## మస్జిద్-ఏ-బిలాల్ అభివృద్ధికి సహకారం అందించాలి : ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు వినతి



భద్రాద్రి జిల్లా, మణుగూరు : లోకల్ గైడ్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం కూనవరం పంచాయతీ పరిధిలోని కూనవరం గ్రామానికి చెందిన మస్జిద్-ఏ-బిలాల్ కమిటీ సభ్యులు మస్జిద్ అభివృద్ధికి అవసరమైన సౌకర్యాల కల్పన కోసం పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి వినతిపత్రం అందజేశారు. మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మస్జిద్ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వ సహకారం అందించాలని కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పందిస్తూ, కమిటీ ప్రతిపాదించిన సమస్యలను సానుకూలంగా పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. మైనారిటీ సోదరుల అభ్యున్నతి, ప్రార్థనా స్థలాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, హబీబ్, రౌఫ్, మస్జిద్-ఏ-బిలాల్ కమిటీ అధ్యక్షులు ఎస్.డి. చాంద్ హుస్సేన్, ఉపాధ్యక్షులు ఎస్.కె. బియాబాని, కార్యదర్శులు ఎం.డి. లియాకత్, సయ్యద్ షరఫుద్దీన్, ఎస్.కె. సర్వర్ పాషా, ఎస్.కె. ఆదం పాషా, ఎస్.డి. ముర్తుజా, ఎం.డి. ముర్తుజా, ఎం.డి. జమీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యోగా అంతర్జాతీయ దినోత్సవం



బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 10వ వార్డు పెద్దనపల్లి ఏరియాలోని థమ్సప్ డిస్ట్రిబ్యూటర్ వినోద్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా10వ వార్డు కౌన్సిలర్ ఢీకొండ పద్మ,11వ వార్డు కౌన్సిలర్ గాలి సుమలత లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతుయోగా భారతీయ ప్రాచీన సంస్కృతికి ప్రతీకగా నిలిచిన అమూల్యమైన సంపద అని,ప్రపంచానికి మన దేశం అందించిన అద్భుతమైన ఆరోగ్య వరమని అన్నారు.శారీరక,మానసిక ఆరోగ్యానికి యోగా దివ్యౌషధంలా పనిచేస్తుందని,ప్రతి ఒక్కరు ప్రతిరోజు యోగా సాధనను జీవితంలో భాగంగా చేసుకోవాలని వారు సూచించారు.యోగా ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మహేశ్వర్ రెడ్డి,కమల్ కిషోర్ సార్డ,వేల్పుల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ కనకంటి భూమయ్య ని పరామర్శించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ.



లోకల్ గైడ్/సంగారెడ్డి:సికింద్రాబాద్- బోయినపల్లి లోని హెకా రిహబ్ సెంటర్ లో బ్రెయిన్ స్ట్రోక్ కు గురై చికిత్స తీసుకుంటున్న ఆందోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, సీనియర్ పాత్రికేయులు కనకంటి భూమయ్యా ని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితి పై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. భూమయ్య కి మెరుగైన చికిత్స అందించాలని జిల్లా వైద్యశాఖ అధికారి ని మంత్రి ఆదేశించారు.

## శ్రీకృష్ణ నగర్ వెంచర్లో ప్లాట్లు కొనుగోలు చేయండి .




లోకల్ గైడ్ .నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.ఎల్లారెడ్డిగూడెం శ్రీకృష్ణ నగర్ వెంచర్ లో ప్లాట్లు కొనుగోలు చేయాలని శ్రీకృష్ణ బిల్డర్స్ అండ్ డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ బాలాజీ నాయక్ కోరారు . నార్కట్పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం గ్రామ పంచాయతీలో శ్రీకృష్ణ నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన వెంచర్ను ప్రారంభించి మాట్లాడారు. హైదరాబాద్ విజయవాడ హైవేకు అతి సమీపంలో, అద్దంకి బైపాస్ నల్లగొండ అద్దంకి రోడ్డుకు ఆనుకొని, నాగుడపల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీకృష్ణ నగర్లో ఏర్పాటు చేసిన నూతన వెంచర్ లోని ప్లాట్లను కొనుగోలు చేసి గృహ నిర్మాణాలను నిర్మించుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిగూడెం సర్పంచ్ ఎలందుల లింగస్వామి, ల్యాండ్ ఓనర్స్ జల్ల గణేష్ కొంగరి సత్యనారాయణ సుదర్శన్ పాండరి , షేర్ బాయ్ గూడెం సర్పంచ్ అనంతరెడ్డి, గద్దర్ నరసన్న ,సాగర్ల సైదులు, కొండూరు శంకర్ ,జనార్దన్ రెడ్డి ,మందిర వెంకటరెడ్డి, శంకర్ ,తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## దైవదత్తాలు కాదు శాస్త్రీయ అంశాలే ప్రగతికి సోపానాలు... - పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు....

బోనకల్ శాస్త్రీయ దృక్పథంతో మాత్రమే సమాజం పురోగమిస్తుందని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో దైవదత్తం - శాస్త్రీయత అనే అంశంపై స్టడీ సర్కిల్ జరిగింది. కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. పల్లా కొండలరావు మాట్లాడుతూ దేవుని పేరుతో మనిషి సృష్టించిన మూఢత్వపు ఆలోచనలు, ఆచారాలు సమాజ ప్రగతికి ఆటంకం కలిగిస్తాయన్నారు. సమాజం నిరంతరం మారుతుంటుందనీ ఆ మార్పు పురోగమనం వైపు ఉండేలా చూసేది శాస్త్రీయ దృక్పథం కలిగిన అభ్యుదయ శక్తులు కాగా యథాతథంగా సమాజం ఉండేలా చేసేవి మతోన్మాద ఛాందస శక్తులని తెలిపారు. ఏమిటి ఎందుకు ఎలా అనే సైంటిఫిక్ టెంపర్ ను చిన్నప్పటి నుంచి పిల్లల్లో నేర్పకపోతే సమాజం తిరోగమనం వైపు వెళుతుందన్నారు. తొంభై శాతం నాస్తికులు ఉన్న చైనా అన్ని రంగాల్లో దూసుకుపోతుంటే అడుగడుగునా దేవుళ్ళకు మొక్కే భారత్ అన్నింటా వెనకబడుతోందన్నారు. సమాజం బాగుపడాలంటే మూఢత్వం కంటే విజ్ఞానం పెరగాలన్నారు. ఓ గుడి కడితే లోపలా, బయటా రెండు రకాలుగా అడుక్కునే బిచ్చగాళ్ళు తయారవుతారన్నారు. అదే ఓ బడి కడితే ఎందరో మేధావులు, మహానుభావులు తయారై దేశంలో ఏ రకమైన బిచ్చగాళ్ళు లేకుండా చేస్తారని తెలిపారు. అయితే మతం పేరుతో సాగే భావజాలం వ్యాప్తి చెందినంత తేలికగా వైజ్ఞానిక బోధనలు ప్రజల మెదళ్ళకు ఎక్కించలేక పోతుండడం బాధాకరమన్నారు. వేమన పద్యాలు చెప్పినంత సులువుగా వైజ్ఞానిక బోధనలు ప్రజల భాషలో తేలిక ఉదాహరణలతో చెప్పగలిగే బోధకులు పెరగాలన్నారు. సమాజంలో ఏ అభివృద్ధి అయినా, వస్తువు అయినా ఆఖరుకు పూజారులు, పాస్టర్లు వాడే, అనుభవించే సౌకర్యాలు సైతం సైన్స్ ద్వారా కనుగొన్నవేనని తెలిపారు. మతంలో ఉన్న మంచిని స్వీకరిస్తూనే మూఢత్వంపై పోరాటం చేయాలన్నారు. ప్రతి గ్రామంలో విద్యాలయాల్లో శాస్త్రీయ అంశాలు బోధించాలని కోరారు. దేవుడిపై పోరాడడం కంటే మనిషే తోటి మనిషికి సాయం చేయగలిగే దైవత్వం పెంచుకోవాలని సూచించారు. కరోనా సమయంలో అన్ని మతాల దేవాలయాలు మూతబడితే కాపాడిన దేవుళ్ళు ఎవరిని ప్రశ్నించారు. సర్వకాల సర్వావస్థలలోను దైవదత్తాలు కంటే శాస్త్రీయ అంశాలు మాత్రమే మానవాళికి ప్రయోజనం కలిగిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్, సిఐటియు నాయకులు గుగులోతు నరేష్, పి.వి.అప్పారావు, చలమల హరికిషన్ రావు, బొప్పాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాగులవంచలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన....

-- గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు -- నారాపోగు రాంబాబు....

:నాగులవంచ గ్రామంలో శ్రీ సహస్ర హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు.ఈ శిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ కె. మారుతి బాబు స్వయంగా రోగులను పరీక్షించి, వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకొని తగిన వైద్య సలహాలు అందించారు.అలాగే అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మారుతి బాబు మాట్లాడుతూ, తమ ఆస్పత్రిలో కేవలం రూ. 50 కన్సల్టెన్సీ ఫీజుతో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న నాగులవంచ గ్రామ సర్పంచ్ నారగాని రాంబాయి మాట్లాడుతూ, గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన డాక్టర్ కె. మారుతి బాబు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.లి ఇలాంటి సేవా కార్యక్రమాలు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను పొందారు.ఈ కార్యక్రమంలో నారగాని శ్రీను, అంబటి శాంతయ్య, మద్దినేని వెంకటేశ్వర్లు, కొండా గోపి, అనగాని రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మల్లపురం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

మల్లాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్ గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. గ్రామానికి చెందిన నక్క మహేష్ -- మధుశ్రీ దంపతులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటిని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు పట్టుబట్టలు, యాట పొట్టేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. కొత్త ఇంటిలో అడుగుపెడుతున్న కుటుంబ సభ్యులకు సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తూ ఆయన ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వం నిరుపేదలకు గౌరవప్రదమైన జీవనం కల్పించేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. పేద కుటుంబాలు అద్దె ఇళ్లలో, తాత్కాలిక గృహాల్లో ఇబ్బందులు పడకుండా శాశ్వత గృహాలను అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు.ఆలేరు నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల అమలులో విశేష పురోగతి సాధించామని, రాష్ట్రవ్యాప్తంగా ఆలేరు నియోజకవర్గం మొదటి స్థానంలో నిలవడం గర్వకారణమని పేర్కొన్నారు.ఇందుకు ప్రజల సహకారం, అధికారుల సమన్వయం, ప్రభుత్వ సంకల్పమే కారణమన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు గృహ నిర్మాణానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి కుటుంబం సొంత ఇంటిలో ఆనందంగా జీవించే రోజులు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, పేదల అభ్యున్నతి కోసం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మోటమర్రి గ్రామంలో వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ మర్రి సురేష్....

బోనకల్ జూన్ 21 ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ ప్రతినిధి:నవ శకం ఆధ్వర్యంలో,మధిర మండలం మోటమర్రి గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ మర్రి సురేష్ వైద్య శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ యొక్క వైద్య శిబిరంలో ఫౌండర్ రమేష్, మరియు గ్రామ సెక్రెటరీ, భూక్య రాకేష్, గ్రామ ఉపసర్పంచ్, బక్క కిరణ్ , ఎమ్మార్పీఎస్ బోనకల్ మండల అధ్యక్షులు బలవంతపు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి జయరాజు అధ్యక్షతన యోగ కార్యక్రమం

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు అధ్యక్షతన కోర్టు ఆవరణలో యోగ కార్యాక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి పి. ముక్తిదా, స్పెషల్ సెషన్స్ జడ్జి మిలింద్ కాంబ్లి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవి లత, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి జి. స్వాతి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి రఫీక్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శి ఎన్. విద్యాసాగర్, యాదగిరి, పి పి కేశవరెడ్డి, న్యాయవాది మరియు యోగ ఇన్స్ట్రక్టర్ జి.శ్రీనివాస్, యోగ ఇన్స్ట్రక్టర్ భాస్కర్, న్యాయవాదులు, కోర్ట్ ఉద్యోగులు పాల్గొన్నారు

## నవ శకం ఫౌండర్ మేకల రమేష్ ను అభినందించిన బోనకల్లు ఎస్సై మచినేని రవి....

: బోనకల్లు మండల కేంద్రంలో నవ శకం ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం నందు,వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బోనకల్లు నూతనంగా ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన మాచినేని, రవి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ రవి రమేష్ నవశకం ఆధ్వర్యంలో, 52 వైద్య శిబిరాలు నిర్వహించి ఎంతోమంది ప్రజలకు, అతి తక్కువ ఖర్చుతో ,మరియు ఉచితంగా వైద్య సేవలు నిర్వహించినందుకు గాను, రమేష్ చేస్తున్న సేవలను గుర్తించిన బోనకల్ ఎస్సై రవి, రమేష్ ను అభినందించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో బోనకల్లు నవశకం సభ్యులు,ఇరుగు పుల్లారావు, మంద అశోక్, హర్షవర్ధన్,మంద అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గూగుడులో భక్తుల జాతర : కిక్కిరిసిన శ్రీ కుళ్లాయిస్వామి ఆలయం

అనంతపురం జిల్లా నార్పల మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం గూగుడు శ్రీ కుళ్లాయిస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడుతోంది.స్వామివారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా సాగుతున్నాయి.ఉత్సవాల్లో భాగంగా 5వ రోజైన ఆదివారం సెలవు దినం కావడంతో తెలుగు రాష్ట్రాల నలుమూలల నుండి భక్తులు పెద్ద ఎత్తున గూగుడుకు తరలివచ్చారు.సాధారణంగా ఇక్కడ జరిగే చిన్న సరిగెత్తు,పెద్ద సరిగెత్తు,విడిదినం రోజులలో మాత్రమే భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది.అయితే ఈ ఏడాది బ్రహ్మోత్సవాల ప్రారంభం నుంచే భక్తుల రాక విపరీతంగా పెరిగిందని గ్రామస్తులు,ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.స్వామివారి దర్శనం కోసం భక్తులు గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉన్నారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ

## ఏ పి జే అబ్దుల్ కలాం లైఫ్ టైం అచ్చివ్ మెంట్ అవార్డును వరించిన వనపర్తి జిల్లా అఖిలపక్ష ఐక్య వేదిక అధ్యక్షుడు డా" సతీష్ యాదవ్








వనపర్తి జిల్లా ప్రతినిధి 21 జూన్ ఆదివారంవనపర్తి జిల్లా అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డా"సతీష్ యాదవ్ మరో గొప్ప పురస్కారం అందుకున్నాడు, తమిళనాడు రాష్ట్రం ఊటీలో జరిగిన కార్యక్రమంలో డా"ఏ పి జే అబ్దుల్ కలాం లైఫ్ టైమ్ అచ్చివ్ మెంట్ అవార్డ్ ను ఇంటర్ నేషనల్ పీస్ కౌన్సిల్ ఆర్గనైజేషన్ వారు శుక్రవారం ఊటీలో జరిగిన కార్యక్రమంలో అందజేశారు.వివిధ దశలలో,పలు విభాగాల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులను సన్మానించి వారిని ప్రోత్సహిస్తున్నందుకు అలాగే తల్లిదండ్రులు లేని పేద విద్యార్థులకు సహాయం చేయడం గుర్తించి కొందరి రిఫరెన్స్ తో ఈ అవార్డు అందుకున్న డా" సతీష్ యాదవ్. ఇప్పటికే సమాజ సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ కూడా పొందిన సతీష్ యాదవ్ కు ఈ అవార్డు వచ్చిన సందర్భంగా వనపర్తి జిల్లా ప్రజలకు, మిత్రులకు, పత్రికా, మీడియా మిత్రులకు సతీష్ యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు,తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చీఫ్ జడ్జ్ డాక్టర్ ప్రభు రంగరాజన్, డాక్టర్ జార్జ్ పీటర్,అధ్యక్షుడు, డాక్టర్ కిమ్,తో పాటు, యు,ఎన్,ఐ,పి,సి,సంస్థ కోఆర్డినేటర్స్, మరియూ ఉమ్మడి పాలమూరు జిల్లా మాజీ రిజిస్టర్ డా" మల్లారెడ్డి గారు ,ఉబ్బలి విశ్వనాథం,తదితరులు పాల్గొన్నారు

## మెట్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో చోరీ ... కంప్యూటర్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, సైకిళ్లు మాయం...



మెట్‌పల్లి, కరీంనగర్ జిల్లా, జూన్ 21 శంకరపట్నం మండలం మెట్‌పల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చోరీ ఘటన కలకలం రేపింది. పాఠశాల గదుల తాళాలు పగులగొట్టి కంప్యూటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు, విద్యార్థుల సైకిళ్లను అపహరించారు.ఆదివారం ఉదయం గ్రామస్తులు పాఠశాల ఆవరణను పరిశీలించగా గదుల తాళాలు ధ్వంసమై ఉండటాన్ని గుర్తించారు. లోపలికి వెళ్లి చూడగా కంప్యూటర్ పరికరాలు, కొన్ని సైకిళ్లు కనిపించకపోవడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఆధారాలు సేకరించి విచారణ ప్రారంభించారు. చోరీకి గురైన వస్తువుల విలువను అంచనా వేస్తున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు కేశవపట్నం ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో భద్రతా చర్యలను మరింత పటిష్ఠం చేయాలని తల్లిదండ్రులు, గ్రామస్తులు కోరుతున్నారు.

## జెఈఈ అడ్వాన్స్‌డ్‌లో ఆల్ ఇండియా 450వ ర్యాంక్ సాధించిన బందెల కౌశిక్‌కు ఘన సన్మానం



మంథని, జూన్ 21 మంథని మండలం భట్టుపల్లి గ్రామానికి చెందిన బందెల పద్మ-లక్ష్మణ్ దంపతుల ద్వితీయ పుత్రుడు బందెల కౌశిక్ జెఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షలో ఆల్ ఇండియా 450వ ర్యాంక్ సాధించి, ఐఐటీ బొంబాయిలో సీటు పొందిన సందర్భంగా గ్రామంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.శుక్రవారం మాజీ సర్పంచ్ బందెల లక్ష్మణ్, ప్రస్తుత సర్పంచ్ స్వరూప రవి, ఉప సర్పంచ్ బందెల కిష్టయ్య ఆధ్వర్యంలో కౌశిక్‌తో పాటు అతని తల్లిదండ్రులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కౌశిక్ సాధించిన విజయం ట్టుపల్లి గ్రామానికి గర్వకారణమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థి కష్టపడి చదివి జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి గ్రామానికి, రాష్ట్రానికి మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.కొలకాని సమ్మయ్య, భూగొండ రవి మాట్లాడుతూ, కౌశిక్‌ను ఆదర్శంగా తీసుకుని గ్రామంలోని విద్యార్థులు కూడా ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల (బాలురు) మంథనిలో విద్యాభ్యాసం చేసిన కౌశిక్ ఐఐటీ వరకు ఎదగడం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని అన్నారు. కార్యక్రమంలో కొలకాని సమ్మయ్య, మేకల కిట్టు, మేకల మధునయ్య, మేడగొని సంతు, గోట్టం లక్ష్మీనారాయణ, రాజు, కొలకాని భూమయ్య, కొలకాని రమేష్, గడ్డి కుమార్, అప్పాల కుమార్, దుగ్నే సతీష్, తాటి రాకేష్, బందెల మధు, సెనవేణి సునీల్, విక్కి మల్లేష్, శివయ్య, బందెల సమ్మయ్య, బందెల శారద-లక్ష్మణ్, మేకల విజయ-మధునయ్య, బందెల శిరీష-కిట్టు, అభిజ్ఞ, భవిజ్ఞ, నరేందర్. ఎం తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కోసం తపించిన మహనీయుడు జయశంకర్ 'జయశంకర్ ఆశయాలే తెలంగాణ ఆత్మగౌరవానికి పునాది'

### 15వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన సామాజికవేత్త ఎం. శ్రీనివాస్ కుమార్



కరీంనగర్ జిల్లా, జూన్ 21 తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం అహర్నిశలు పోరాడిన తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ సేవలు చిరస్మరణీయమని ప్రముఖ సామాజికవేత్త ఎం. శ్రీనివాస్ కుమార్ పేర్కొన్నారు. ఆచార్య జయశంకర్ 15వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ నాగరికత, సంస్కృతి, యాస, భాష, సాహిత్యం, సంప్రదాయాల పరిరక్షణ కోసం జీవితాంతం తపించిన మహనీయుడు ఆచార్య జయశంకర్ అని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ వనరులు, హక్కులు, అస్తిత్వాన్ని కాపాడుకోవాలంటే ప్రత్యేక రాష్ట్ర సాధన ఒక్కటే మార్గమని ప్రజల్లో చైతన్యం నింపిన మహోన్నత వ్యక్తి ఆయన అన్నారు.ప్రత్యేక తెలంగాణ అవసరాన్ని గుర్తించి ఉద్యమానికి బలమైన సిద్ధాంతాన్ని అందించడంతో పాటు, తెలంగాణ ప్రజల్లో ఆత్మగౌరవ భావనను పెంపొందించేందుకు నిరంతరం కృషి చేశారని తెలిపారు. దేశ విదేశాల్లో తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను వినిపిస్తూ ఉద్యమాన్ని ముందుకు నడిపించిన మహనీయుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు.ఆచార్య జయశంకర్ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో పొందుపరచాలని, తద్వారా తెలంగాణ విద్యార్థులకు ఆయన త్యాగాలు, సేవలు, ఉద్యమ చరిత్ర తెలిసే అవకాశం కలుగుతుందని శ్రీనివాస్ కుమార్ అన్నారు.తెలంగాణ హక్కుల సాధన, రక్షణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ఆచార్య జయశంకర్‌కు తెలంగాణ సమాజం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని పేర్కొంటూ ఆయనకు మనసారా ఘన నివాళులు అర్పించారు.

## కరెంట్ పోతే చాలు.. కనెక్టివిటీ మాయం: టవర్ నిర్వహణ గాలికి వదిలేసిన ఎయిర్‌టెల్!




:నేటి డిజిటల్ యుగంలో ప్రతి పనికీ ఇంటర్నెట్ అవసరమే. బ్యాంకింగ్ లావాదేవీల నుంచి విద్యార్థుల ఆన్‌లైన్ క్లాసుల వరకు అంతా ఆన్‌లైన్ మయం. కానీ, ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని పేరూరు గ్రామ పంచాయతీలో మాత్రం ఇంటర్నెట్ కష్టాలు గ్రామస్థులను పట్టి పీడిస్తున్నాయి. గత కొన్ని నెలలుగా ఎయిర్‌టెల్ సిగ్నల్ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రతి పనికీ ఇబ్బందే..?విద్యార్థులు తమ విద్యాభ్యాసం కోసం, ప్రజలు తమ నిత్యవసర పనుల కోసం ఇంటర్నెట్‌పైనే ఆధారపడుతున్నారు. మొరాయిస్తున్నా బ్యాంకింగ్ సేవలుడబ్బులు చెల్లించాలన్నా, ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నా ఇంటర్నెట్ లేక గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోంది.?ఆన్‌లైన్ లావాదేవీలు: డిజిటల్ పేమెంట్స్ చేస్తున్న సమయంలో నెట్‌వర్క్ సరిగ్గా లేక 'ప్రాసెసింగ్' లోనే ఆగిపోయి, ప్రజలు ఆర్థికంగా చిక్కుల్లో పడుతున్నారు.

### విద్యార్థుల అవస్థలు:

ఆన్‌లైన్ క్లాసులకు హాజరవ్వాలన్నా, ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయాలన్నా ఇంటర్నెట్ సహకరించడం లేదు.కరెంట్ పోతే.. సిగ్నల్ మాయం!?గ్రామస్థుల కథనం ప్రకారం, విద్యుత్ సరఫరా నిలిచిపోతే చాలు టవర్ సిగ్నల్ పూర్తిగా మొరాయిస్తోంది. కనీసం బ్యాకప్ సౌకర్యం కూడా లేకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టవర్ నిర్వహణకు ఎయిర్‌టెల్ సంస్థ నిధులు కేటాయించడం లేదని, ఫలితంగానే ఈ దుస్థితి దాపురించిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

### వసూళ్లలో ముందు.. సేవల్లో వెనుక..

"వినియోగదారుల నుండి ప్లాన్ల పేరుతో విచ్చలవిడిగా ఛార్జీలు వసూలు చేస్తున్న ఎయిర్‌టెల్ సంస్థ, కనీస సేవలను అందించడంలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తోంది" అని గ్రామస్తులు మండిపడుతున్నారు. తమ స్వలాభార్జనే తప్ప, ప్రజల ఇబ్బందులను పట్టించుకునే నాథుడే లేడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.?ప్రభుత్వ అధికారులు, సంబంధిత టెలికాం శాఖాధికారులు వెంటనే స్పందించి, పేరూరులో ఎయిర్‌టెల్ సిగ్నల్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరిస్తున్నారు.

## ఆరోగ్య పరిరక్షణకు ప్రతిరోజూ యోగా సాధన చేయాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి జిల్లాలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణ**

వనపర్తి జిల్లా ప్రతినిధి 21 జూన్ ఆదివారం.యోగాతో ప్రతి ఒక్కరూ శారీరక, మానసిక దృఢత్వాన్ని సాధించగలరని.. కాబట్టి నిత్యం యోగా సాధన చేయడం అలవాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని వనపర్తి జిల్లా మర్రికుంటలోని






తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల మైదానంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు, అధికారులతో యోగా శిక్షకురాలు సుగుణ సుమారు 40 నిమిషాల పాటు యోగా సాధన చేయించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ అందరికీ "యోగా డే" శుభాకాంక్షలు తెలిపారు. యోగాకు అంతర్జాతీయ గుర్తింపు రావడం మన దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. యోగా ఒక్కరోజు నిర్వహించి మానేసే కార్యక్రమం కాదని, ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో యోగా లేదా ఏదైనా శారీరక వ్యాయామాన్ని తప్పనిసరిగా భాగం చేసుకోవాలని సూచించారు. శారీరక దృఢత్వం ప్రతి ఒక్కరికీ అవసరమని, రాబోయే రోజుల్లో యోగాతో పాటు ఏదో ఒక ఫిజికల్ యాక్టివిటీని అలవాటు చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు నిర్వాహకులను అభినందించారు, ఈ సందర్భంగా మాట్లాడిన అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ యోగాను ప్రతి ఒక్కరూ తమ దినచర్యలో భాగం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్య పరిరక్షణకు యోగా ఎంతో కీలకమని, ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు.యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన డ్రాయింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా విద్యార్థులు, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డీవో ఉమాదేవి, జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, డీఎస్పీ గిరి ప్రసాద్, యోగ శిక్షకురాలు సుగుణ, జిల్లా రవాణా అధికారి, ఆయుష్ శాఖ అధికారులు వసుంధర , విశ్వశాంతి ప్రతినిధులు, గిరిజన పాఠశాల ప్రిన్సిపాల్ సరస్వతి, ఇతర జిల్లా అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గూగూడు జంట దేవాలయాల సేవలో జనసేన సీనియర్ నాయకుడు కొండిశెట్టి ప్రవీణ్ కుమార్

నార్పల జూన్ 21 హిందూ-ముస్లింల మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన ప్రముఖ పుణ్యక్షేత్రం



గూగూడు కుల్లాయి స్వామి,ఆంజనేయస్వామి జంట ఆలయాలను జనసేన పార్టీ సీనియర్ నాయకులు కొండిశెట్టి ప్రవీణ్ కుమార్ దర్శించుకున్నారు .ఆదివారం సెలవు దినం కావడంతో తెల్లవారుజాము నుంచే తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక నుండి కూడా భక్తాదులు భారీ సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు.భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్నప్పటికీ,ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో దర్శనాలు సాఫీగా సాగుతున్నాయి.ఈ క్రమంలోనే ఆలయానికి చేరుకున్న జనసేన నేత కొండిశెట్టి ప్రవీణ్ కుమార్‌కు ఆలయ కమిటీ సభ్యులు,అర్చకులు ఘనస్వాగతం పలికారు.క్యూలైన్లలో సామాన్య భక్తులతో పాటే ఆయన స్వామివార్లను దర్శించుకుని,ప్రత్యేక పూజలు మరియు మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ..కులమతాలకు అతీతంగా,సర్వమానవ సౌభ్రాతృత్వానికి నిలయంగా భాసిల్లుతున్న ఇలాంటి పవిత్ర గూగూడు క్షేత్రాన్ని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.గూగూడులో వెలసిన జంట దేవుళ్ల అపార కృపాకటాక్షాలతో రాష్ట్ర ప్రజలందరికీ మంచి జరగాలని,ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో విలసిల్లాలని తాను స్వామివార్లను ప్రార్థించినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొండిశెట్టి ప్రవీణ్ కుమార్ వెంట స్థానిక జనసేన పార్టీ ముఖ్య నాయకులు,జనసైనికులు,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## సర్వోదయ మండల్ మేడ్చల్ జిల్లా నూతన కార్యవర్గం



జవహర్ నగర్ కీసర సర్కిల్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి మహంకాళి బిక్షపతి. గాంధీజీ ఆశయాలను కొనసాగిద్దాం వినో బాబావే ఇచ్చిన భూదాన భూములను కాపాడుదాం-తెలంగాణ సర్వోదయ మండల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై గిరిప్రసాద్ మహాసభలలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భూదాను భూములు అక్రమాలకు,అన్యాక్రాంతం అవుతున్న వాటిని కాపాడుటకు గాంధీజీ చెప్పిన అహింస మార్గంలో,వినో బాబావే దానంగా స్వీకరించిన భూదాన భూములను కాపాడుకోవాలని అవి నిజమైన పేదవారికి చెందే విధంగా చూడాలని ఆ దిశగా నూతనంగా ఎన్నికయ్యే కమిటీ పనిచేయాలని అన్నారు.భూదాన భూములు అక్రమాలకు కారణం గాంధీ భవన్లో ఆంధ్ర ప్రదేశ్ భూధాన్ యాజ్ఞ బోర్డ్ పేరుపై మరోసారి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న భూదాన భూములు దగా చేస్తున్నారని ఆయన ఆరోపించారు.అనంతరం మేడ్చల్ జిల్లా సర్వోదయ మండల్ జిల్లా నూతన కమిటీని సర్వోదయ మండల్ రాష్ట్ర అధ్యక్ష ,కార్యదర్శులు ఆర్ శంకర్ నాయక్ ,వై గిరిప్రసాద్ ల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. మేడ్చల్ జిల్లా సర్వోదయ మండల్ జిల్లా అధ్యక్షులుగా ఆదర్శ్, కార్యదర్శిగా దయానంద్,జిల్లా ప్రతినిధిగా తిక్కయ్య ఉపాధ్యక్షులు వెంకటయ్య, మహాకాళి బిక్షపతి,సహా కార్యదర్శిగా ఎస్ కృష్ణ ,రాజేందర్ కోశాధికారిగా శివకుమార్,ప్రచార కార్యదర్శిగా పరశురాంలతో పాటు 5 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. సర్వోదయ మండల్ జిల్లా మహిళా సంఘాన్ని ఎన్నుకోవడం జరిగిందిలి. జిల్లా అధ్యక్షురాలుగా అనంతలక్ష్మి, జిల్లా కార్యదర్శిగా మరియమ్మ, ఉపాధ్యక్షురాలు సునీత సహాయ కార్యదర్శి విజయ కోశాధికారి అరుణ లను ఎన్నుకోవడం జరిగింది. సర్వోదయ మండల్ జిల్లా యువజన సంఘాన్ని ఎన్నుకోవడం జరిగింది జిల్లా అధ్యక్షులుగా రాజ్ కుమార్, జిల్లా కార్యదర్శిగా కిరణ్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షులుగా సహా కార్యదర్శిగా జగన్ యాదవ్ కోశాధికారిగా భూపాల్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## రక్త బంధం కాదు.. వృత్తి బంధమే గొప్పది: మెకానిక్ కుటుంబానికి సహాయం



గోదావరిఖని, జూన్ 21 రక్త బంధం కాకపోయినా వృత్తి బంధంతో తోటి మెకానిక్ కుటుంబానికి అండగా నిలుస్తూ టూవీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆర్థిక సహాయం అందించారు. గోదావరిఖనిలోని శ్రీనగర్ కాలనీకి చెందిన టూవీలర్ మెకానిక్ గర్రెపల్లి తిరుపతి గత నెల 24న వడదెబ్బ కారణంగా మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఆయన కుటుంబానికి సహాయం అందించేందుకు టూవీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ముందుకు వచ్చి విరాళాలు సేకరించారు. సభ్యులు అందించిన విరాళాలతో మొత్తం రూ.50,800/- ను తిరుపతి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ ఆర్థిక సహాయాన్ని రామగుండం మేయర్ మహంకాళి స్వామి, 3వ డివిజన్ కార్పొరేటర్ వడ్లూరి రవి చేతుల మీదుగా అసోసియేషన్ నాయకులు, సభ్యుల సమక్షంలో కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ధారా మధు, టూవీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రెడ్డి రాజ్‌కుమార్, ఉపాధ్యక్షుడు బజాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి మాతంగి శివరాజ్, సంయుక్త కార్యదర్శి ఆరేపల్లి మోహన్, కోశాధికారి సంజీవరెడ్డి, సలహాదారులు సమ్మిరెడ్డి సత్యం, ఏరియా ఇన్‌చార్జులు పొడిశెట్టి సంపత్, చింతల స్వామి, అగ్గిమెట్ల వెంకటేష్, వేల్పుల రాజేందర్, వడ్లూరి సాగర్, గడ్డం శ్రీను తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ... అవసర సమయంలో తోటి మెకానిక్ కుటుంబాలకు అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా సభ్యుల సంక్షేమం కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు.

## వృత్తిపరమైన ఒత్తిడిని జయించి మానసిక ప్రశాంతతను అందించేది

**ప్రపంచానికి భారతదేశం అందించిన అమూల్యమైన ఆధ్యాత్మిక సంపద యోగా**

**మానసిక దృఢత్వం, శారీరక ఆరోగ్యం, ఏకాగ్రత పెంపొందించడంలో యోగ పాత్ర అపారం**

**వనపర్తి జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో ఘనంగా 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు**

వనపర్తి జిల్లా ప్రతినిధి 21 జూన్ ఆదివారంప్రపంచ 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని





ఆదివారం వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయం పరేడ్ మైదానంలో జిల్లా అదనపు ఎస్పీ రాజేష్ మీనా,ఆధ్వర్యంలో ఘనంగా యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ విభాగాలకు చెందిన సుమారు 180 మంది పోలీసు అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని యోగా సాధన చేశారు.ముందుగా యోగా శిక్షకుడు పోలీసు సిబ్బందికి యోగా ప్రాముఖ్యతను వివరించి, సూర్యనమస్కారాలు, ప్రాణాయామాలు, వివిధ ఆసనాలను ప్రదర్శించారు. అనంతరం అధికారులు, సిబ్బంది సమిష్టిగా యోగా సాధన చేస్తూ ఆరోగ్యకర జీవన విధానానికి తమ నిబద్ధతను చాటిచెప్పారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ."ప్రపంచానికి భారతదేశం అందించిన అత్యంత విలువైన ఆధ్యాత్మిక, ఆరోగ్య సంపద యోగా. ఆధునిక జీవనశైలిలో పెరుగుతున్న ఒత్తిడులు, ఆందోళనలు, అనారోగ్య సమస్యల నుంచి ఉపశమనం పొందేందుకు యోగానే అత్యుత్తమ పరిష్కారం. యోగా కేవలం వ్యాయామం మాత్రమే కాదు, శరీరం-మనసు-ఆత్మల మధ్య సమతుల్యతను నెలకొల్పే జీవన విధానం" అని అన్నారు.పోలీసు వృత్తి అత్యంత బాధ్యతాయుతమైనదని, రేయింబవళ్లు ప్రజల భద్రత కోసం విధులు నిర్వహించే పోలీసు సిబ్బంది తీవ్ర మానసిక, శారీరక ఒత్తిడిని ఎదుర్కొంటారని పేర్కొన్నారు. అలాంటి పరిస్థితుల్లో యోగా సాధన వృత్తిపరమైన ఒత్తిడిని తగ్గించడంతో పాటు ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, సహనాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. నేటి కాలంలో చిన్న వయసులోనే అనేక ఆరోగ్య సమస్యలు ప్రజలను వేధిస్తున్నాయని, ప్రతి ఒక్కరూ తమ దినచర్యలో యోగా సూర్యనమస్కారాలు, ప్రాణాయామం, నడక వంటి ఆరోగ్యకర అలవాట్లను భాగం చేసుకోవాలని సూచించారు. ప్రతిరోజూ కనీసం అరగంట నుంచి గంటపాటు యోగా చేస్తే శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, సానుకూల ఆలోచన పెంపొందడంతో పాటు అనేక వ్యాధులను దూరం చేసుకోవచ్చని తెలిపారు."యోగం మన శరీరానికి శక్తిని, మనసుకు ప్రశాంతతను, జీవితానికి సంతృప్తిని అందించే మహత్తర సాధనం. ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది యోగాను నిత్యజీవితంలో భాగం చేసుకొని ఆరోగ్యవంతమైన, ఆనందకరమైన జీవనాన్ని గడపాలి" అని పిలుపునిచ్చారు.జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ కార్యాలయాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు అదనపు ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై, మంజునాథ్ రెడ్డి, డిసిఆర్బి ఎస్సై, శివకుమార్, రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్లు వినోద్, మగ్ధంభారీ, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా మెట్టిపల్లిలో 2కే ,రన్ , ఒలంపిక్ యోగ వారోత్సవాలు



జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం జూన్ 21 ప్రపంచ యోగ2 కె రన్ దినోత్సవ సందర్భంగామెట్ పల్లి లో ఒలంపిక్ వారోత్సవాలు సందర్భంగా జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన 2కే రన్ , ప్రారంభించిన జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి క్రీడాకారులను, విద్యార్థులను,ఉద్దేశించి మాట్లాడుతూ యోగ సాధనం చేయడం వలన మన భారతీయ సంస్కృతి ప్రపంచానికి అందించిన అమూల్యమైన వరం ప్రతిరోజు యోగా చేయండి ఆరోగ్యాన్ని కాపాడుకోండి శరీరానికి బలం మనసుకు ప్రశాంతత ఆత్మకు ఆనందాన్ని అందించే యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు పరుచుకోవాలని ఒలంపిక్ డే వారోత్సవాలు సందర్భంగా క్రీడాకారులు యోగ మనసుకు ప్రశాంతత ఇస్తుంది క్రీడలు మానసిక ఉల్లాసానికి , శరీరక దృఢత్వానికి ఒత్తిడికి గురికాకుండా చేస్తుంది కావున యోగతో పాటు క్రీడల్లో ముందుండాలని విద్యార్థుల,తల్లిదండ్రులను ఈ సందర్భంగా కోరారు, మెట్టుపల్లి మినీ స్టేడియం నుండి 2 కె , రన్ ప్రారంభమై పట్టణ పుర వీధుల నుండి, గాజులపేట, శివాజీ నగర్, బంటు పేట, చావడి చౌరస్తా, నినాదలతో క్రీడాకారులు రన్నింగ్ చేస్తూ స్టేడియంలో ముగింపు చేసినారు ఈ కార్యక్రమంలో మర్రిపల్లి కార్తీక్, వెంకటేశ్వర్లు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\